


visit us @ http://epaper.suryaa.com


# సూర్య

దినపత్రిక

www.suryaa.com

శనివారం | 6 జూలై 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 216

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi





అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, అషాఢమాసం శుద్ధ పాడ్యమి రా.3.48, హస్త సా.5.30, వర్జ్యం రా.2.20 నుంచి 4.06 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.7.22 వరకు

## త్వరలో జమ్మూకశ్మీర్ ఎన్నికలు



6 లో

● అమర్నాథ్ యాత్ర ముగిసిన వెంటనే రంగం సిద్ధం ● సిద్ధం కావలాంటూ కేంద్ర హెూంమంత్రి అమిత్ షా పిలుపు

## అమర్నాథ్ యాత్రకు పోటెత్తిన యాత్రికులు

● రికార్డు స్థాయిలో 7 రోజుల్లో 1.5 లక్షల మందికి దర్శనం ● పటిష్ట బందోబస్తు మధ్య సాగుతున్న అమర్నాథ్ యాత్ర



6 లో

## బ్రిటన్ ప్రధానిగా కైర్ స్టార్మర్





6 లో

లేబర్ పార్టీ తరుపున గెలిచిన 61 ఏళ్ల స్టార్మర్ త్వరలో బాధ్యతలు

## విభజన సమస్యలు

# పరిష్కారం అయ్యేనా?



### నేడు చంద్రబాబు, రేవంత్ రెడ్డి ప్రజాభవన్‌లో భేటీ



● తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీకి అధికారుల ఏర్పాట్లు
● పదేళ్లుగా తెగని పంచాయతీ ● ఈనాటి భేటీతో సమస్యలు పరిష్కారం కావాలని ప్రజల ఆశలు ఎన్నో ● ఇప్పటికే చర్చనీయాంశాలపై భట్టి నేతృత్వంలో హైలెవల్ మీట్

6 లో

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి పదేళ్లయిపోయింది. అయినా విభజన చట్టం ప్రకారం జరగాల్సిన పంపకాలు మాత్రం పూర్తి కాలేదు. తాజాగా, ఇదే అంశంపై ఏపీ సీఎం చంద్రబాబు.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అవుతుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పుడు రాజకీయంగానూ ఇది హాట్ టాపిక్గా మారింది. విభజన అంశాలపై చర్చించుకుందామంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంతడ్డికి ఏపీ సీఎం చంద్రబాబు లేఖ రాయడం.. అందుకు సీఎం రేవంత్ రెడ్డి సరే అంటూ ముహూర్తం ఖరారు కావడం ఆసక్తి రేపుతోంది. ఈ నేపథ్యంలోనే తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీకి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. జూలై7 శనివారం సాయంత్రం 6గంటలకు హైదరాబాద్లోని ప్రజాభవన్లో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంతడ్డి సమావేశం కానున్నారు. విభజనకు సంబంధించి అపరిష్కృతంగా ఉన్న అంశాలపై ముఖ్యమంత్రులు భేటీ కావడం ఇదే మొదటి సారి. ప్రధానంగా షెడ్యూల్ 9, షెడ్యూల్ 10లో విభజన పూర్తి కాని సంస్థలపై చర్చించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశంపై తెలంగాణ సీఎం రేవంత్ కసరత్తు చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి హైలెవెల్ మీటింగ్ నిర్వహించారు సీఎం రేవంత్.

## జగన్ రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడు



3 లో

● టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మీడియా సమావేశం వివరాలు ● జగన్ రెడ్డి తీరు మారడం లేదు.. ప్రజలే మళ్లీ జగన్ రెడ్డికి బుద్ధి చెబుతారు ● ఒక పార్టీని నడిపే నాయకుడు ప్రజలకు ఆదర్శంగా ఉండాలి

## స్వేచ్ఛగా వ్యాపారస్తులు వ్యాపారాలు చేసుకోవచ్చు



3 లో


● బిల్డర్స్ రూల్స్ అతిక్రమించవద్దు ● త్వరలోనే అందరితో కలిసి సమావేశమవుతా ● ఖజానాలో ఒక్కపైసా లేదు ● వచ్చే శనివారం ఇరిగేషన్ శాఖామంత్రితో సోమశిల విజిట్ చేస్తాం ● రాష్ట్ర పురపాలక శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# ఏపీ పునర్నిర్మాణమే లక్ష్యం

● గత ఐదేళ్లలో రాష్ట్రానికి సరిదిద్ద లేనంత నష్టం జరిగింది ● ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రాన్ని బాగు చేస్తుంది ● ఏపీ గ్లోబల్ లీడర్‌గా తయారు చేయడమే మా లక్ష్యం ● దక్షిణాదిలో ఏ రాష్ట్రానికి లేనన్ని గొప్ప వనరులు ఏపీకి ఉన్నాయి ● ఢిల్లీలో ఏపీ సీఎం చంద్రబాబు చిట్ చాట్



3 లో

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదేళ్లలో ఏపీ పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. గత ఐదేళ్లలో రాష్ట్రానికి సరిదిద్ద లేనంత నష్టం జరిగిందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రాన్ని బాగు చేస్తుందని అన్నారు. ఏపీ గ్లోబల్ లీడర్ గా తయారు చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. దక్షిణాదిలో ఏ రాష్ట్రానికి లేనన్ని గొప్ప వనరులు ఏపీకి ఉన్నాయి.. కృష్ణా గోదావరి నదులు రాష్ట్రం గుండా వెళ్తున్నాయి.. ఒక్క గోదావరి నది నుంచి 3 వేల టీఎంసీల నీరు సముద్రం పాలు అవుతుంది

## బీఆర్ఎస్‌కు మరో ఎమ్మెల్యే షాక్!



6 లో

● వికెట్ నెంబర్ 7 ● తెలంగాణ రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి ● కాంగ్రెస్ పార్టీ ఆపరేషన్ ఆకర్ష్ సక్సెస్ ఫుల్‌గా నడుస్తుందనే కామెంట్లు

తెలంగాణ రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఆపరేషన్ ఆకర్ష సక్సెస్ ఫుల్ గా నడుస్తుందనే కామెంట్లు వినిపిస్తున్నాయి. ఫలితంగా బీఆరెస్స్ వరుసగా వికెట్లు కోల్పోతోంది.

## విదేశాలకు పెద్దఎత్తున

# ఫార్మా ఎగుమతులు

● కృత్రిమ మేధాలో తెలంగాణయే టాప్
● పెట్టుబడిదారులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం
● ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి కేంద్ర సహకారం కోరాం
● తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

దేశ, విదేశాలకు ఇక్కడి నుంచి ఎగుమతులు జరుగుతున్నాయని తెలిపారు. పారిశ్రామికవేత్తలకు తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. పెట్టుబడిదారులకు అన్నిరకాల సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు.



6 లో

## అంతా ఇంతే!



గురుశిష్యులు కదా సమస్యను విభజించుకుంటారేమో

## పెద్ద తలకాయలను

# పట్టుకోండి

● స్మగ్లర్లను నడిపిస్తున్నవాళ్లను పట్టుకోలేకపోతే ఎలా? ● శేషాచలంలో కొట్టేసిన దుంగలను ఎక్కడెక్కడ దాచిపెట్టారో తక్షణమే గుర్తించాలి ● అటవీ శాఖ అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం



2 లో

అత్యంత విలువైన ఎర్ర చందనాన్ని అడ్డగోలుగా నరికేసి జిల్లాలు, రాష్ట్రాలు దాటించి విదేశాలకు అక్రమంగా తరలించేస్తున్న క్రమంలో నిఘా వ్యవస్థను పటిష్టపరచాలని, అక్రమ రవాణా చేస్తున్నవారిని అదుపులోకి తీసుకోవాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు.

## పగిలిన

# పట్టిసీమ పైప్‌లైన్

● 20 అడుగుల ఎత్తులో ఎగిసిపడిన నీళ్లు, ● పంటలు మునుగుతున్నాయని రైతుల ఆందోళన ● వృథాగా పోతున్న గోదావరి జలాలు



3 లో

ఏలూరు జిల్లా పోలవరం మండలం విక్కిసిరావుపేట వద్ద శుక్రవారం ఉదయం పట్టిసీమ పైప్ లైన్ పగిలిపోయింది. ఎయిర్ వాల్ లీక్ అయిన ఘటనలో 20 అడుగులు ఎత్తులో నీళ్లు ఎగిసిపడుతున్నాయి. పట్టిసీమ ఎత్తిపోతల నుంచి పైప్ లైన్ ద్వారా కుడి కాల్వలోకి నీళ్లు వెళ్లే మార్గంలో పైప్ లైన్ ధ్వంసమైంది. ఈ క్రమంలో గోదావరి జలాలు పంట పొలాలను ముంచెత్తుతున్నాయి. గోదావరి నది నుంచి పోలవరం కుడి కాల్వ వరకు డెలివరీ ఛానల్ ఏర్పాటు చేశారు.

## ప్రజల సమస్యల

# పరిష్కారానికి కృషి

● ప్రధాన సమస్యలు పార్లమెంట్ దృష్టికి తీసుకువెళుతా ● రహదారులు, ఫ్లైఓవర్‌ల అభివృద్ధికి కేంద్ర సహకారం ● ఎంపీ ఈటల రాజేందర్

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. శుక్రవారం పోచారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వార్డుమెంబర్లు, సర్పంచ్లు.. మున్సిపాలిటీలలో కౌన్సిలర్లకు సమస్యల మీద ఎక్కువ అవగాహన ఉంటుంది.



6 లో

## పులివెందుల హౌసింగ్ లేఅవుట్
# అక్రమాలపై విచారణకు సీఎం ఆదేశం

పులివెందుల : పులివెందుల మున్సిపాలిటీ హౌసింగ్ లేఅవుట్ అక్రమాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు విచారణకు ఆదేశించారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం 8400 ఇళ్లను మంజూరు చేసింది. అనర్హులను లబ్ధిదారులుగా ఎంపికచేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సీఎంకు ఫిర్యాదు చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేసిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని భూమిరెడ్డి లేఖలో పేర్కొన్నారు. అదే విధంగా సంబంధిత నకిలీ లబ్ధిదారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## రాజ్‌నాథ్ , నడ్డాలతో సీఎం చంద్రబాబు భేటీ

డిల్లీ: ఏపీ సీఎం చంద్రబాబు దిల్లీ పర్యటనలో భాగంగా. శుక్రవారం కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, జేపీ నడ్డాతో భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై వారితో చర్చించారు. మరో కేంద్రమంత్రి రామ్‌దాస్ అఠావలెతోనూ ఆయన భేటీ అయ్యారుజ అనంతరం ఫిక్కీ ఛైర్మన్, ప్రతినిధులను కలిసారు. భారత్‌లో జపాన్ రాయబారితో చర్చలు జరిపారు. అంతకుముందు చంద్రబాబు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. గత ప్రభుత్వ దుష్పరిపాలన కారణంగా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రాష్ట్రాన్ని ఆదుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తగిన చేయూత ఇవ్వాలన్నారు. సాయంత్రం చంద్రబాబు తిరిగి హైదరాబాద్‌కు బయలుదేరి వచ్చేసారు.



# బాబు ఢిల్లీ పర్యటనలో స్పష్టమైన మార్పు

**● సీఎం హోదాలో తొలి సారి ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు ● రాష్ట్ర ప్రయోజనాలు, ప్రాజెక్టులపై తొలి పర్యటనలోనే చంద్రబాబు వరుస భేటీలు ● ప్రధాని మోడీతో సహా తొలిరోజు 7గురు కేంద్ర మంత్రులు, ఉన్నతాధికారులతో సీఎం భేటీ ● కేంద్ర మంత్రులు అమిత్ షా, గడ్కరీ, పీయూష్ గోయల్, శివరాజ్ సింగ్ చౌహాన్, మనోహర్ లాల్ ఖట్టర్, హర్ దీప్ సింగ్, ఆర్థిక సంఘం ఛైర్మన్‌లతో భేటీ ● రాజ్ నాథ్ సింగ్, నిర్మలా సీతారామన్, నడ్డా, నీతీ ఆయోగ్ సీఈవోలతో పాటు పలువురు పారిశ్రామిక దిగ్గజాలు, కేంద్ర ప్రభుత్వ పెద్దలతో భేటీ**



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి చంద్రబాబు మొదటి ఢిల్లీ పర్యటన విజయవంతంగా ముగిసింది. అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలోని ప్రధాన సమస్యలు, పెండింగ్ ప్రాజెక్టుల గురించి సంబంధింత మంత్రులు, ఉన్నతాధికారులతో సీఎం సమావేశం అయ్యారు. ప్రధాని నరేంద్ర మోదితోపాటు ఏడుగురు కేంద్ర మంత్రులను తొలిరోజు కలిసి రాష్ట్రంలోని పరిస్థితులను వివరించారు. రానున్నబడ్జెట్ లో ఏపీకి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అమరావతి,పోలవరం ప్రాజెక్టుల గురించి ప్రధానంగా కేంద్ర మంత్రులతో చర్చలు జరిపారు. ఆ రెండింటిని తిరిగి ప్రారంభించడానికి అవసరమైన నిధులు, పెండింగ్ బకాయిల వివరాలను ఉన్నతాధికారులకు అందించారు. కేంద్ర మంత్రులు అమిత్ షా, గడ్కరీ, పీయూష్ గోయల్, శివరాజ్ సింగ్ చౌహాన్, మనోహర్ లాల్ ఖట్టర్, హర్ దీప్ సింగ్, ఆర్థిక సంఘం ఛైర్మన్ లతో భేటీ అయ్యారు. రాజ్ నాథ్ సింగ్, నిర్మలా సీతారామన్, నడ్డా, నీతీ ఆయోగ్ సీఈవోలతో పాటు పలువురు పారిశ్రామిక దిగ్గజాలు, కేంద్ర ప్రభుత్వ పెద్దలతో సమావేశం కావడంతోపాటు ఏపీ ప్రయోజనాల గురించే చర్చలు జరిపారు. కూటమి ఎంపీలను తన వెంట తీసుకువెళ్ళి కేంద్ర మంత్రులకు పరిచయం చేయడమే కాకుండా, ఏపీ ప్రయోజనాలకు ఎవరెవరిని సంప్రదించాలో దిశానిర్దేశం చేశారు. రెండు రోజులపాటు బిజీగా గడిపిన చంద్రబాబు పర్యటను పరిశీలించిన రాజకీయ పరిశీలకులు, ప్రజలు నాడు, నేటి పరిస్థితులను గమనించారు. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సొంత అవసరాలు, తనపై నమోదైన కేసులు, స్వప్రయోజనాల కోసం డిల్లీ వెళ్లి వచ్చేవారని, ఇతర అంశాలు ప్రస్తావించేవారు కాదనే విమర్శలు వినపడ్డాయి.నాడు తనకున్న 22 ఎంపిల బలాన్ని డిల్లీ స్థాయిలో లాబీయింగ్ కోసమే జగన్ వాడుకున్నాడని, నేడు రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టులపై సహాయం కోరుతూ చంద్రబాబు వినతులు ఇచ్చారని చెప్పుకుంటున్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం వినతులతో వస్తున్న కారణంగా ఎపి సిఎంకు అత్యంత ప్రాధాన్యం, గౌరవాన్ని కేంద్ర మంత్రులు ఇస్తున్నారు. లోక్ సభలో టీడీపీకి పెరిగిన బలం నేపథ్యంలో చంద్రబాబుకు డిల్లీ లో పరపతి పెరిగింది. కేంద్ర మంత్రులతో పాటు.... వివిధ శాఖల్లో ఉన్న 60 మంది ఐఎఎస్ లకు చంద్రబాబు విందు ఇచ్చి ఏపీకి సహకరించాలని కోరారు. రాష్ట్రానికి సంబంధించి నిధుల విడుదల, ప్రాజెక్టుల మంజూరు,శాఖా పరమైన సహాయంలో చొరవ చూపాలని ఐఎఎస్ లను చంద్రబాబు కోరారు. నాడు డిల్లీ పర్యటనలో హోంమంత్రి, ఆర్థిక మంత్రిని తప్ప మరెవరినీ జగన్ కలిసే వారు కాదని,నేడు తన ప్రర్యటనలో ప్రతి శాఖకు సంబంధించి పెండింగ్ పనుల వివరాలతో చంద్రబాబు కేంద్ర మంత్రుల వెనుకపడ్డారు.





## పరిశ్రమల ఏర్పాటే లక్ష్యం



అమరావతి: రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న ఐటీ, ఎలక్ట్రానిక్స్ కంపెనీలతో పాటు కొత్తగా రావడానికి ఔత్సాహిక పారిశ్రామికవేత్తల్లో విశ్వాసం పెంచే చర్యలు తీసుకోవాలని మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. ఆ శాఖ అధికారులతో సమావేశమైన లోకేశ్ కొత్త పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అవకాశాలపై సమీక్షించారు. రాష్ట్రంలో కొత్తగా ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలను ఆకర్షించడానికి మెరుగైన విధానాలతో నూతన ఐటీ పాలసీని తీసుకురానున్నామని, ఇందుకోసం ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగంలో పెట్టుబడుల పర్యవేక్షణకు గతంలో ఉన్న పోర్టల్‌ను మరింత మెరుగ్గా తీర్చిదిద్దాలన్నారు. విశాఖపట్నంలో ఐటీ పరిశ్రమల ఏర్పాటుకు అందుబాటులో ఉన్న ప్లగ్ అండ్ ప్లే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై నివేదిక ఇవ్వాలని అధికారులను కోరారు. విశాఖ, పరిసరాల్లో కొత్తగా పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపే పరిశ్రమదారులకు ఏ మేరకు భూమి అందుబాటులో ఉందో పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

## రాష్ట్ర వ్యాప్తంగా 2,50,000 వేల దొంగ పెన్షన్లు



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో సుమారు 2.50 లక్షల దొంగ పెన్షన్ దారులున్నట్టు ప్రభుత్వం ప్రాధమికంగా గుర్తించింది. వీరిపై విచారణ జరిపి అనర్హులను గుర్తించాలనే భావనకు వచ్చింది. ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దొంగ పెన్షన్లపై విచారణ జరపాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఉదారణకు ఆధార్ లో వయస్సు మార్చుకొని మరియు వికలాంగుడు కాకపోయినా వికలాంగుల పెన్షన్ మరియు ఒంటరి మహిళ కాకపోయినా పెన్షన్ మరియు వితంతు పెన్షన్ అక్రమంగా పొందటం వంటి అంశాలు ప్రభుత్వం గుర్తించింది.. కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు కూడా పెన్షన్లు పొందుతూ అర్హులైన వారికి పెన్షన్ ఆపి అడ్డగోలుగా దోచేస్తున్నారు.బాధ్యులైన అధికారులు ఇప్పటికైన చర్యలు తీసుకోకపోతే బారీగా మండలస్థాయి అధికారులను సస్పెండ్ చేసే అవకాశం ఉంది..

## 9,16వ తేదీలలో బ్రేక్ దర్శనాలు రద్దు

తిరుమల : తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లే భక్తులకు ముఖ్య గమనిక. జులై నెలకు సంబంధించి రెండు రోజులు టీటీడీ బ్రేక్ దర్శనాలను రద్దుచేసింది. శ్రీవారి ఆలయంలో జులై 9వ తేదీన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. జులై 16వ తేదీ సాలకట్ల ఆణివార ఆస్థానం పర్వదినాన్ని పురస్కరించుకుని జులై 9న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో జులై 9, జులై16న బ్రేక్ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. ఈ రెండు రోజులు సిఫారసు లేఖలు స్వీకరించరని టీటీడీ ఓ ప్రకటనలో తెలిపింది. ఈ విషయాన్ని భక్తులు గమనించి.. దర్శనాలకు రావాలని సూచించింది. మరోవైపు ఏడాదిలో నాలుగుసార్లు శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తారు. ఉగాది పండుగ, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి వంటి పర్వదినాలకు ముందు వచ్చే మంగళవారం ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఆణివార ఆస్థానం వస్తున్న నేపథ్యంలోనే జులై ఆరున కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తున్నారు. ఇక శ్రీవారి ఆలయంలో ఉదయం ఆరింటికి ప్రారంభమయ్యే తిరుమంజనం.. మధ్యాహ్నం వరకూ అంటే దాదాపుగా ఐదు గంటలు జరుగుతుంది. తిరుమంజనం తర్వాత శ్రీవారి మూలవిరాట్టుకు అర్చకులు ప్రత్యేక పూజలు చేస్తారు.

# జగన్ రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశం చేశాడు



**● టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మీడియా సమావేశం వివరాలు ● జగన్ రెడ్డి తీరు మారడం లేదు.. ప్రజలే మళ్లీ జగన్ రెడ్డికి బుద్ధి చెబుతారు ● ఒక పార్టీని నడిపే నాయకుడు ప్రజలకు ఆదర్శంగా ఉండాలి ● జగన్ రెడ్డి విధ్వంస కారులను వెనకేసుకొస్తున్నాడు ● బాబాయి చనిపోతే పట్టించుకోని జగన్ రెడ్డి, 25 లక్షలు ఖర్చు పెట్టి జైల్లో ఉన్న ఖైదీని కలవడం సిగ్గుచేటు ● అందుకే ప్రజలు బుద్ధి చెప్పి 11 సీట్లు ఇచ్చారు ● ఇకనైనా జగన్ రెడ్డిలో మార్పు రావాలి ● 2029లో కూడా అధికారం టీడీపీ కూటమికే**

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : బాబాయి చనిపోతే పట్టించుకోని జగన్ రెడ్డి... 25 లక్షలు ఖర్చుపెట్టి మాచర్లలో అరాచకం సృష్టించి కటకటాల్లోకి వెళ్లిన ఖైదీని పరామర్శించడానికి వెళ్లడం సిగ్గుచేటని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. పిన్నెల్లిని పరామర్శించడానికి వచ్చిన జగన్ రెడ్డి టీడీపీ అధినేత చంద్రబాబుపై విమర్శలు చేయడాన్ని ఆయన ఖండించారు. ఇకనైనా జగన్ రెడ్డి బుద్ధి తెచ్చుకుని మారాలని సూచించారు. లేదంటే ప్రజలే మళ్లీ బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

**పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ**

ఒక పార్టీని నడిపే వ్యక్తి అందరికి ఆదర్శంగా ఉండాలి కాని జగన్ రెడ్డి తీరు దీనికి విరుద్ధంగా ఉంది. పోలింగ్ బూత్ లోకి వెళ్లి ఈవిఎం బాక్సును ధ్వంసం చేసి మాచర్లలో విధ్వంసం సృష్టించిన వ్యక్తి, ఒక నేరస్తుడిని జగన్ రెడ్డి వెనకేసుకురావడం సిగ్గుచేటు. ఏ నాయకుడైనా ప్రజలకు ఆదర్శంగా ఉండాలనుకుంటాడు.. ప్రజల్లో నమ్మకాన్ని నెలకొలువుకోవాలని చూస్తాడు. కాని ఒక క్రిమినల్ ను జగన్ ను వెనకేసుకురావడం బాధాకరం. జగన్ రెడ్డి వెళ్లే తీరు చూస్తే జగన్ మారడని అర్థం అవుతోంది. మళ్లీ జగన్ రెడ్డికి ప్రజలే బుద్ధి చెబుతారు. మోసపూరిత హామీలతో గెలిచారని సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు. గడిచిత ఐదేళ్లు ప్రజలను మోసం చేసింది జగన్ రెడ్డే. గత ఐదేళ్లలో నిత్యవసర ధరలు పెంచి పేదల పొట్టకొట్టారు. మీ ధనదాహానికి కల్తీ మద్యం అమ్మి ప్రజల ప్రాణాలు తీశారు. జాబ్ క్యాలెండర్ అన్నారు నిరుద్యోగులను వంచించారు. రివర్స్ పీఆర్సీతో ఉద్యోగులను మోసం చేశారు. డ్వాక్రమా మహిళలను దగాచేశారు. మిమ్మల్ని నమ్మి ఓట్లు వేసినందుకు ఎస్సీ, ఎస్టీల ప్రాణాలు తీశారు.

బీదలకు పట్టెడు అన్నం పెట్టే అన్నా క్యాంటీన్లను మూసేశారు. సుమారు 14 లక్షల ఎకరాల అసైన్డ్ భూములను కబ్జా చేశారు. రాష్ట్రానికి జీవనాడైన పోలవరాన్ని పక్కరాష్ట్రాలకోసం విధ్వంసం చేశారు. 30 లక్షల ఆయకట్టును ఎండగట్టారు. ఒక రాజకీయ పార్టీ నాయకుడు ఆదర్శంగా లేకుంటే... అతని వెనుక క్రిమినెల్స్ మాత్రమే ఉంటారు. మేము ప్రజలకు ఆదర్శంగా ఉంటాం... ప్రజల కోసం పనిచేస్తాం. జగన్ పాలనలో ప్రజారాజధాని అమరావతిలో రైతులు కన్నీరు చూశారు. అధికారంలో లేనప్పుడు 33 వేల ఎకరాలు ఉంటే చాలని... అమరావతే రాజధాని అని కల్లబొల్లి కబుర్లు చెప్పి అదికారంలోకి వచ్చి మాట మార్చారు. చట్టసబల్లో తీసుకున్న నిర్ణయాలను గౌరవించకుండా... అధికారంలోకి వచ్చాక రైతులను ఇబ్బంది పెట్టి అమరావతిని విధ్వంసం చేశారు. ఇవి అన్ని ప్రజలు గమనించారు కాబట్టే వైసీపీని ఇంట్లో కూర్చబెట్టారు.

విశాఖను పరిపాలన రాజధాని చేస్తానని చెప్పి గంజాయి రాజధానిని చేశారు. దేశంలో ఎక్కడ గంజాయి దొరికినా దాని మూలాలు విశాఖలో దొరకుతున్నాయి. మాట్లాడితే బీసీ బిడ్డనంటాడు... కాని జగన్ రెడ్డి తీరుతో బీసీలకు జరిగిన నష్టం అపారం, దాదావు 16 వేల మంది రాజ్యాధికారం కోల్పోయారు. ఇప్పటికైనా జగన్ రెడ్డి మారాలి. పిన్నెల్లి రామకృష్ణ దగ్గరకు వెళ్లడానికి రూ. 25 లక్షల ఖర్చు పెట్టి హెలికాప్టర్ లో వెళ్లారు. కాని సొంత బాబాయి చనిపోతే వెంటనే ఎందుకు వెళ్లలేదు.? ఒక పార్టీని నడిపే వ్యక్తి ప్రజలకు సమాధానం చెప్పేలా, ఆదర్శంగా ఉండాలి. నేర చరిత్రతో కూడిన ప్రవర్తనో పగటి కలలు కనడం జగన్ రెడ్డి మానుకోవాలి. ఇప్పటికైన నిర్మాణాత్మకమైన విమర్శలు చేస్తే తీసుకుంటాం. కాని అవాకులు చవాకులు పేలితే ఊరుకోం. చంద్రబాబుపై నమ్మకంతోనే రాష్ట్ర ప్రజలు పట్టం కట్టారు... ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం. 2029 లో కూడా ప్రజలు మన్ననలతో మళ్లీ కూటమి అధికారంలోకి వస్తుంది. క్రిస్టియన్, మైనార్టీల భూముల పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం. వైసీపీ నేతల కంబద హస్తాలనుండి వాటిని విడిపిస్తాం.

## యుద్ధ ప్రాతిపదికన నీటిపారుదల
# ప్రాజెక్టుల నిర్వహణ పనులు



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో పలు నీటి పారుదల ప్రాజక్టుల నిర్వహణ పనులను యుద్ధ ప్రాతిపదిన చేపడుతున్నట్లు రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు తెలిపారు. వర్షాకాలంలో నీటి పారుదల ప్రాజక్టుల నిర్వహణ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జలవనరుల శాఖ ఇంజనీర్లతో రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం మంత్రి సమీక్ష నిర్వహించారు. అనంతరం పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో పెద్ద ఎత్తున వరద నీరు ప్రాజక్టుల్లోకి చేరనున్న నేపథ్యంలో ప్రాజక్టుల్లోకి వచ్చే ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో పైన మరియు ప్రాజక్టుల గేట్లు, లాక్ ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రాజక్టుల పరిధిలోని సివారు ఆయకట్టు భూమికి కూడా సాగునీరు అందే విధంగా కాలువల్లో పేరుకుపోయిన సిల్టును, చెత్తాచెదారాన్ని వెంటనే తొలగించే పనులను చేపట్టాలని, అందుకు అవసరమైన నిధుల అంచనాలను కూడా రూపొందించాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. వర్షాకాలంలో కురిసే ప్రతి నీటి బొట్టును ఒడిసి పడుతూ ప్రాజక్టులో జల వనరులను పూర్తిస్థాయిలో నిల్వ చేసుకుని ఖరీఫ్ లో సివారు భూములకు కూడా సాగు నీరు అందజేయాలనే లక్ష్యంతో యుద్ధ ప్రాతిపదికన ప్రాజక్టుల నిర్వహణ పనులను చేపడుతున్నామన్నారు. ప్రాజక్టుల పరిధిలో ఆయకట్టు భూములకు ప్రణాళికా బద్ధంగా నీటిని సరఫరా చేసేందుకు ప్రణాళికలను కూడా రూపొందిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే గుండ్లకమ్మ, పులిచింతల, అన్నమయ్య ప్రాజక్టుల గేట్లు కొట్టుకు పోయాయని, పులిచింత ప్రాజక్టులో నిల్వఉండాల్సిన 30 నుండి 40 టిఎంసిలకు బదులు కేవలం 0.5 టిఎంసిల నీరు మాత్రమే నిల్వ ఉందని, ఇటు వంటి పరిస్థితులు తమ ప్రభుత్వంలో పునరావృతం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. పులిచంతల ప్రాజెక్టులో తగిన స్థాయిలో నీటి నిల్వలు లేకపోవడం, పట్టిసీమ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిన కారణంగా నేడు కృష్ణా డెల్టాలో త్రాగునీటి సమస్య తలెత్తడానికి కూడా గత ప్రభుత్వమే కారణమన్నారు. గత నాలుగేళ్లుగా పట్టిసీమ నిర్వహణ పనులు చేపట్టక పోవడంతో గేట్లు, బోల్టులు కూడా తుప్పుపట్టి పోవడంతో పాటు లీకేజీలు ఎక్కువగా ఉన్నాయన్నారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం క్రింద నున్న 24 పంపుల్లో మూడు పంపులతో పథకాన్ని ప్రారంభించి ప్రస్తుతం 15 పంపులు పనిచేస్తున్నాయని, రానున్న మూడు నాలుగు రోజుల్లో మొత్తం 21 పంపులు పనిచేసే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. ఫలితంగా రానున్న రెండు మూడు రోజుల్లో పట్టిసీమ నీరు కృష్ణా డెల్టాకు చేరే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. అదే విధంగా గత ప్రభుత్వ హయాంలో ప్రాజక్టుల నిర్వహణకు ఏమేరకు నిధులు వెచ్చించారో అన్న విషయాన్ని ఆరాతీస్తున్నామని, ఈ ఏడాది ఏ మేరకు నిధులను వెచ్చించగలమో అంచనా వేస్తున్నామన్నారు. తక్కువ వ్యయంతో ఎక్కువ ఆయకట్టుకు నీరు అందించే ప్రాజక్టుల నిర్వహణ పనులను ప్రాధాన్యతా క్రమంలో చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు.

## ఎర్ర చందనం అక్రమ రవాణా వెనక ఉన్న
# పెద్ద తలకాయలను పట్టుకోండి

**● స్మగ్లర్లను నడిపిస్తున్నవాళ్లను పట్టుకోలేకపోతే ఎలా? ● శేషాచలంలో కొట్టేసిన దుంగలను ఎక్కడెక్కడ దాచిపెట్టారో తక్షణమే గుర్తించాలి ● జిల్లాలు, రాష్ట్రాలు దాటిపోతోంది... నిఘా వ్యవస్థలు పటిష్టపరచండి ● అటవీ శాఖ అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం ● వైఎస్ఆర్ కడప జిల్లా పోట్లదుర్తి జగనన్న కాలనీలో ఎర్ర చందనం డంప్, కేసు వివరాలు అందించిన అధికారులు**



ఏపీబ్యూరో, సూర్య, ప్రధాన ప్రతినిధి : అత్యంత విలువైన ఎర్ర చందనాన్ని అడ్డగోలుగా నరికేసి జిల్లాలు, రాష్ట్రాలు దాటించి విదేశాలకు అక్రమంగా తరలించేస్తున్న క్రమంలో నిఘా వ్యవస్థను పటిష్టపరచాలని, అక్రమ రవాణా చేస్తున్నవారిని అరెస్టు చేయడంతోపాటు వాళ్ళ వెనక ఉన్న పెద్ద తలకాయలను అదుపులోకి తీసుకోవాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. ఇటీవల వై.ఎస్.ఆర్. కడప జిల్లా పోట్లదుర్తి జగనన్న కాలనీలో ఎర్ర చందనం డంప్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను కడప జిల్లా అటవీ శాఖ అధికారులు శుక్రవారం ఉప ముఖ్యమంత్రి కార్యాలయానికి నివేదించారు. ఈ క్రమంలో దూదేకుల బాషా, మహ్మద్ రఫీ, అరవోల్ల రఫీ, చెల్లుబోయిన శివ సాయిలను పోలీసులు అరెస్టు చేశారనీ, ఈ కేసుతో లతీఫ్ బాషా, లాల్ బాషా, జాకీర్, ఫక్రుద్దీన్ లకు సంబంధం ఉన్నట్లు గుర్తించారని తెలిపారు. జగనన్న కాలనీలో దాచి ఉంచిన డంప్ లో 158 ఎర్ర చందనం దుంగలు దొరికాయనీ, వీటి విలువ రూ.1.6 కోట్లు అని నివేదికలో పేర్కొన్నారు.

ఎక్కడెక్కడ డంప్స ఉనాయి?

వై.ఎస్.ఆర్. కడప జిల్లాకు సంబంధించిన కేసు వివరాలు తెలుకున్నాక ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పందిస్తూ శేషాచలం అడవుల్లో భారీగా ఎర్ర చందనం వృక్షాలను నరికేశారు. ఆ దుంగలను ఎక్కడెక్కడ దాచారో తక్షణమే గుర్తించండి. ఎర్ర చందనం స్మగ్లర్ల నెట్వర్క్ ను నడిపిస్తున్న కింగ్ పిన్స్ ను పట్టుకోవాలి. రవాణా దశలోనో, దాచి ఉంచిన దగ్గరో పట్టుకోవడంతోపాటు నరికివేత కూలీలు, రవాణాదారులను తెర వెనక ఉండి నడిపిస్తున్నవాళ్లను గుర్తించి అరెస్టు చేయాలి. అలాంటి కింగ్ పిన్స్ ఎట్టి పరిస్థితుల్లో తప్పించుకోకుండా కేసులు పకడ్బందీగా నమోదు చేయాలన్నారు. గతంలో ఎర్ర చందనం స్మగ్లింగ్ కేసులో అరెస్టయి బెయిల్ మీద బయట తిరుగుతున్నవారి కార్యకలాపాలు, వాళ్ళకు ఎవరెవరితో లావాదేవీలు నడుస్తున్నాయి లాంటి అంశాలపై నిఘా ఉంచాలి. ఈ దిశగా అటవీ, పోలీసు శాఖలు సమన్వయంతో పని చేయాలి అన్నారు.

ఎన్ని కేసుల్లో శిక్షలుపడ్డాయి?

ఎర్ర చందనం అక్రమ రవాణాకు సంబంధించి ఇప్పటి వరకూ నమోదైన కేసుల వివరాలపై చర్చించారు. నమోదైన వాటిలో ఎన్ని కేసుల్లో శిక్షలుపడ్డాయో, ఎన్ని కేసులు వీగిపోయాయో వివరాలు అందించాలని అధికారులను ఆదేశించారు. కేసులు వీగిపోతే అందుకుగల కారణాలను పేర్కొనాలని స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాలు, నేపాల్ దేశంలో పట్టుబడ్డ కేసుల్లో అక్కడ ఉండిపోయిన ఎర్ర చందనం దుంగలను తిరిగి తెచ్చుకోవడంపైనా ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు.

# అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై ఆర్థిక శాఖ తర్జన భర్జన

అమరావతి... ఏపీ అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై ఆర్థిక శాఖ తర్జన భర్జన పడుతుంది. బడ్జెట్ కసరత్తును ఓ కొలిక్కి తేలేకపోతోంది ఆర్థిక శాఖ. పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టాలా..? రెండు మూడు నెలలకు ఓటాన్ అకౌంట్ పెట్టాలా..? అనే కన్ఫ్యూజన్ లో ఆర్థిక శాఖ ఉంది. ప్రస్తుతం ప్రతిపాదనలకు పూర్తి వివరాల్లేకపోవడంతో పూర్తి స్థాయి బడ్జెట్ పెట్టడం కష్టమనే భావన వినిపిస్తోంది. గత ప్రభుత్వంలో ఆర్థిక శాఖ నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండటంతోనే సమస్య అని ఆర్థిక శాఖ పేర్కొంది. ప్రస్తుతం పూర్తి స్థాయి బడ్జెట్ పెట్టలేని పరిస్థితిలో అధికారులు ఉన్నారు. గత ప్రభుత్వం మాదిరి తప్పుడు లెక్కలతో బడ్జెట్ పెట్టొద్దని అధికారులకు ప్రభుత్వ పెద్దలు ఆదేశం ఇచ్చారు.

ఈ క్రమంలో.. ప్రతి శాఖలోనూ లెక్కలన్నీ అస్తవ్యస్తంగా ఉన్నాయని అధికారులు అంటున్నారు. వివిధ శాఖల ఖాతాల్లో గత రెండు, మూడేళ్లుగా లెక్కలు కొలిక్కి రావడం లేదు. పూర్తి స్థాయి బడ్జెట్ ఈ పరిస్థితుల్లో కష్టమంటూ ఆర్థిక శాఖ అధికారులు తలలు పట్టుకుంటున్నారు.

కేంద్ర బడ్జెట్లో ప్రతిపాదనలు, రాష్ట్రానికి రావాల్సిన నిధుల వంటి విషయాల్లో స్పష్టత వచ్చాక పూర్తి బడ్జెట్ ప్రవేశపెట్టొచ్చనే ప్రతిపాదనలు ఉన్నాయి.

# ఏపీ పునర్నిర్మాణమే లక్ష్యం

● గత ఐదేళ్లలో రాష్ట్రానికి సరిదిద్ద లేనంత నష్టం జరిగింది ● ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రాన్ని బాగు చేస్తుంది ● ఏపీ గ్లోబల్ లీడర్‌గా తయారు చేయడమే మా లక్ష్యం
● దక్షిణాదిలో ఏ రాష్ట్రానికి లేనన్ని గొప్ప వనరులు ఏపీకి ఉన్నాయి
● ఢిల్లీలో ఏపీ సీఎం చంద్రబాబు చిట్ చాట్



ఏపీ సీఎం చంద్రబాబు ఢిల్లీలో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదేళ్లలో ఏపీ పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. గత ఐదేళ్లలో రాష్ట్రానికి సరిదిద్ద లేనంత నష్టం జరిగిందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రాన్ని బాగు చేస్తుందని అన్నారు. ఏపీ గ్లోబల్ లీడర్ గా తయారు చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. దక్షిణాదిలో ఏ రాష్ట్రానికి లేనన్ని గొప్ప వనరులు ఏపీకి ఉన్నాయి.. కృష్ణా గోదావరి నదులు రాష్ట్రం గుండా వెళ్తున్నాయి.. ఒక్క గోదావరి నది నుంచి 3 వేల టీఎంసీల నీరు సముద్రం పాలు అవుతుంది.. ఆ నీటిని వినియోగించుకుంటే దక్షిణాది మొత్తానికి నీటిని ఇవ్వొచ్చని తెలిపారు. కేంద్రం నుంచి ఎలాంటి పదవులు ఆశించలేదు.. పదవుల కోసం డిమాండ్ చేయలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. వాజ్ పేయి హయాంలో 7 మంత్రి పదవులు ఇస్తామన్న తీసుకోలేదు.. ఒక్క స్పీకర్ మాత్రమే తీసుకున్నామన్నారు. డిప్యూటీ స్పీకర్ పదవి అడగలేదు.. వాళ్ళు ఇస్తామనలేదని తెలిపారు. తమకిచ్చిన మంత్రి పదవుల పట్ల తాము సంతోషంగా ఉన్నామని అన్నారు. మరోవైపు.. ఐదేళ్ల జగన్ పాలన వల్ల అమరావతి ప్రాముఖ్యత తగ్గింది.. అమరావతికి ప్రాముఖ్యత తీసుకు వచ్చేలా పనిచేస్తామన్నారు. ఐదేళ్లలో ప్రభుత్వ పరంగా కావాల్సిన మౌలిక వసతుల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. దశల వారిగా నిర్మాణాలు పూర్తి చేస్తామన్నారు చంద్రబాబు. ఐదేళ్లలో శాశ్వత అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టు భవనాలు పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలో నైపుణ్య గణన చేపడతామని.. అందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. అంతేకాకుండా.. మానవ వనరులను మూలధన వనరులుగా మార్చి సంపద సృష్టిస్తామని చెప్పారు. అమరావతి నిర్మాణం నిరంతర ప్రక్రియ.. మరోవైపు.. తెలంగాణ సీఎం రేవంత్ తో సమావేశంలో ఇరు రాష్ట్రాలకు ప్రాధాన్యత ఇస్తూ సమస్యలు పరిష్కరించుకోవలనేది తమ లక్ష్యమని తెలిపారు. ఏపీలో పెట్టుబడులకు ఇబ్బంది లేదు.. ఈ ఏడాది దావోస్ కి వెళ్తా.. ఏపీకి పెట్టుబడులు తెస్తామని చంద్రబాబు చెప్పారు.

## ఎంఎల్సిలుగా సి.రామచంద్రయ్య, పి.హరిప్రసాద్‌లు ఏకగ్రీవ ఎన్నిక



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలిలో ఎంఎల్ఏ కోటా ఎంఎల్సిలుగా తెలుగుదేశం పార్టీ తరవున సి.రామచంద్రయ్య,జనసేన పార్టీ తరవున పి.హరి ప్రసాద్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎంఎల్సి ఎన్నికల రిటర్నింగ్ అధికారి యం.విజయరాజు శుక్రవారం అసెంబ్లీ భవనంలో ప్రకటించారు.ఎంఎల్ఏల కోటా కింద రాష్ట్ర శాసన మండలిలో ఖాళీ అయిన 2 ఎంఎల్సి స్థానాల భర్తీకి నామినేషన్ల ఉప సంహరణ గడువు శుక్రవారంతో ముగియడంతో కేవలం ఇద్దరు అభ్యర్థులు అనగా సి.రామచంద్రయ్య,పి.హరిప్రసాద్ లు మాత్రమే నామినేషన్లు దాఖలు చేయడంతో ఇద్దరు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు రిటర్నింగ్ అధికారి విజయ రాజు ప్రకటించారు.ఈకార్యక్రమంలో డిప్యూటీ సెక్రటరీ వనితా రాణి పాల్గొన్నారు.

# పగిలిన పట్టిసీమ పైప్‌లైన్



● 20 అడుగుల ఎత్తులో ఎగిసిపడిన నీళ్లు, ● పంటలు మునుగుతున్నాయని రైతుల ఆందోళన ● వృథాగా పోతున్న గోదావరి జలాలు

పోలవరం .... ఏలూరు జిల్లా పోలవరం మండలం విక్కిసిరావుపేట వద్ద శుక్రవారం ఉదయం పట్టిసీమ పైప్ లైన్ పగిలిపోయింది. ఎయిర్ వాల్ లీక్ అయిన ఘటనలో 20 అడుగులు ఎత్తులో నీళ్లు ఎగిసిపడుతున్నాయి. పట్టిసీమ ఎత్తిపోతల నుంచి పైప్ లైన్ ద్వారా కుడి కాల్వలోకి నీళ్లు వెళ్లే మార్గంలో పైప్ లైన్ ధ్వంసమైంది. ఈ క్రమంలో గోదావరి జలాలు పంట పొలాలను ముంచెత్తుతున్నాయి. గోదావరి నది నుంచి పోలవరం కుడి కాల్వ వరకు డెలివరీ ఛానల్ ఏర్పాటు చేశారు. భారీ మోటర్లతో నీటి పైకి తోడి వాటిని పైప్‌లైన్ల ద్వారా డెలివరీ ఛానల్‌కు మళ్లిస్తారు. గోదావరి నది నుంచి రెండు కిలోమీటర్ల దూరంలో కుడి కాల్వ వద్ద ఛానల్ ప్రారంభం అవుతుంది. పైప్ లైన్లలోని ఒకదానిలో ఒత్తిడి పెరిగి వాల్వులు పగిలిపోయాయి. గత ఐదేళ్లుగా పట్టిసీమ లిఫ్ట్ స్కీమ్ నిర్వహణను గత ప్రభుత్వం పట్టించుకోలేదు. మొదటి నాలుగేళ్లు మోటార్లను పూర్తిగా పక్కన పెట్టేశారు. గత ఏడాది నీటి కొరతతో వాటిని కొద్ది రోజులు వినియోగించారు. ఈ ఏడాది ప్రాజెక్టుల్లో నీరు పూర్తిగా ఎండిపోవడంతో పట్టిసీమ మోటార్లతో నీటి తరలింపు ప్రారంభించారు. రెండు రోజుల క్రితం మంత్రి నిమ్మల రామానాయుడు వీటిని ప్రారంభించారు. ప్రస్తుతం పూర్తి స్థాయిలో నీటిని లిఫ్ట్ చేయడం లేదు. దశల వారీగా మోటర్ల సామర్థ్యం పెంచుకుంటూ వెళ్లాలని ప్రణాళిక రూపొందించారు. అయితే పైప్‌లైన్ ధ్వంసం కావడంతో నీటి సరఫరాకు అంతరాయం కలుగనుంది. పైప్ లైన్ లీకేజీతో తమ పొలాలు మునిగిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు నీటి లీకేజీ అరికట్టాలని కోరుతున్నారు. మరోవైపు పైప్‌లైన్ పగిలిపోయిన ప్రాంతానికి వెళ్లే మార్గం కూడా మూసుకుపోయింది. చెట్లు, పొదలతో నిండిపోయిన ప్రాంతానికి చేరాలంటే జంగిల్ క్లియర్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. మోటార్లను నిలువుదల చేస్తే తప్ప ఏ లైన్ పగిలిందో గుర్తించలేని పరిస్థితి ఉంది. దీంతో జలవనరుల శాఖ అధికారులు పైప్‌లైన్లలో ఏ మేరకు నష్టం జరిగిందో గుర్తించే పనిలో పడ్డారు. అటు, ఈ ఘటనపై స్పందించిన మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వెంటనే ఎయిర్ వాల్ లీకేజీని అరికట్టాలని పట్టిసీమ ఎస్ఈని ఆదేశించారు.

## విజయవాడ నుండి కర్నూలుకు త్వరలోనే విమాన సర్వీసులు



ఏపీ బ్యూరో,సూర్య ప్రధాన ప్రతినిది : విజయవాడ నుండి కర్నూలుకు త్వరలోనే విమాన సర్వీసులు ప్రారంభిస్తామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తెలిపారు. ఢిల్లీలో పౌర విమానయాన శాఖ మంత్రి కింజరావు రామ్మోహన్ నాయుడును మంత్రి టి.జి భరత్ కలిశారు. విజయవాడ నుండి కర్నూలు ఎయిర్పోర్టుకు విమానసౌకర్యం కల్పించాలని, ముఖ్యంగా రాత్ర సమయంలో ఫ్లైట్ ల్యాండింగ్ కోసం తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రిని కోరినట్లు టి.జి భరత్ చెప్పారు. ఈ విషయంపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. విజయవాడ నుండి కర్నూలుకు విమాన సర్వీసులు త్వరలోనే ప్రారంభిస్తామని, ఏడాదిలోవు రాత్ర సమయాల్లో విమానాలు ల్యాండ్ అయ్యేందుకు కావాల్సిన ఏర్పాట్లు పూర్తి చేయిస్తానని కేంద్ర మంత్రి చెప్పారన్నారు. ఈ మేరకు పనులు ప్రారంభించాలని వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారన్నారు. కర్నూలుకు విమాన సర్వీసులు అందుబాటులోకి వస్తే ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్కు పారిశ్రామికవేత్తలు రాకపోకలు సాగించేందుకు సౌకర్యంగా ఉంటుందని టి.జి భరత్ పేర్కొన్నారు. మౌలిక వసతులు కల్పిస్తే ఇండస్ట్రియల్ జోన్లో పరిశ్రమలు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూవుతారన్నారు. కర్నూలుకు పరిశ్రమలు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నట్లు టి.జి భరత్ తెలిపారు.

# స్వేచ్ఛగా వ్యాపారస్తులు వ్యాపారాలు చేసుకోవచ్చు

● బిల్డర్స్ రూల్స్ అతిక్రమించవద్దు ● త్వరలోనే అందరితో కలిసి సమావేశమవుతా ● ఖజానాలో ఒక్క పైసా లేదు ● వచ్చే శనివారం ఇరిగేషన్ శాఖామంత్రితో సోమశిల విజిట్ చేస్తాం ● ఎమ్మెల్యేలతో సంప్రదించి అభివృద్ధి పనులు చేపడుతాం ● రాష్ట్ర పురపాలక శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
● ముగిసిన రాష్ట్ర మంత్రులు ఆనం, నారాయణల భేటీ



ఏపీ బ్యూరో ,సూర్య ప్రధాన ప్రతినిధి : నెల్లూరు నగరం సంతపేటలోని మంత్రి ఆనం క్యాంప్ కార్యాలయంలో...రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణలు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర, జిల్లా అభివృద్ధి పనులపై ఇరువురు సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు... సోమశిల డ్యాం వద్ద పలు పలు సమస్యలు, ఓ ఆలయం కూడా డ్యామేజ్ అయిందని...ఈ విషయాలను మంత్రి ఆనం నాతో చర్చించారన్నారు. ఇరిగేషన్ శాఖామంత్రిని ఆహ్వానించామని...ఆయన వచ్చే శనివారం విజిట్ కి వస్తామని చెప్పారన్నారు. ఆయన రాగానే ముగ్గరం కూర్చొని...అభివృద్ధి కార్యక్రమాలపై చర్చిస్తామని తెలిపారు. గత ఐదేళ్లుగా నెల్లూరులో ప్రజలతోపాటు చిరు వ్యాపారులు, పెద్ద పెద్ద వ్యాపారులు సైతం చేసుకునేందుకు భయపడుతుండేవారన్నారు. ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలందరూ ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. వ్యాపారస్తులందరూ స్వేచ్ఛగా వ్యాపారాలు చేసుకోవచ్చని భరోసా కల్పించారు. అయితే నియమ నిబంధనలు తప్పని సరిగా పాటించాలని కోరారు. ప్రధానంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు... గత ప్రభుత్వంలో నెల్లూరు, కడప జిల్లాల్లోని లేఅవుట్లలో చాలా అక్రమాలు జరిగాయని, వెంటనే వాటిపైన ఎంక్వైరీ కమిటీ వేయాలని చెప్పారని...ఆ విధంగానే విచారణ కమిటీని వేశామన్నారు. ఈస్ట్ గోదావరిలో టీడీఎస్ బాండ్లలో చాలా అక్రమాలు జరిగాయని... వాటన్నింటిపైన కూడా సీఎం చంద్రబాబు విచారణ చేపట్టాలని ఆదేశించారని...వాటికి కూడా ఎంక్వైరీ కమిటీలను వేయడం జరిగిందని...ఆ నివేదికలు వచ్చిన తరువాత వాటిపైన యాక్షన్ తీసుకోవడం జరుగుతుందన్నారు. త్వరలోనే బిల్డర్స్ అందరితో కలిసి సమావేశమై పలు విషయాలను చర్చిస్తామని చెప్పారు. బిల్డర్స్ మాత్రం ఎట్టి పరిస్థితిలో రూల్స్ అతిక్రమించవద్దని సూచించారు. ప్రజలందరూ ఒక భయంలో ఉండేవారని...తెలుగుదేశం ప్రభుత్వం రాగానే....భయాన్ని వీడి ప్రశాంతంగా ఉన్నారన్నారు. రాష్ట్ర ఖజానాలో ఒక్క పైసా లేదని...మున్సిపల్ శాఖలోనే రూ. 3.,500 కోట్లు కలెక్షన్ ఉంటే... మొత్తం సీఎఫ్ఎంఎస్కు తరలించారని...అక్కడ కూడా పైసా లేదన్నారు. ఇలాంటి సమస్యలను త్వరలోనే అధిగమించి...రాష్ట్ర, జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అందరి ఎమ్మెల్యేలతో సంప్రదించి మున్సిపాలిటీలు, నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులను చేపడుతామని మంత్రి నారాయణ తెలిపారు.

## సీనియర్ జర్నలిస్ట్ ఉపేంద్ర బాబు మృతి

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిది : సీనియర్ జర్నలిస్టు,ఏపీయూడబ్లూజే రాష్ట్ర మాజీ అధ్యక్షులు గారపాటి ఉపేంద్ర బాబు (88) శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందారు.ఆయన గత కొంతకాలంగా పార్కిన్సన్ వ్యాధితో బాధపడుతున్నారు. మరణవార్త తెలియ గానే ఏపీయూడబ్లూజే విజయవాడ యూనిట్ అధ్యక్షుడు చావా రవి, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కంచల జయరాజ్, ఐజేయూ కౌన్సిల్ సభ్యుడు షేక్ బాబు, సీనియర్ నేతలు గరికపాటి రవి కుమార్, పొట్లూరి వెంకట్రావు, కృష్ణచైతన్య , సురేష్ బాబు తదితరులు విజయవాడ నగరానికి సమీపంలోని ఆయన స్వగ్రామమైన కాసరనేని వారి పాలెం వెళ్లి ఉపేంద్ర బాబు భౌతికకాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఉపేంద్ర బాబు 1976 –78 కాలంలో రెండుసార్లు ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులుగా పని చేశారు.

**BRANCH SHIFTING**

మా విలువైన కస్టమర్ల కోసం, మా

**NARSAPUR**

బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి **04.10.2024** నుండి మార్చబడు తుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;

**Muthoot Finance Ltd.**
D.No : 5-9/4-40, Elevated Ground Floor,
Dhanyam Bazar, Mainroad,
Narsapur, West Godavari District,
Pin - 534 275, Andhra Pradesh State.
Phone No - 8099035324.
Email id - mgnar1033@muthootgroup.com

మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise

# రాయపూడిలో ఎంఎల్ఏ,ఎంఎల్సి నివాస సముదాయ భవనాలను పరిశీలించిన స్పీకర్

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జూలై:అమరావతి రాజధాని ప్రాంతంలోని రాయపూడిలో నిర్మాణంలో ఉన్న ఎంఎల్ఏ,ఎంఎల్సిల నివాస సముదాయ భవనాలను శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు సిఆర్డిఏ,అసెంబ్లీ అధికారులతో కలిసి పరిశీలించారు.అనంతరం ఆయన అక్కడ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర శాసన సభ,శాసన మండలి సభ్యులందరికీ కలిపి 288 నివాసాలు కల్పించేందుకు రాయపూడి వద్ద 12 అంతస్తులతో కూడిన 12 టవర్ల నిర్మాణాన్ని గత టిడిపి ప్రభుత్వం హయాంలో చేపట్టగా 2019 నాటికి 77 శాతం పనులను పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. అయితే గత ప్రభుత్వం అమరావతి రాజధాని నిర్మాణ పనులను నిలిపి వేసి నిర్లక్ష్యం చేయడంతో నిర్మాణాలన్నీ ఎక్కడికక్కడే నిలిచిపోవడం జరిగిందని అన్నారు.గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల ఆయా పనులన్నిటినీ తిరిగి ప్రారంభించి పూర్తి చేసేందుకు అంచనా వ్యయం భారీగా పెరగడంతో పాటు గతంలో పనులు చేసిన కాంట్రాక్టర్లు కూడా ముందుకు రాని పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొన్నారు.ఎంఎల్ఏ,ఎంఎల్సిల నివాస సముదాయ భవనాలను పూర్తి చేసేందుకే అదనంగా 300 కోట్ల రూ.లు ఖర్చు కానుందని స్పీకర్ అయ్యన్న పాత్రుడు చెప్పారు. గత ఐదేళ్ళుగా పనులు నిలిపి వేయడంతో చాలా వరకూ నిర్మాణ సామాగ్రి తుప్పు పట్టడం,కొంత మెటీరియల్ అపహరణకు గురికావడం వంటి సంఘటనలు జరిగాయని శాసన సభాపతి అయ్యన్న పాత్రుడు మీడియాకు వివరించారు.అమరావతి రాజధానిలో ఎంఎల్ఏ, ఎంఎల్సిలకు,ఇతర ఉన్నతాధికారులు,సిబ్బందికి కల్పిస్తున్న సౌకర్యాలు హైదరాబాదులో కూడా లేవని అన్నారు.కావున ఈభవన సముదాయానికి సంబంధించిన ఫినిషింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి 9 మాసాల్లోగా పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకోవాలని సిఆర్డిఏ అధికారులను కోరడం జరిగిందని స్పీకర్ అయ్యన్న పాత్రుడు చెప్పారు. అంతకు ముందు ఎంఎల్ఏ,ఎంఎల్సి నివాస సముదాయంలో వివిధ గదులను శాసన సభాపతి అయ్యన్నపాత్రుడు పరిశీలించారు. ఈకార్యక్రమంలో సిఆర్డిఏ కమీషనర్ కాటమనేని భాస్కర్,అసెంబ్లీ సెక్రటరీ జనరల్ పిపికె రామాచార్యులు,ఎంఎల్ఏలు విష్ణు కుమార్ రాజు,టి.శ్రవణ్ కుమార్,సిఆర్డిఏ,అసెంబ్లీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



**REPCO హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
Repco Home Finance
**విజయవాడ బ్రాంచ్ :** ఎన్.ఆర్.పి రోడ్, గాంధీ నగర్, డో.నెం. 26-26-22-ఎ&బి, విజయవాడ-520003.

**డిమాండ్ నోటీస్**

**రుణగ్రహీత: శ్రీ కొంతం అంజలి,** C/o. శ్రీ కొంతం శ్రీనివాస్ రావు, డో.నం.33-18-19/14, విజయకృష్ణ అపార్ట్మెంట్, కాళేశ్వర రావు రోడ్, పుష్ప హోటల్ సెంటర్, కృష్ణా, విజయవాడ -520002. **ఇంకా ఇక్కడ:** గౌతమ్, డయాబెటిస్ & హెూమ్‌కేర్, సూర్యారావుపేట, విజయవాడ-520009. **ఇంకా వద్ద:** %R.S.No.1216/1, Plot.No.13 in A బ్లాక్, డోర్.నం.1-16/1, సాయి ద్వారకా తిరుమల నగర్, తేలప్రోలు, ఉంగుటూరు మండలం, కృష్ణా జిల్లా - 521109. **సహ-రుణగ్రహీత: శ్రీమతి. కె.రాజేశ్వరి,** W/o. శ్రీ కృష్ణ, డో.నెం.33-18-19/14, విజయకృష్ణ అపార్ట్మెంట్, కాళేశ్వర రావు రోడ్, పుష్ప హెూటల్ సెంటర్, కృష్ణా, విజయవాడ - 520002. **అలాగే ఇక్కడ:** శ్రీ వెంకటేశ్వర రైస్ ట్రేడర్స్, డి.నెం.28-26-13 , కుర్మయ్య వీధి, విజయటాకీస్ రోడ్, అరుండల్ పేట్, విజయవాడ-520002. **ఇంకా వద్ద :** R.S.No.1216/1, ప్లాట్.నెం.13 ఇన్ ఎ బ్లాక్, డోర్.నెం.1-16/1, సాయి ద్వారకా తిరుమల నగర్, తేలప్రోలు, గుంటూరు మండలం, కృష్ణా జిల్లా- 521109. **సహ-రుణగ్రహీత : శ్రీ N. రామ్ ప్రసాద్,** W/o. శ్రీ వెంకటేశ్వర్లు, నెం.2-169/2, సిండికేట్ బ్యాంక్ కాలనీ, రామవరపాడు, కృష్ణా, AP-521108. ఇంకా వద్ద: రాంప్రసాద్ హెూల్‌సేల్ కిరణా షాప్, 27-33-27, గుడవకివల్లి స్ట్రీట్, గవర్నర్‌పేట, విజయవాడ-520001.

**డిమాండ్ నోటీసు తేదీ: 28-05-2024, లోన్** A/C **నం.1211870003071,** మంజూరు తేదీ: **22-03-2022,** లోన్ రకం: ఇల్లు కొనుగోలు, మంజూరు మొత్తం: **రూ.24,12,525/- NPA తేదీ: 30-06-2014, 07-05-2024** నుండి తదుపరి వడ్డీతో **రూ.24,82,625/-** రుణ బకాయి మొత్తం మరియు దానిపై ఇతర ఖర్చులు.

**ఆస్తి వివరణ:** ఒక R.C.C. 200.22 చ. గజాల విస్తీర్ణంలో లేదా 167.40 చ. మీ. ప్లాట్ నెం. విస్తీర్ణంలో నిర్మించబడిన గ్రౌండ్ మరియు మొదటి అంతస్తులతో కూడిన పైకప్పు భవనం 13, "A" బ్లాక్, డోర్ నం. 1-56/1, Asst. నెం 2508 R.S. నం. 1216/1లో, "సాయి ద్వారకా తిరుమల నగర్" యొక్క L.P.No.42/2010/R తేలప్రోలు గ్రామం మరియు గ్రామపంచాయతీ, ఉంగుటూరు మండలం మరియు S.R.O పరిధిలో ఉంది. కృష్ణ జిల్లా, A.P యొక్క గన్నవరం సరిహద్దులుగా ఉంది: తూర్పు: 33.0" అడుగుల వెడల్పు రహదారి 34.0 "అడుగులు, దక్షిణం: భూమి ఇతరులకు చెందినది 53.0" అడుగులు, పశ్చిమం: ప్లాట్ నెం.4 34.0" అడుగులు, ఉత్తరం: ప్లాట్ నెం. 12 53.0"అడుగులు.

**రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్‌**కి చెప్పబడిన రుణాన్ని తిరిగి చెల్లించడానికి భద్రతగా, మీరు లోన్ అగ్రిమెంట్‌ని అమలు చేసారు మరియు పైన పేర్కొన్న ఆస్తి యొక్క టైటిల్ డీడ్‌లను డిపాజిట్ చేయడం ద్వారా సమానమైన తనఖాని కూడా సృష్టించారు: మీరు రుణాన్ని తిరిగి చెల్లించడంలో డిఫాల్ట్ అయినందున, మీరు అదనపు వడ్డీని కూడా చెల్లించవలసి ఉంటుంది. పైన పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులను తదుపరి వడ్డీ మరియు ఖర్చులతో పాటు పై బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించాలని కంపెనీ పైన పేర్కొన్న తేదీలలో చట్టం కింద నోటీసు జారీ చేసింది. రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా అక్నాలెడ్జ్‌మెంట్ డ్యూతో మీ అందరికీ నోటీసు పంపబడింది. ఈ నోటీసు తేదీ నుండి 60 (అరవై) రోజులలోపు బకాయి ఉన్న పైన పేర్కొన్న మొత్తాన్ని చెల్లించవలసిందిగా మేము మిమ్మల్ని కోరుతున్నాము, దీని ప్రకారం సెక్యూరిటైజేషన్ & కింద మాకు అందించబడిన అధికారం కింద మాకు తనఖా పెట్టబడిన సురక్షిత ఆస్తులను కంపెనీ స్వాధీనం చేసుకుంటుంది. ఫైనాన్షియల్ ఆస్తుల పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 అమలు, ఇందులో రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, సురక్షిత ఆస్తులను స్వాధీనం చేసుకునే అధికారం, లీజు ద్వారా బదిలీ చేసే హక్కు, అమ్మకం అప్పగించడం, సెక్యూర్డ్ నిర్వహణను స్వాధీనం చేసుకోవడం. ఆస్తులు, మీ నుండి సురక్షితమైన ఆస్తులను నిర్వహించడానికి ఎవరినైనా నియమించండి మరియు పైన పేర్కొన్న అమ్మకపు ఆదాయాన్ని మీ నుండి రావాల్సిన రుణానికి సర్దుబాటు చేయండి. మేము మీ దృష్టిని సెకనుకు ఆకర్షిస్తాము. సెక్యూరిటైజేషన్ చట్టంలోని 13 (8) ప్రకారం, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బకాయిలు, సెక్యూర్డ్ క్రెడిటర్ చేసే అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు మీరు టెండర్ చేసినట్లయితే, సురక్షితమైన ఆస్తిని బదిలీ చేయడానికి లేదా విక్రయించడానికి తదుపరి చర్యలు తీసుకోబడవు. సురక్షిత ఆస్తిని విక్రయించడానికి లేదా బదిలీ చేయడానికి నిర్ణయించిన తేదీకి ముందు ఎప్పుడైనా టెండర్ చేయబడతాయి

తేది : 28-05-2024 — అధీకృత అధికారి రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్.,

# ఆర్టీసీ ఉద్యోగుల పెండింగు అలవెన్సులు జీతంతో పాటు చెల్లించాలి

విజయవాడ ... విలీనంకు ముందు ఆర్టీసీ ఉద్యోగులలో నైట్ హాల్టు డ్యూటీలకు వెళ్లేవారికి చెల్లించే నైట్ అవుట్ అలవెన్సులు మరియు ప్రతినెలా కండక్టర్లు,డ్రైవర్లు,మెంటినెన్సు సిబ్బందికి చెల్లించే మంత్లీ ఇన్సెంటివులు రన్నింగ్ స్టాఫ్ కి ఇచ్చే డైలీ ఇన్సెంటివ్ లు మరియు 2019 నుండి నిలువులచేసిన యూనిఫారం షూ అలవెన్సులు ఆర్టీసిని ప్రభుత్వం విలీనం చేసిన తరువాత అనంతరం నిలువుదల చేశారు. విటిన్నింటి ప్రభుత్వం వద్ద అనుమతి తీసుకొని ప్రతినెలా జీతాలతో పాటే చెల్లించేలా సత్వరచర్యలు తీసుకోవాలని శుక్రవారం గౌః ఆర్టీసి మేనేజింగు డైరెక్టర్ గారికి లేఖ ఇచ్చామని ఏపిపిటిడి (ఆర్టీసి) ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు,రాష్ట్ర ప్రధానకార్యదర్శి జి.వి.నరసయ్య శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. జీవో యం.యస్.నెంః 114 ద్వారా ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించే ట్రావెలింగ్ మరియు డైలీ అలవెన్స్ మాదిరిగానే ఆ క్లాజ్ ప్రకారం ఏపీపీటీడీ(ఆర్టీసి) ఉద్యోగులందరికీ నైట్ అవుట్ అలవెన్సులు చెల్లింపు గౌః ఆర్టిసి యం.డి శ్రీ.ద్వరకాతిరుమలరావు గారి కృషిమేరకు ప్రారంభించారు..కాని కొన్నిచోట్ల ట్రెజరరీ అధికారులు అభ్యంతరాలు పెట్టినందున ఈ నైట్ అవుట్ అలవెన్సులు పూర్తిస్థాయిలో అమలుకాలేదు దీంతో దాదావు 60 శాతం డిపో/ యూనిట్లలో మాత్రమే నైట్ అవుట్ అలవెన్సులు చెల్లిస్తున్నారు. మిగిలిన డిపో/యూనిట్స్ నందు చెల్లింపులు జరగటం లేదు దీంతో ఆర్టీసి ఉద్యోగులు తీవ్రమైన ఆందోళన చెందుతున్నారని ఇలేఖ ద్వారా తెలిపారు. అలాగే గతంలో పిఆర్సీ అమలు సమయం పెండింగు పడిన 46 రోజులు ఓవర్ టైమ్ డ్యూటీ అలవెన్సు(ఓటి)కూడా చెల్లించకుండా పెండింగు ఉన్నది. న్యాయభద్ధముగా పిటిడి(ఆర్టీసి)ఉద్యోగులకు చెల్లించాల్సి అలవెన్సులు అన్నిచెల్లించే చూడాలని కోరారు.

**ఐఓడి చెల్లించాలి :** ఆన్ డ్యూటీలో ఏ ఆర్టీసి ఉద్యోగి అయినా సరే ప్రమాదానికి గురి అయి సిక్కులో ఉంటే ఆ కాలానికి మొత్తం ఇన్జూర్డు ఆన్ డ్యూటీ(ఐఓడి)గా పరిగణించి యం.టి.డబ్ల్యూ యాక్టు చట్ట ప్రకారం జీతం చెల్లించాల్సి ఉండగా విలీనం అనంతరం నిలువుల చేసిన ఐఓడిలు క్లెమ్ చేసిన ఉద్యోగులకు మాత్రం జీతాలు చెల్లించి ఆ ఉద్యోగులను ఆర్థికంగా ఆదుకోవాలని శుక్రవారం మరోక లేఖ కూడా గౌఃఆర్టీసి యం.డి గారికి ఇచ్చినట్లు ఇ.యు రాష్ట్ర నాయకులు పలిశెట్టి దామోదరరావు,జి.వి.నరసయ్య తెలిపారు.

సూర్య
విజయవాడ
శనివారం
6 జూలై 2024



సంపాదకీయం
editpage@suryaa.com

ఇటీవలే ముగిసిన 2024 టి - 20 వరల్డ్ కప్ టోర్నమెంట్ లో టీం ఇండియా అల్ రౌండర్ 30 ఏళ్ల హార్దిక్ పాండ్యా అటు బ్యాటింగ్ లో 144 పరుగులు చేయడమే కాదు,ఇటు తన వైవిధ్యమైన మీడియం పేస్ బౌలింగ్ లో సైతం రాణించి 11 వికెట్ లను పడగొట్టడమే కాదు దాదాపు 17 ఏళ్ల తరువాత రోహిత్ శర్మ సారథ్యం లోని టీం ఇండియా టి20 వరల్డ్ కప్ గెలవడంలో అత్యంత కీలక పాత్ర పోషించడం ఎంతైనా హర్షణీయం. ముఖ్యంగా చావో రేవో తేల్చుకోవాల్సిన టి 20 విశ్వ కప్ ఫైనల్ మ్యాచ్ లో ఒకానొక దశలో సౌతాఫ్రికా జట్టు కేవలం 30 బంతుల్లో 30 పరుగులు మాత్రమే చేయాల్సిన దశలో ఖచ్చితంగా సౌతాఫ్రికా జట్టుకే విజయం వరిస్తుందని అని దాదాపు అందరూ భావించిన తరుణంలో ఆపదలో

## చరిత్ర సృష్టించిన హార్దిక్ పాండ్యా!

ఆపద్బాంధవుడిలా హార్దిక్ పాండ్యా రంగంలోకి దిగి అత్యంత వివేకంతో ఆఫ్ స్టంప్ వెలుపల బంతిని సంధించడం తో ఆ బంతిని సౌతాఫ్రికా జట్టు స్టార్ బ్యాట్స్ మ్యాన్ డేవిడ్ మిల్లర్ కాస్త బలంగా బాదడంతో అది కాస్త బౌండరీ లైన్ వద్ద ఓ దేగ లాగా కాచుకొని కూర్చున్న సూర్య కుమార్ యాదవ్ అమాంతం ఎవరూ కలలో కూడా ఊహించని విధంగా అద్భుతమైన క్యాచ్ అందుకోవడంతో చేతికి వచ్చిన విజయం సౌతాఫ్రికా జట్టుకు చేజారిపోయింది.ఇందుకు ప్రధాన కారకుడు అల్ రౌండర్ హార్దిక్ పాండ్యా అమోఘమైన బౌలింగ్ ప్రదర్శనే అని నిస్సందేహంగా చెప్పవచ్చు. దీంతో ఒక వైపు రోహిత్ సేన సారథ్యంలోని టీం ఇండియా 2024 టి20 విశ్వ కప్ లభించడం, మరో వైపు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ( ఐసీసీ ) టి20 ర్యాంకింగ్స్ లో అల్ రౌండర్ల విభాగంలో హార్దిక్ పాండ్యా నంబర్ వన్ ర్యాంకును అందుకోవడం ఏక కాలంలో జరిగిపోయింది. దీంతో గతంలో బ్యాటింగ్ విభాగంలో గౌతమ్ గంభీర్, విరాట్ కోహ్లీ, సూర్య కుమార్ యాదవ్, బౌలింగ్ విభాగంలో జస్ ప్రీత్ బుమ్రా, రవి బిష్నోయ్ ఈ ఘనతను సాధించిన తరువాత ఇప్పుడు అల్ రౌండర్ హార్దిక్ పాండ్యా వంతు రావడం ఎంతైనా భారత క్రికెట్ కు సంబంధించి ఒక గొప్ప శుభ పరిణామం. ఇలా స్థాయిలో ఈ 2024 టి20 వరల్డ్ కప్ లో తన వీర ప్రతాపం చూపిన పాండ్యా ప్రస్తుతం టాప్ ర్యాంకులో వున్న శ్రీలంక కెప్టెన్ హసరంగ సరసన నిలిచి అతని మాదిరే మన పాండ్యా కూడా సరి సమానంగా 222 రేటింగ్ పాయింట్లు సంపాదించి టి-20 క్రికెట్ లో వరల్డ్ నంబర్ వన్ ర్యాంకుగా నిలిచి అందరి చేత శెభాష్ అనిపించుకోవడం ఒక గొప్ప విశేషం.

## ఓటమి నుంచి జగన్ పాఠాలు నేర్చుకోవడం లేదా ?

- ఊహించని ఓటమితో ఢీలాపడ్డ వైసిపి అధినేత
- జనం ఎందుకు ఓడించారంటూ ప్రశ్నల పరంపర
- ఈవిఎంలలో ఏదో జరిగిందంటూనే 40శాతం ఓట్లు వచ్చాయని ధీమా
- 11 సీట్లకే పార్టీ పరిమితం కావటాన్ని స్వీకరించలేకపోతున్న జగన్
- పార్టీలో ఉండేవారే ఉంటారు పోయేవారు పోతారంటూ నిర్వేదం !




బి. వెంకటరమణ
94407 40015

ఓటమి తర్వాత జగన్ నిర్వేదంలో కనిపిస్తున్నారు. యుద్ధంలో గెలుపోటములు సర్వసహజం..ఎంత పెద్ద మహావీరుడికైనా ఏదో ఒకరోజు ఓటమి ఎదురవుతుంది. గెలిచినప్పుడు పొంగిపోకపోయినా పర్వాలేదు గానీ...ఓటమి చెందినప్పుడు కుంగిపోకూడదు..ఇదీ యుద్ధవీరుడి మొదటి లక్షణం. రాజు కుంగుబాటుకు గురైతే..శ్రేణులు చెల్లాచెదురవుతాయి. ఓటమి అనుభవాల నుంచి తప్పులు తెలుసుకుని తిరిగి పుంజుకోవడమే వీరుడి ఉత్తమ లక్షణం.తిరిగి యుద్ధం చేసేవరకు శ్రేణులకు అండగా ఉండాలి. వారిలో నిరంతరం స్ఫూర్తి రగిలిస్తూ మరో విజయానికి సిద్ధం చేయాలి. రాజు ఎంత ధైర్యంగా ఉంటే...సైనికబలగం అంతకు రెట్టింపు బలంగా తయారవుతుంది. కానీ ఒక్క ఓటమితో ఢీలాపడిపోయిన వైసీపీ అధినేత జగన్ కు నిర్వేదం ఆవహించినట్లుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నా. చరిత్ర కనీవినీ ఎరగని విజయం...రికార్డులన్నీ తిరగరాస్తూ 151 ఎమ్మెల్యేల బలం...దేశ చరిత్రలోనే తొలిసారి 50శాతానికి పైగా ప్రజల మద్దతు...ఐదేళ్లపాటు అప్రతిహతంగా అడ్డూ, అదుపు చెప్పేవారే లేనివిధంగా సాగిన పాలన...చుట్టూ వెయ్యిమందితో కూడిన రక్షణదళం...ఐదేళ్లపాటు జగన్ అనుభవించిన ఈ రాజసం...ఒక్క ఓటుతో జనం ఆయనకు దూరం చేశారు. దుర్భేధ్యమైన రాజ కోటలోకి ప్రవేశం కోసం నెలల తరబడి ఎమ్మెల్యేలే ఎదురుచూసిన రోజుల నుంచి నేడు కనీసం పలకరించే వారే కరవయ్యారను అనడం కన్నా...ఆయనే వారిని దూర చేసుకున్నారు అనడం సబబు. తిరుగులేని మెజార్టీ చూసుకుని అన్నారో...లేక తాను అందిస్తున్న సంక్షేమపథకాలపై ఉన్న నమ్మకంతో అన్నారో తెలియదు గానీ...30 ఏళ్లపాటు తానే సీఎంనంటూ తనకు తానే ప్రకటించుకున్నారు. కానీ ఆశలన్నీ వమ్మయ్యాయి. ఒక్కసారిగా ఆకాశాన్ని తాకేంతగా ఎంత ఎత్తుకు అయితే ఎదిగారో...గత ఎన్నికల్లో అంతే స్పీడ్‌తో అథపాతాళానికి పడిపోయారు. అయితే రాజకీయాల్లో గెలుపోటములు సహజం...ఎన్నో దక్కామొక్కీలు తిని సీఎం సీటు అధిరోహించిన జగన్‌కు కూడా ఇది తెలుసు. ఓటమి కూడా ఆయనకు కొత్తేమి కాదు..కాకపోతే ఈసారి ఓటమిని మాత్రం ఆయన అంత త్వరగా జీర్ణించుకోలేకపోతున్నారు. ముఖ్యంగా జనాలకు ఇంత మంచి చేసినా ఇంత ప్రజా వ్యతిరేకత ఎందుకు వచ్చిందో అర్థంకావడం లేదు. మీ ఇంట్లో మంచి జరిగితేనే ఓట్లు వేయదండని ధైర్యంగా చెప్పాడంటే...ఆ మాటల వెనక ఎంత కాన్ఫిడెన్స్ ఉండాలి. సర్వేలన్నీ ఆయనకు వ్యతిరేకంగా వచ్చినా....ఖచ్చితంగా మళ్లీ గెలుస్తున్నామంటూ ఎన్నికల ముందు ఆయన శ్రేణులను ఎంతో ఉత్సాహపరిచాడు. కానీ ఎన్నికల రిజల్ట్స్ తర్వాత జగన్ ఒక్కసారిగా ఢీలాపడిపోయారు. ఊహించని ఫలితాలతో ఒక్కసారిగా ఖంగుతిన్నారు. నేతలకు, శ్రేణులకు ధైర్యం చెప్పి...మళ్లీ పోరాడితే విజయం మనదేనంటూ వారి స్ఫూర్తి రగిల్చాల్సిన అధినేత ఢీలాపడిపోతే...కిందిస్థాయి వాళ్ల పరిస్థితి ఏంటి..?

నాలుగు దశాబ్దాల రాజకీయ చరిత్ర, మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేయడమేకాదు..దేశంలోనే అత్యంత సీనియర్ రాజకీయ నేతగా పేరుతెచ్చుకున్న చంద్రబాబు సైతం 2019లో ఇదే రీతిలో ఓటమి పాలయ్యారు. టీడీపీ చరిత్రలోనే అంత ఘోర పరాభవం ఎప్పుడూ చూడలేదు. కానీ వెంటనే తేరుకున్న ఆయన ఓటమిని మర్చిపోయి మళ్లీ కార్యక్షేత్రంలోకి దిగారు. జగన్ అధికారం చేపట్టిన నెల, రెండునెలల్లోనే మళ్లీ ప్రజా పోరాటాలు ప్రారంభించారు. అప్పటి నుంచి ఐదేళ్లపాటు జనంలో ఉన్నారు. అధికారంలో అండతో జగన్ వేధింపులను తట్టుకుని నిలబడ్డారు. ఎన్నో అవమానాలను భరించారు. కుటుంబాన్ని అనరాని మాటలు అన్నా ఆయన కుంగిపోలేదు. చివరకు జైలుకు పంపినా ఎక్కడా తన ముఖంలో నిర్వేదం ఛాయలు కూడా కనిపించకుండా జాగ్రత్తపడ్డారు. అదే ఈరోజు చరిత్రను మళ్లీ తిరగరాసేలా చేసింది. ఎక్కడైతే అవమానింపబడ్డాడో...అక్కడే నేడు తలఎత్తుకుని నిలబడ్డాడు. దీనంతటికి కారణం....ఓటమి కుంగుబాటును దరిచేరనివ్వకపోవడం, ఐదేళ్లపాటు ఎన్నో ప్రలోభాలకు గురిచేసినా, బెదిరింపులకు పాల్పడినా తెలుగుదేశం ) కేడర్ చెక్కుచెదరకుండా ఉందంటే....అందుకు అధినేత చంద్రబాబు అండ ఉందన్న ధైర్యమే. పట్టుమని 23 మంది ఎమ్మెల్యేలే గెలిచినా....కేవలం ఐదుగురు మినహా మిగిలిన వారంతా పార్టీ వీడకుండా ఉన్నారంటే నిరంతరం వారిలో చంద్రబాబు రగిల్చిన స్ఫూర్తి కారణం. అధికారంలో ఉన్నప్పుడు జగన్ ఏ తప్పులు అయితే చేశాడో...ఇప్పుడు అవే తప్పులు రిపీట్ చేస్తున్నారు తప్ప పద్ధతి మార్చుకోలేదన్న అభిప్రాయం రాజకీయవర్గాల్లో వినిపిస్తోంది. ఎన్నికల సమయంలో ప్రత్యర్థి పార్టీల విమర్శలు ఎలా ఉన్నా....జగన్ సొంతపార్టీ నేతల నుంచే తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నారు. ఎమ్మెల్యేలను అసలు కలవరని..కనీసం అపాయింట్‌మెంట్ ఇవ్వరన్నది ఆయనపై ఉన్న ప్రధాన విమర్శ. నియోజకవర్గ అభివృద్ధి పనులు గురించి అడగాలన్నా...పర్సనల్ పనులు చెప్పుకోవాలన్నా నెలల తరబడి వేచి చూసినా ఆయన దర్శనభాగ్యం దొరకలేదన్నది చాలామంది ఎమ్మెల్యేలు చెప్పిన మాట. కనీసం పార్టీ వీడిపోతామని హెచ్చరించినా కూడా ఆయన నేరుగా కలిసి సర్దిచెప్పింది లేదు. ఇప్పుడు కూడా అంతే ఉండేవాళ్లు ఉంటారు....వెళ్లిపోయేవారిని ఆపేతే మాత్రం ఆగుతారా అంటూ అదే నిర్వేదం ప్రదర్శిస్తున్నారు. బలంగా ఉండేవాళ్లే తనతో ఉంటారని...నేను, మా అమ్మ కలిసి పార్టీని స్థాపించి ఇక్కడి వరకు వచ్చామని కావాలంటే మళ్లీ మొదటి నుంచి ప్రారంభిద్దామంటూ హితోపదేశం చేస్తున్నారు. శాసనమండలిలో కూటమికి సంఖ్యాబలం లేనందును కొందరిని లాగే ప్రయత్నాలు జరుగుతున్నాయని నేతలు జగన్‌కు వివరించగా...ఈ విధంగా బదులిచ్చారు. అసెంబ్లీలో కూటమి ప్రభుత్వాన్ని ఇరుకుపెట్టేంత సంఖ్యాబలం లేకపోవడంతో....కనీసం మండలిలోనైనా బిల్లులు అడ్డుకుని తమ బలం చూపించుకోవాలని భావిస్తున్న వైసీపీకి...ఎమ్మెల్సీలు పార్టీ మారొచ్చన్న ప్రచారంతో ఖంగుతింది. అయితే వైసీపీ నుంచి కూటమికి వైపు వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. చీరాల మున్సిపల్ ఛైర్మన్ సహా కౌన్సిలర్లు అంతా తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు.

## తెలుగు రాష్ట్రాల అభివృద్ధి - విభజనహామీలు

- నాటి వైసిపి ప్రభుత్వపు పాలన వైఫల్యాలను జనంలోకి తీసుకెళ్లిన బాబు
- ఉహించని పరిణామాల మధ్య బాబు జైలుకు వెళ్ళాల్సి వచ్చిన వెనక్కి తగ్గని తీరు
- నేతలు అరెస్టులతో వారి పాత దాపరికపు కేసులు బట్టబయలు ఖాయం
- అయినా బాబు విషయంలో రివర్సయిన వైసీపి ప్లాన్
- అనూహ్యంగా ప్రపంచ వ్యాప్త మద్దతు చంద్రబాబుకు
- శిష్యుడి రేవంత్కు లేఖరాసి మరీ ఇరు రాష్ట్రాల సమస్యల పరిష్కార దిశగా అడుగులు



ఫిజిక్స్ అరుణ్ కుమార్
9394749536

"నా నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో హుందాగా ప్రజా సమస్యలపై పోరాటం చేశా.కానీ ఏనాడు వ్యక్తిగత వ్యక్తిత్వాన్ని దిగజార్చే మాటలు మాట్లాడలేదు.ఇది గౌరవ సభలా లేదు.ప్రజల్లోకే వెళతా.మళ్ళీ ముఖ్యమంత్రి గానే అసెంబ్లీ లో అడుగుపెడతా అంటూ అప్పటికే మూడు సార్లు ముఖ్యమంత్రి గా పనిచేసిన ఏడు పదుల వయస్సు దాటిన చంద్రబాబు తీవ్ర భావోద్వేగపు కన్నీళ్లతో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ నుంచి బయటకు వచ్చారు కొన్ని నెలల క్రితం."ప్రజల మధ్య వుంటూ ఆనాటి వైసిపి ప్రభుత్వపు పాలన వైఫల్యాలను ప్రజలకు వివరిస్తుంటే ఉహించని పరిణామాల మధ్య బాబు జైలుకు వెళ్ళాల్సి వచ్చింది.అనంతరం జరిగిన 2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో బాబు "పవన్ తుఫాన్" సాయంతో బిజెపి మిత్రపక్షంగా 164 ఆంధ్ర అసెంబ్లీ స్థానాలు గెలిచి నేడు సిబియన్ 4.%ా% గా ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి గానే కాక నేటి కేంద్రంలోని వరుసగా మూడవ సారి ప్రధానమంత్రిగా నరేంద్రమోడీ కావడంలో కీలకపాత్ర పోషించారు.ఇది ఆంధ్ర ప్రజలకు శుభసూచకమని చెప్పవచ్చు.

"మూడు రంగుల జెండా పట్టి... సింగమోలే కదిలినాడు.. ఒక్కరే మన కాంగ్రెస్ సూరీడు మన రేవంతన్న..! నిగ్గదీసి అడిగే మొనగాడు మన రేవంతన్న..!"అక్షరాల గానం 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ వంటి నాయకునిపై ప్రజామోదం తో గెలిచి అనూహ్య రీతిలో ఎదిగిన రేవంత్ రెడ్డి గతంలో మంత్రిగా పనిచేయకున్నా..డైరెక్ట్ గా తెలంగాణ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి గా అధికారంలోకి వచ్చారు.2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందిన మళ్ళీ 2019లో మాల్కాజిగిరి నుంచి ఎంపీ గా గెలిచి రాహుల్ గాంధీ దృష్టిలో పడి చాలా తక్కువ కాలంలోనే కాంగ్రెస్ లోని అంతర్గత రాజకీయ వర్గపోరును అధిగమించి పిసిసి అధ్యక్షుడు గా నియమించబడి తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నెలకొల్పడంలో రేవంత్ చతురత, వ్యూహం,దూకుడైనా నాయకత్వం,సడలని పట్టుదల, నిరంతర ప్రజాజీవితంలో సంగమం, కఠిన శ్రమ మొత్తం మీద మంచికి మంచి,పంచ్ కు పంచ్ అనే తీరుతో.. ప్రజా తీర్పు తో ముఖ్యమంత్రి అయ్యారు.

తెలుగు దేశం పార్టీ నుంచి కాంగ్రెస్ లోకి వచ్చినా, రేవంత్ రెడ్డి పై చంద్రబాబు కు మరియు తెలుగు దేశం కార్యకర్తలకు మంచి అభిప్రాయం,అభిమానం వుంది.అలాగే రేవంత్ కు కూడా చంద్రబాబు నాయకత్వం పై అపారమైన గౌరవం మరియు తెలుగు దేశం కార్యకర్తలపై అపారమైన అభిమానం వుంది.2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి పోటీ చేయకుండా రేవంత్ సియం కావడంలో తెలుగుదేశం కార్యకర్తలు ఓట్ల రూపంలో పరోక్షంగా తమ మద్దతు తెలిపారనే రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.కానీ నేడు విచిత్రమైన అంశం ఏమిటంటే బాబు ఎన్ డి ఎ కూటమిలో మరియు రేవంత్ ఇండియా కూటమిలో కీలకమైన సభ్యులు కావడం వల్ల భవిష్యత్తులో తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి పరస్పర సహకారం ఏవిధంగా వుంటుందో కాలమే తేల్చాల్సివుంది . అమరావతి పునర్నిర్మాణం,పోలవరం ప్రాజెక్టు, నిరుద్యోగ నిర్మూలన, అభివృద్ధి కార్యక్రమాలు, బాబు గ్యారంటీ సంక్షేమ పథకాలు వంటి పనులతో ఆంధ్రా ప్రజలకు తన అనుభవానికి దార్శనికతను జోడించి ఆంధ్ర యువతరానికి మంచి భవిష్యత్తు అందించాల్సిన ప్రముఖ బాధ్యత చంద్రబాబు పై వుంది.ఎలాగో కేంద్రంలో మోడీ సర్కారు తో మంచి అనుబంధం ఉంది కాబట్టి ఆంధ్రకు కేంద్రం నుండి ఆర్థిక వనరులను పొందడం బాబుకు ఇప్పుడున్న పరిస్థితుల్లో పెద్ద కష్టమేమీ కాకపోవచ్చు.మరి బాబు విజన్ ఏవిధంగా ఆంధ్ర ప్రజల సమస్యల వలయం నుండి పరిష్కారం మార్గంలో పడవేస్తుందో కొంతకాలం వేచి చూద్దాం. ఇప్పుడిప్పుడే సర్దుకుంటున్న రేవంత్ ప్రభుత్వం పై తెలంగాణ ప్రజలు చాలా బాధ్యత పెట్టారు.మ్యానిఫెస్టో లోని గ్యారంటీ హామీలు ఇంకా పూర్తిగా అమలవ్వడం లేదు.రైతు రుణమాఫీ, మహిళలకు నెలకు ?2500, పింఛను పెంపుదల వంటివి ఇంకా ఆరంభం కాలేదు.ఇప్పుడు అమలవుతున్న సంక్షేమ పథకాలు కూడా అర్హులైన అందరికీ అందటం లేదు.మరి దీనిపై రేవంత్ చాలా అధ్యయనం చేసి తెలంగాణా ప్రజలకు న్యాయం చేయాల్సిన అవసరం వుంది.ముఖ్యంగా రేవంత్ గెలవడంలో కీలక పాత్ర పోషించిన నిరుద్యోగుల పట్ల ఆయన ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి.రాజకీయాలకతీతంగా నిరుద్యోగ సంఘాలతో,మేధావులతో చర్చించి గ్రూప్ -1, గ్రూప్ -2, గ్రూప్ -3,డి.యస్సీ వంటి ఉద్యోగ నియామక పరీక్షల సమస్యలను వెంటనే పరిష్కరించాలి.పోస్టుల సంఖ్యను పెంచడంతో పాటు ప్రిపరేషన్ కు తగిన సమయం ఇచ్చి నిరుద్యోగులకు అండగా రేవంత్ నిలవాలి.అవసరమైతే కొన్ని సంవత్సరాల నుండి కుటుంబాలకు దూరంగా వుంటూ ప్రభుత్వ కొలువుల కోసం అర్థాకలితో యూనివర్సిటీ మరియు జిల్లా,మండల, గ్రామీణ గ్రంథాలయాల్లో ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగులకు "ఆర్థికసాయం" అందించే దిశగా రేవంత్ ప్రభుత్వం అడుగులు వేయాలి.నీళ్లు, నిధులు, నియామకాలు నినాదాలతో ఏర్పడిన తెలంగాణ పునర్నిర్మాణంలో రేవంత్ తన బాధ్యతాయుతమైన పాలనతో సరికొత్త చరిత్రతో నవతెలంగాణను నిర్మించాలి. కేంద్రంలో ఎలా వున్న చంద్రబాబు మరియు రేవంత్ మధ్య వున్న బంధం రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలి.రాష్ట్ర విభజన జరిగి దశాబ్దం కాలం గడిచింది.మరీ విభజన చట్టంలోని హామీలు ఇంకా నెరవేరలేదు.మరి ఇద్దరు ముఖ్యమంత్రులు కలిసి రెండు రాష్ట్రాల వాటాల విషయంలో, ఉద్యోగుల విషయంలో, నీళ్ల విషయంలో,ప్రాంతాలను కలిపే విషయం తదితర అంశాలపై సమస్యల్ని న్యాయబద్ధంగా పరిష్కరించడంలో సహకరించుకుంటూనే అభివృద్ధిలో మాత్రం రెండు రాష్ట్రాలు దీటుగా పోటీపడాలి.మొత్తం మీద తెలుగు రాష్ట్రాల ప్రజలు విద్య,వైద్యపు రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలవాలి.తెలుగువారి స్ఫూర్తి ప్రపంచానికి ఎంతో నేర్పాలి.రెండు తెలుగు రాష్ట్రాల భాష,యాస, సంస్కృతి సాంప్రదాయాలను పరస్పరం గౌరవించుకుంటూనే భావోద్వేగాల మంటల్లో రాజకీయాలు చేయకుండా,ప్రజలు బాగుపడే రాజకీయాలు చేయాలి.రెండు రాష్ట్రాల ప్రజలు, ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు, ప్రభుత్వ మరియు ప్రతిపక్ష నాయకులు కలిసి పేద ప్రజల బ్రతుకు రాతల్ని మార్చాలి.అతి ముఖ్యంగా ముఖ్యమంత్రులు ఇద్దరు కలిసి ప్రపంచంలోనే మార్పులకనుగుణంగానే పరిగెడుతూ, అవసరమైన సందర్భాల్లో మాతృభాష మాధ్యమంలో బోధనను ప్రోత్సహిస్తూ, ఆంగ్లమాధ్యపు విద్యను కూడా అందిస్తూనే తెలుగు భాషను,యాసను,సంస్కృతిని, సాహిత్యాన్ని పరిరక్షించాలి.తెలుగు సినిమా యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేస్తూ ఆస్కార్ అవార్డులతో ప్రకాశిస్తున్న ఈ వేళ..ఇదే స్ఫూర్తి తెలుగు రాష్ట్రాల ప్రజల జీవితాల్లో పురోభివృద్ధికి బాటలు వేయాలని ఆశిద్దాం.

## చట్టాలతో పాటు పోలీసుల తీరు మారితేనే సత్ఫలితాలు

- వివిధ సెక్షన్లనూ, శిక్షలనూ మార్చిన కేంద్రం
- పెరుగుతున్న నేరాలకు కట్టడి పడుతుందా?
- పలు కేసుల్లో పోలీసులే నిందితులుగా మారుతుండడంపై ఆందోళన
- లంచాలు తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోతున్న ఖాకీలు
- సివిల్ వివాదాలు, సెటిల్మెంట్లలో సైతం తలదూర్చడం ఆందోళన




శ్రీకాంత్ పార్కే
9492135105

ఐపీసీ, సీఆర్పీసీ, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ స్థానంలో కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాలను రూపొందించింది. వాటి స్థానంలో భారతీయ న్యాయ సంహిత(బీఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియం ను జూలై ఒకటో తేదీ నుంచి అమలులోకి తీసుకువచ్చింది. వీటిలో వివిధ సెక్షన్లనూ, శిక్షలనూ మార్చారు. వీటి ద్వారా సత్ఫలితాలు అందాలంటే ముందుగా పోలీసుల పనితీరు మారాల్సిన అవసరమున్నదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ఈ కొత్త చట్టాలు పోలీసులకు కాస్త 'ఫ్రీ హ్యాండ్' ఇచ్చాయనే అభిప్రాయం ఉండగా.. వీటిని సద్వినియోగం చేసుకొని నేర నియంత్రణతోపాటు శాంతిభద్రతలను పరిరక్షించవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగిన తర్వాత లా అండ్ ఆర్డర్ అదుపు తప్పిందనే చర్చ జరుగుతున్నది. అంతేకాకుండా పోలీసులే నిందితులుగా మారుతుండడంపై ఆందోళన వ్యక్తమవుతున్నది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరమున్నది. గత ఆరు నెలలుగా రాష్ట్రంలో నేరాలు పెరిగాయని గణాంకాల ద్వారా స్పష్టమవుతున్నది. ఒక్క జూన్ నెలలోనే 26 హత్యలు జరగడం ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నది. వీటికి తోడు హైదరాబాద్లో థార్, చడీదార్, భవారియా గ్యాంగులు యథేచ్ఛగా దోపిడీలు, దొంగతనాలు, చైన్ స్నాచింగులు చేస్తున్నా వాటిని నిలువరించడంలో పోలీసు వ్యవస్థ విఫలమైందనే చర్చ జరుగుతున్నది. ఇంకా సైబర్ నేరాలు సైతం ఆందోళన కలిగిస్తున్నాయి. సైబర్ నేరగాళ్లు రూ. కోట్లలోనే సొమ్మును దోచుకుంటున్నారు. వీటికితోడు వైట్కాలర్ మోసాలు, రియల్ ఎస్టేట్, చీటీల మోసాలు సాధారణం అయిపోయాయి. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసులపైనే కేసులు నమోదవుతుండడం ఆందోళనకు గురి చేస్తున్నది. ఈ ఏడాది ఏసీబీ అధికారులు దాదాపు 20 మంది పోలీసులపై కేసులు నమోదు చేశారు. లంచాలు తీసుకుంటూ పలువురిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఖాకీలు మహిళలపై లైంగిక దాడి చేసిన ఘటనలు సైతం వెలుగుచూశాయి. వివిధ కారణాలతో 30 మందికి పైగా సీఐలు, ఎస్ఐలు సస్పెండ్ అయ్యారు. పలువురిని అటాచ్ చేశారు. దీనికి రెట్టింపుగా రాష్ట్రవ్యాప్తంగా కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లు, ఏఎస్ఐలపై చర్యలు తీసుకున్నట్లు తెలుస్తున్నది. అంతేకాకుండా పోలీసు వ్యవస్థలో కీలకమైన హాక్ ఐ, టీఎస్ కాప్, ఎస్ఎంఎస్ వ్యవస్థలను హ్యాకర్లు హ్యాక్ చేయడం సంచలనం సృష్టించింది. సివిల్ వివాదాలు, సెటిల్మెంట్లలో సైతం పోలీసులు తలదూర్చడం ఆందోళన కలిగిస్తున్నది.కొత్త చట్టాల్లో పోలీసులకు కొన్ని ఎక్కువ అధికారాలను ఇచ్చారు. ఎఫ్ఐఆర్ నమోదుకు ముందు ఏకంగా 14 రోజుల పాటు పోలీసు అధికారి ప్రాథమిక దర్యాప్తు చేయవచ్చు. ఇంకా వివిధ రకాల పవర్స్ వారికి ఇచ్చారు. దీనిపై అనేక విమర్శలు వస్తున్నాయి. అయితే దీనిపై డిపార్ట్ మెంట్ ఉన్నతాధికారుల పర్యవేక్షణలో పోలీసులు సమాజహితం కోసం ఇలాంటి అధికారాలను ఉపయోగిస్తే ఎంతో మేలు జరిగే అవకాశముంటుంది. దీనికి తోడు కొన్ని చట్టాల్లో మార్పులు చేసుకునే అవకాశం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు అప్పగించింది. ఈ చట్టాలను సమీక్షించి ప్రజలకు మంచి జరిగేలా మార్చుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీ వేయాలనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. దీనికంటే ముందు రాష్ట్రానికి హోం మినిస్టర్ ను నియమించాలనే అభిప్రాయం కూడా ఉంది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరమేర్పడింది. పోలీసు శాఖపై ప్రత్యేక దృష్టి సారించి ప్రక్షాళన చేయాలనే డిమాండ్ కూడా ఉన్నది. వివిధ రకాల ఆరోపణలు ఉన్న పోలీసులను తప్పించి.. వారి స్థానంలో సత్ప్రవర్తన కలిగిన అధికారులను నియమించాల్సిన అవసరమున్నది. పోలీసు శాఖలో రాజకీయ జోక్యాన్ని నివారించి, చట్టాలను పూర్తి స్థాయిలో అమలు చేసి శాంతిభద్రతలను పరిరక్షించగలిగితేనే రాష్ట్రం అభివృద్ధి దిశలో పయనించే అవకాశమున్నది.

## ఉక్రైన్ సరికొత్త ఆలోచన

దాదాపు రెండున్నర ఏళ్లుగా సాగుతున్న రష్యా, ఉక్రైన్ యుద్ధం ఆగిపోతుందనే ఆశలు లేనే లేవు. ఇది మరింత ఉధృతంగా సాగవచ్చు. ఎవరూ వెనక్కి తగ్గటం లేదు. ఉక్రైన్ కు ఆయుధాలు పశ్చిమ దేశాలు సమకూరుస్తున్నే ఉన్నాయి. యుద్ధంలో ఎవరిది పై చేయో తేలటం లేదు. అటు రష్యా కూడ చిన్ని దేశం పై ఇంత కాలం యుద్ధం చేయటం అందరిని ఆశ్యర్య పరుస్తోంది. రెండు దేశాలలో నష్టం ఇరువురికి వచ్చినా రష్యా తో పోల్చుకుంటే ఉక్రైన్ కు భారీ నష్టం కలిగింది. యుద్ధం లో మిలిటరీ సిబ్బందిని చాలా పోగొట్టుకుంది. సైనికుల నష్టం అపారంగా ఉంది. ఇప్పుడు రష్యాతో యుద్ధం చేయాలంటే సైనిక సిబ్బంది కొరతతో ఉక్రైన్ అల్లాడుతూ ఉంది. రష్యాతో రాజీ చేసుకుందామనే ఆలోచన దానికి లేదు. యుద్ధానికే మొగ్గు చూపుతోంది.. యుద్ధంలో సైనికులను ఉక్రైన్ ఎక్కువ సంఖ్యలో పోగొట్టుకోవడం తో తాజాగా ఓ వినూత్న ఆలోచన చేసింది. అదేమిటంటే వివిధ నేరాలు చేసిన నేరస్తులు ఉక్రైన్ కారాగారంలో మగ్గుతున్నారు. వారిలో కొందరిని యుద్ధానికి వాడుకోవాలని, వారికి శిక్షణ ఇచ్చి రంగం లోకి దించాలని ఖైదీలకు తెలిపింది. మీ నేరాలు కొట్టి వేస్తాం. మీరు దేశానికి కావాలి. మీరంతా విడుదలయి దేశ పరిరక్షణకు అంకిత భావంతో పని చేయాలి అనే ప్రతి పాదన తెచ్చింది. దీనికి ఖైదీ లనుంచి మంచి స్పందన వచ్చిందని భోగట్ట. అయితే నేరస్తులలో అత్యాచారం, హత్య చేసిన వాళ్ళు అనర్హులుగా ప్రకటించింది. ముందస్తుగా మూడువేలకు పైగా ఖైదీలను పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకుని వారికి శిక్షణ ఇవ్వాలనే ఆలోచన. శిక్షణలో వారికి గన్ ఎలా పట్టుకోవాలి, యుద్ధరంగంలో నైపుణ్యంగా ఎలా కదలాలి తదితర అంశలపై శిక్షణ ఇవ్వాలని తలంచింది. వీరందరిని త్వరలో యుద్ధరంగంలోకి దించవచ్చు. ఖైదీలను సైన్యంలో చేర్చాలనే బిల్లును కూడ పార్లమెంట్ లో ప్రవేశపెట్టి ఆమోదం పొందింది. వీటి తర్వాత మరో సారి దాదాపు ముప్పై వేల మందిని సైనికులుగా తీసుకోవాలని, నియామకపు ప్రక్రియ వేగవంతం చేసింది. అందు నిమిత్తం ఖైదీలకు మౌఖిక ఇంటర్వ్యూ కూడ చేపట్టింది. ఇప్పుడు ఖైదీలు మాపై కేసులు సమాసిపోతాయి దేశ రక్షణకు మేము సిద్ధమనే సాంకేతాలు ఇస్తున్నారు. అయితే వీరందరు స్వయంగా ముందుకు వచ్చారా, లేకపోతే బలవంతంగా చేర్చుకుంటున్నారా అనేది స్పష్టంగా తెలీదు. కొందరిలో ఉత్సాహం, కొందరిలో నిర్వే దం కనిపిస్తోంది. ఏది ఏమైనా ఉక్రైన్ కొత్త ఆలోచన బట్టి చుస్తే యుద్ధం కొనసాగే ధోరణి కనపడతావుంది. ఎంత శిక్షణ ఇచ్చినా వారిలో అంత శక్తి సామర్థ్యలూ ఉండవని తోస్తోంది. ఇలా దేశం కోసం ఖైదీలను ఉపయోగించుకోవడం యుద్ధ చరిత్రలోనే ప్రథమం. అన్ని దేశాలు చాలా వరకు యుద్ధం ఆగిపోవాలి అనే కోరికతోనే ఉన్నారు. ప్రస్తుత పరిస్థితులలో రష్యా, ఉక్రైన్ రాజీ ధోరణి పాటిస్తే మేలు ఇదే అందరూ కోరుకుంటున్నారు. మరి ఎవరు ముందు రాజీ పాటిస్తారో, రాజీ చేయరానికి ఏ దేశం ముందుకు వస్తుందో వేచి చూద్దాం. ఖైదీ లను యుద్దానికి పంపుతుంది అంటే ఉక్రైన్ ఏ మేరకు సైనికులను నష్టపోయిందో అర్థం చేసుకోవచ్చు. ఇది రష్యాకు కూడ కలసి వస్తుంది. దాడులు వేగవంతం చేయవచ్చు. రష్యా, ఉక్రైన్ ను ఆక్రమించుకోవాలనే తలంపు తోనే ఉంది. ఎవరిది గెలుపో కొద్ది రోజులలో తేలిపోతుంది. లేకపోతే యుద్ధం దీర్ఘకాలం కొనసాగుతుందో వేచి చూడాలి. యుద్ధం కొనసాగకూడదు అనే శాంతి ప్రేమికులు కోరుకుంటున్నారు. శాంతే కావాలని మనమందరం కోరుకుందాం.

కనుమ ఎల్లారెడ్డి, 9391523027

## పార్లమెంట్ సమావేశాలలో రాకెట్లా రాహుల్!

ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశాలు దేశంలోని రాజకీయ వ్యవస్థలో%ా% సామాన్య ప్రజల్లో ఎంతో ఆసక్తిని రేపాయంటే అతిశయోక్తి కాదు. లోక్సభలో రాహుల్ గాంధీ%ా% రాజ్యసభలో మల్లిఖార్జున ఖర్గే మాట్లాడిన మాటలు రాకెట్లా ఉన్నాయని చెప్పకతప్పదు. కాంగ్రెస్ ఎంపీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లోక్సభలో ప్రధాని నరేంద్ర మోదీపై, బీజేపీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా లోక్సభ స్పీకర్ ఓం బిర్లాతో రాహుల్ గాంధీ తీవ్ర వాగ్వాదానికి దిగారు. రాహుల్ గాంధీ రాజ్యాంగం ప్రతిని చేతిలో పెట్టుకుని ప్రసంగాన్ని ప్రారంభించడం వినూత్న ఎత్తుగడగా చెప్పవచ్చు. అయితే ప్రసంగం మధ్యలో శివుని బొమ్మను చూపిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలపై సభలో దుమారం రేగింది. బీజేపీ ఎంపీలు రాహుల్ గాంధీ వ్యాఖ్యలను వ్యతిరేకించారు. ప్రధాని నరేంద్ర మోదీ కూడా రాహుల్ గాంధీ వ్యాఖ్యలను తప్పుబట్టారు. హిందూ సమాజం మొత్తం హింసావాదులన్నట్టుగా మాట్లాడటం తగదన్నారు. మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న అగ్నివీర్ పథకంపై కూడా రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. అగ్నివీర్ సైనికులు 'యూజ్ అండ్ త్రో' కూలీలుగా మారారని అన్నారు. రాహుల్ గాంధీ తన ప్రసంగం సందర్భంగా శివుని చిత్రాన్ని చూపిస్తూ... మోదీజీ ఒక రోజు తన ప్రసంగంలో భారత్ ఎవరిపైనా దాడి చేయదని, దానికి కారణం ఉందని, భారత్ అహింసను అనుసరిస్తుందని, అది ఎవరికీ భయపడదని చెప్పారని గుర్తు చేశారు. మన మహా పురుషులు గొప్ప సందేశాన్ని ఇచ్చారు. భయపడొద్దు, ఎవరినీ భయపెట్టొద్దన్నారు. శివుడు ఓ చేతిలో అభయహస్తాన్ని చూపిస్తూ త్రిశూలాన్నే పక్కనపెట్టేశారు. కానీ హిందువులమని చెప్పుకునేవారు మాత్రం 24 గంటలూ హింస, ద్వేషం అంటున్నారు. మీరు అసలు హిందువులే కాదు, సత్యాన్ని సమర్థించాలని హిందూమతంలో స్పష్టంగా రాసి ఉందని రాహుల్ చెప్పుకొచ్చారు. ఇక రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై అధికార పక్షం సభ్యులు తీవ్ర అభ్యంతరం చెప్పారు. దీనిపై ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ..ఈ అంశం చాలా తీవ్రమైనది, మొత్తం హిందూ సమాజాన్ని హింసాత్మకం అని పేర్కొనడం తీవ్రమైన విషయమని చెప్పారు. అటు తర్వాత రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. నరేంద్ర మోదీజీ అంటే సంపూర్ణ హిందూ సమాజం కాదు.. బీజేపీ అంటే సంపూర్ణ హిందూ సమాజం కాదు.. ఆర్ఎస్ఎస్ అంటే పూర్తి హిందూ సమాజం కాదని వివరణ ఇచ్చారు. మందుపాతర పేలి ఒక అగ్నివీరుడు అమరుడయ్యారు. తాను ఆయన్ను అమరవీరుడని అంటున్నాను. కానీ, కేంద్ర ప్రభుత్వం, నరేంద్ర మోదీ ఆయన్ను అమరవీరుడు అని పిలవరు. వారు ఆయన్ను అగ్నివీర్ అని పిలుస్తారు. ఆయనకు పెన్షన్ రాదు. ఆ ఇంటికి పరిహారం అందదని రాహుల్ చెప్పడం ఆ పథకం వైఫల్యాలను నొక్కి చెప్పినట్టయింది. ఓ సాధారణ సైనికుడు పెన్షన్ పొందుతారు. కానీ అగ్నివీర్ను సైనికుడని పిలవరు. అగ్నివీరులను కూలీల్లా వాడుకుని వదిలేస్తున్నారు. మీరు వారికి ఆరు నెలలు శిక్షణ ఇస్తున్నారు. కానీ, వారు ఐదేళ్ళు శిక్షణ పొందిన చైనా సైనికుడి ముందు నిలబడాల్సి వస్తోందని రాహుల్ చెప్పారు. బీజేపీ సైనికులు, ఇతరులకు మధ్య వివాదం సృష్టించిందని%ా% ఒకరు పెన్షన్ పొందుతారు, అమరవీరుడి హోదా పొందుతారు. కానీ మరొకరు పెన్షనూ పొందరు, అమరవీరుడి హోదానూ పొందరు. కానీ మిమ్మల్ని మీరు దేశభక్తులని పిలుచుకుంటారు. కానీ ఇది ఏ రకమైన దేశభక్తి? గట్టిగా నిలదీశారు. అగ్నివీర్ సైనిక పథకం కాదు, అది ప్రధాని కార్యాలయ పథకం. ఈ పథకం ప్రధాని మానసపుత్రిక అని సైన్యమంతటికీ తెలుసు అని రాహుల్ ఘాటుగా విమర్శించారు. రాహుల్ గాంధీ ప్రసంగం మధ్యే రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ జోక్యం చేసుకుంటూ తప్పుడు ప్రచారం చేస్తూ సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేయొద్దు. యుద్ధంలో లేదా సరిహద్దు భద్రత చూస్తున్న సమయంలో ఎవరైనా అగ్నివీరులు మరణిస్తే, వారి కుటుంబానికి కోటి రూపాయల సహాయం అందచేస్తామన్నారు. ఇక నీట్ పరీక్ష ధనికులకు సంబంధించినదని%ా% చాలా మంది అభ్యర్థులతో మాట్లాడానని%ా% ధనవంతులకు ఉపయోగపడే విధంగా పరీక్షల సరళి ఉంటోందని చెప్పారు. నీట్పై ఒకరోజు చర్చ జరగాలని మేము కోరుతున్నామని%ా% ఇది చాలా ముఖ్యమైన విషయం. రెండు కోట్ల మంది యువత నష్టపోయారు. గత ఏడేళ్లలో 70 సార్లు పేపర్లు లీక్ అయ్యాయి. దీనిపై ఒక రోజు చర్చ జరగాలని మేం కోరుతున్నామన్నారు. రైతు ఉద్యమ అంశాన్ని కూడా లేవనెత్తిన రాహుల్ గాంధీ%ా% రైతులను తీవ్రవాదులు అనేంత దురహంకారంతో ప్రభుత్వం వ్యవహరిస్తోందని, రైతు ఉద్యమంలో అమరులైన వారికి నివాళులు అర్పించేందుకు ఒక నిమిషం మౌనం పాటించాలని అనుకున్నామని, అయితే మీరు వారిని తీవ్రవాదులని చెప్పి నిరాకరించారన్నారు. వారికి కనీస మద్దతు ధరపై చట్టపరమైన హామీని ఇవ్వలేకపోయారని విమర్శించారు. తరువాత మణిపుర్ హింసపై మాట్లాడిన రాహుల్ గాంధీ, మణిపుర్ ఈ దేశంలో భాగం కాదన్నట్లుగా ప్రధాని, హోంమంత్రి వ్యవహరిస్తున్నారని, అక్కడి హింసపై ఒక్క మాట కూడా మాట్లాడటం లేదని, బీజేపీ రాజకీయాలు, విధానాలు మణిపుర్ను తగులబెట్టాయని.. అంతర్యుద్ధం అంచుకు నెట్టాయని విమర్శించారు. ఇన్నీ అంశాలను సభలో లేవనెత్తి ప్రభుత్వానికి ముచ్చెమటలు పట్టించడం చూస్తుంటే చాలా రోజుల తర్వాత పార్లమెంట్ సభలు%ా%ఉద్వేగభరితంగా సాగుతున్నాయి. ఇక టీ 20 వరల్డ్ కప్ మ్యాచ్ కంటే ఎంతో ఆసక్తికరంగా జరిగాయంటే అందరూ అంగీకరించాల్సిన విషయమే కదా.

మన్నారం నాగరాజు
95508 44433

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## ఫ్లాట్గా ముగిసిన సూచీలు

### సెన్సెక్స్ 53 పాయింట్లు నష్టం.. నిఫ్టీ 21 పాయింట్లు లాభం

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్గా ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో నష్టాల్లో ప్రారంభమైన సూచీలు..

ఆఖర్లో కొనుగోళ్ల మద్దతుతో కాస్త గట్టెక్కాయి. ముఖ్యంగా హెచ్డీఎఫ్సీ బ్యాంక్ షేర్లలో అమ్మకాలు సూచీలను పడేయగా.. జియో బీపీ వార్తల నేపథ్యంలో రిలయన్స్ ఇండస్ట్రీస్లో కొనుగోళ్లు సూచీలను కొంతవరకు నిలబెట్టాయి. సెన్సెక్స్ ఉదయం 79,778.98 వద్ద ఆరంభంలోనే నష్టాలతో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 79,478.96 వద్ద కనిష్ఠాన్ని తాకింది. ఆఖర్లో కోలుకుని చివరికి 53.07 పాయింట్ల లాభంతో 79,996.60 వద్ద ముగిసింది. నిఫ్టీ 21.70 పాయింట్ల లాభంతో 24,323.85 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.48గా ఉంది. సెన్సెక్స్ ప్యాక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రిలయన్స్, ఎన్టీపీసీ, హిందుస్థాన్ యూనిలీవర్, ఎల్అండ్టీ షేర్లు లాభపడగా.. హెచ్డీఎఫ్సీ బ్యాంక్, టైటాన్, టాటా స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 87.30 డాలర్లు, బంగారం ఔన్సు 2371 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి.



### "జీవిత బీమా కంపెనీలలో ఉత్తమమైనది గా హెచ్డీఎఫ్సీ లైఫ్



ముంబై : దేశంలో ప్రముఖ జీవిత బీమా సంస్థ హెచ్డీఎఫ్సీ లైఫ్ (గ్రేట్ ప్లేస్ టు వర్క్ ద్వారా 2024లో 'వర్క్ టు వర్క్ టు ఇండియాస్ బెస్ట్ కంపెనీలలో' ఒకటిగా గుర్తింపు పొందింది. కంపెనీ మొత్తంగా 11వ స్థానాన్ని సాధించడంతో పాటు జీవిత బీమా విభాగంలో 'పరిశ్రమలో ఉత్తమమైనది'గా గౌరవించబడింది. ఇది గ్రహీతలలో కూడా జాబితా చేయబడింది, ఇది వరుస గుర్తింపును సూచిస్తుంది. భారతదేశపు మొట్టమొదటి ప్రైవేట్ లైఫ్ ఇన్సూరెన్స్ ఒకటైనహెచ్డీఎఫ్సీ లైఫ్ 32,000 మంది ఉద్యోగులను కలిగి ఉంది మరియు ఎక్సలెన్స్, పీపుల్ ఎంగేజ్మెంట్, ఇంటిగ్రిటీ, కస్టమర్ సెంట్రిసిటీ & కొలాబరేషన్ విలువలపై స్థాపించబడిన బలమైన సంస్థాగత సంస్కృతిని సమర్థిస్తుంది.మిస్టర్ విభాష్ నాయక్, చీఫ్ హ్యూమన్ రిసోర్స్ ఆఫీసర్, హెచ్డీఎఫ్సీ లైఫ్ మాట్లాడుతూ, "మేము 2024లో 'పని చేయడానికి భారతదేశపు అత్యుత్తమ కంపెనీలలో ఒకటి'గా మరియు 'జీవిత బీమా కోసం పరిశ్రమలో ఉత్తమమైనది'గా గుర్తించబడడం మాకు గౌరవంగా ఉంది. మా బృందం అంకితభావం మరియు నిబద్ధత మా విజయాన్ని కొనసాగించింది చేస్తుంది మరియు మేము వారి ఎదుగుదల మరియు శ్రేయస్సు కోసం అంకితభావంతో ఉన్నాము. భారతీయులందరికీ ఆర్థిక భద్రత కోసం మేము కృషి చేస్తున్నందున, 2047 నాటికి 'అందరికీ బీమా' అనే మా లక్ష్యంపై మేము దృష్టి సారించాము" అని అన్నారు.

## యాదాద్రి భువనగిరిలో ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ కొత్త శాఖ

హైదరాబాద్: దేశీయంగా అత్యంత విశ్వసనీయ ప్రైవేట్ బీమా సంస్థల్లో ఒకటైన ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ తమ వినియోగదారులకు బీమా సేవలను అందుబాటులోకి తేవడంపై మరింతగా దృష్టి పెట్టడాన్ని కొనసాగిస్తోంది. ఇందులో భాగంగా తెలంగాణ హైదరాబాద్లోని యాదాద్రి భువనగిరి జిల్లాలో కొత్త శాఖ కార్యాలయాన్ని ప్రారంభించింది. హైదరాబాద్లో కొత్త శాఖ కార్యాలయాన్ని ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ రీజనల్ డైరెక్టర్ (హైదరాబాద్ రీజియన్) అభిషేక్ మజుందార్ ప్రారంభించారు. ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ రీజనల్ మేనేజర్ (రిటైల్ ఏజెన్సీ) పి. వంశీధర్ రెడ్డిబీ ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ డిప్యూటీ రీజనల్ మేనేజర్ (హైదరాబాద్ మెట్రో) పి. శ్యామ్ సుందర్ రాజుబీ ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ రీజనల్ మేనేజర్ (ఐఏ ఛానెల్) వినీత్ శుక్లాబీ ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ రీజనల్ హెచ్ఆర్ ఎస్ ఫ్రెడ్లిన్తో పాటు ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రెసిడెంట్ & చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్ శ్రీ ఎం. ఆనంద్ మాట్లాడుతూ "మారుతున్న వినియోగదారుల



అవసరాలకు అనుగుణంగా భౌతిక శాఖల ఏర్పాటుతో బీమా ఉత్పత్తులు, సేవలను సులభతరంగా అందుబాటులో ఉంచేందుకు వీలవుతుంది. కస్టమర్లతో సంబంధాలను ఏర్పర్చుకోవడానికే కాకుండా సమగ్రమైన ఆర్థిక ప్రణాళికను రూపొందించుకునే సంస్కృతిని పెంపొందించడానికి కూడా ఇది దోహదపడుతుంది. కస్టమర్ల బీమా సంబంధ సమస్యలను పరిష్కరించేందుకు, సంక్లిష్టమైన ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడంలో వారికి సహాయకరంగా ఉండేందుకు, స్థానికులకు ప్రయోజనకరంగా ఉండేలా ఎస్బీఐ లైఫ్ హైదరాబాద్లో తమ కొత్త శాఖను ప్రారంభించింది. ప్రొటెక్షన్ ఉత్పత్తుల అవసరం, ప్రాధాన్యతను మరింత మంది వినియోగదారులు గుర్తిస్తున్న నేపథ్యంలో వారి అవసరాలను తీర్చే విధంగా బీమా సంస్థలు వారికి అందుబాటులో ఉండటం కీలకంగా మారుతోంది. ఈ విస్తరణ ద్వారా, వినియోగదారుల బీమా అవసరాలకు అనుగుణంగా వివిధ బీమా సొల్యూషన్స్ను అందిస్తూ, విస్తృత సంఖ్యలో వినియోగదారులకు చేరువ కావాలనేది మా లక్ష్యం. జిల్లాలో మా కార్యకలాపాలను విస్తరించడమనేది, తమ ఆర్థిక పునాదులను పటిష్టపర్చుకోవడంలో, తమకు ప్రియమైన వారి భవిష్యత్తుకు భద్రత చేకూర్చడంలో స్థానికులకు సహాయపడేందుకు తోడ్పడగలదు. అదే సమయంలో వారు తమ ఆకాంక్షలను నెరవేర్చుకోవడంలో వారికి సాధికారత కల్పించేందుకు కూడా సహాయపడగలదు. ఈ చర్యలన్నీ మా కస్టమర్లతో సంబంధాలను పటిష్టపర్చుకునేందుకు, '2047 నాటికి అందరికీ బీమా' అనే ఐఆర్డీఏఐ లక్ష్య సాధనకు తోడ్పడగలవని విశ్వసిస్తున్నాం" అన్నారు.

## జీ తెలుగులో జానకి రామయ్యగారి ఇంట అమ్మాయిగారు పుట్టినరోజు వేడుక'

హైదరాబాద్ : అశేష ప్రేక్షకాదరణతో విజయవంతంగా కొనసాగుతున్న సీరియల్స్, ప్రత్యేక కార్యక్రమాలతో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న ఛానల్ జీ తెలుగు. రెట్టింపు వినోదాన్ని ఎప్పటికప్పుడు ప్రత్యేక కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లే జీ తెలుగు తాజాగా బాపట్ల వేదికగా అభిమానులకు అద్భుత అవకాశాన్ని అందించింది. మీ అభిమాన జీ తెలుగు సీరియల్స్ అమ్మాయిగారు, జానకిరామయ్యగారి మనవరాలు నటీనటులు తమ అభిమానులను నేరుగా కలిసేందుకు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించింది. అభిమాన ప్రేక్షకుల మధ్య బాపట్ల శాసన సభ సభ్యుడు నరేంద్రవర్మ ముఖ్యఅతిథిగా కోలాహలంగా జరిగిన కార్యక్రమం 'జానకి రామయ్యగారి ఇంట అమ్మాయిగారు పుట్టినరోజు వేడుక' ఈ ఆదివారం, జులై 7న రాత్రి 7 గంటలకు మీ జీ తెలుగులో.. తప్పక చూడండి! . రెండు సీరియల్స్ నుంచి హాజరైన




నటీనటుల అదిరిపోయే ఎంట్రీతో ఆరంభమైన కార్యక్రమం కోలాహలంగా సాగింది. రూప(నిషా రవికృష్ణన్) పుట్టినరోజు వేడుక జరిపేందుకు ఆమె తండ్రి సూర్యప్రతాప్(అనిల్), భర్త రాజు (యశ్వంత్) మధ్య జరిగిన సరదా సంభాషణ అందరినీ ఆకట్టుకుంది. వారిద్దరికీ అంకితం చేస్తూ రూప పాడిన పాట కంటతడి పెట్టించింది. ఇక, ఎవర్గ్రీన్ సరిగమప గాయనీగాయకుల ప్రత్యేక ప్రదర్శన వీక్షకుల హృదయాలను హత్తుకుంది. జీ తెలుగు తారలు, అభిమానులతో సంగ్రామంలా సాగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాపట్ల శాసనసభ సభ్యులు నరేంద్రవర్మ హాజరై అందరిలో మరింత ఉత్సాహం నింపారు. ఈ వేదికపై ఓ వికలాంగురాలిని సన్మానించి సమాజ స్ఫూర్తి, మద్దతును తెలియజేశారు. డ్రామా జూనియర్స్ పిల్లలు ప్రముఖ నటులు చిరంజీవి, బాలకృష్ణ మేనరిజంతో చేసిన అల్లరి అందరినీ కడుపుబ్బా నవ్వించింది. ఘనంగా జరిగిన జానకి రామయ్యగారి ఇంట అమ్మాయిగారు పుట్టినరోజు వేడుక ప్రత్యేక కార్యక్రమం, ఈ ఆదివారం రాత్రి 7 గంటలకు మీ జీ తెలుగులో.. తప్పక చూడండి!

### కడప దాల్మియా సిమెంట్ ప్లాంట్లో అదనంగా 1.0 మెట్రిక్ టన్నుల వాణిజ్య ఉత్పత్తి



కడప : ప్రముఖ భారతీయ సిమెంట్ కంపెనీ దాల్మియా భారత్ లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్లోని కడపలో ఉన్న ప్రస్తుత సిమెంట్ తయారీ యూనిట్లో అదనంగా 1.0 మెట్రిక్ టన్నుల వాణిజ్య ఉత్పత్తిని ప్రారంభించినట్లు వెల్లడించింది. కడప యూనిట్లోని ఇంటిగ్రేటెడ్ సిమెంట్ తయారీ యూనిట్ ఇప్పటికే 2.6 మెట్రిక్ టన్నులసామర్థ్యాన్ని కలిగి ఉంది. ఈ విస్తరణ సంస్థ యొక్క మొత్తం స్థాపిత సామర్థ్యాన్ని దాని అనుబంధ సంస్థలతో సహా 46.6 మెట్రిక్ టన్నులకి తీసుకువస్తుంది. రూ. 207 కోట్లు పెట్టుబడితో చేసిన ఈ వ్యూహాత్మక విస్తరణ, దక్షిణ భారత దేశంలో పెరుగుతున్న సిమెంట్ డిమాండ్ను తీర్చడం తో పాటుగా దక్షిణాదిలో దాల్మియా భారత్ మార్కెట్ కార్యకలాపాలను పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. 2031 నాటికి దాని మొత్తం వ్యవస్థాపక సామర్థ్యాన్ని 110-130 మెట్రిక్ టన్నులకి పెంచాలనే సంస్థ యొక్క దీర్ఘకాలిక వృద్ధి కి అనుగుణంగా ఈ విస్తరణ జరిగింది.దాల్మియా భారత్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ & సీఈఓ పునీత్ దాల్మియా మాట్లాడుతూ, "తమిళనాడులో మా ఇటీవలి విస్తరణతో పాటు కడపలో అదనపు సామర్థ్య జోడింపు దక్షిణ భారత దేశంలో పెరుగుతున్న మౌలిక సదుపాయాల అవసరాలకు మద్దతు ఇవ్వాలనే మా నిబద్ధతను వెల్లడిస్తుంది. దక్షిణాది రాష్ట్రాలలో మేము గణనీయమైన వృద్ధి అవకాశాలను చూస్తున్నాము " అని అన్నారు.

## 'బెస్పోక్ ఏఐ డేస్' ఆఫర్లను ఆవిష్కరించిన శామ్సంగ్

గురుగ్రామ్ : భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శామ్హోహోసంగ్ తన బెస్పోక్ ఏఐ-ఆధారిత డిజిటల్ ఉపకరణాల శ్రేణిపై అద్భుతమైన ప్రమోషన్లను ప్రకటించింది. ఈ ఆఫర్లతో, శామ్సంగ్ని ఏఐ డెమోక్రటైజ్ చేయడం మరియు దాని డిజిటల్ ఉపకరణాలను వినియోగదారులకు మరింత అందుబాటులో ఉంచడం లక్ష్యంగా పెట్టుకుంది. శామ్హోహోసంగ్ యొక్క కొత్త శ్రేణి బెస్పోక్ ఉపకరణాలు, టాస్క్ను క్రమబద్ధీకరించడానికి ఏఐని సజావుగా ఏకీకృతం చేయడం ద్వారా స్మార్ట్ లివింగ్ను ప్రారంభిస్తాయి, వినియోగదారులు జీవితంలో మరింత అర్థవంతమైన సాధనల కోసం సమయాన్ని తిరిగి పొందేందుకు వీలు కల్పిస్తాయి, "తక్కువ చేయండి, మరింత జీవించండి" అనే సిద్ధాంతంతో సంపూర్ణంగా సరిపోతాయి. జూలై 5 నుండి, వినియోగదారులు తదుపరి పది రోజుల పాటు ఏఐ ఆధారిత జీవన ప్రయోజనాల కొరకు ప్రత్యేక డీల్ల ప్రయోజనాన్ని పొందవచ్చు. ఈ బెస్పోక్ ఏఐ-ఆధారిత ఉపకరణాల సహాయంతో, కస్టమర్లు సెట్టింగ్లను అనుకూలీకరించవచ్చు, అన్ని వయసుల వారికి వినియోగదారు-స్నేహపూర్వక నియంత్రణలను ఆస్వాదించవచ్చు మరియు మరియు గరిష్ట పనితీరును నిర్ధారించడానికి సకాలంలో విశ్లేషణలను అందుకోవచ్చు. "శామ్హోహోసంగ్ బెస్పోక్ ఏఐతో, ప్రీమియం గ్లోబల్ టెక్నాలజీని భారతీయ వినియోగదారులకు అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ గృహోపకరణాల యొక్క అధునాతన సాంకేతికత, శక్తి సామర్థ్యం, సౌలభ్యం, అనుకూలీకరణ ఎంపికలు మరియు నియంత్రణ సామర్థ్యం నుండి కస్టమర్లందరూ ప్రయోజనం పొందవచ్చు. బెస్పోక్ఏఐ




డేస్' ఆఫర్ల ద్వారా, గృహోపకరణాల ప్రీమియం విభాగానికి అప్గ్రేడ్ చేయాలనుకునే కస్టమర్లకు ఆకర్షణీయమైన క్యాష్బ్యాక్లు మరియు జీరో డౌన్ పేమెంట్ అందించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. ఈ పరిమిత-కాల ఆఫర్ ఏఐని మరింత అందుబాటులోకి తెచ్చి, మా కస్టమర్లు "దు లెస్ అండ్ లివ్ మోర్"కు వీలు కల్పిస్తుంది, అని మిస్టర్ సౌరభ్ బైశాఖియా, డిజిటల్ ఉపకరణాల సీనియర్ డైరెక్టర్, శామ్హోహోసంగ్ ఇండియా అన్నారు. ఆధునిక భారతీయ గృహాలకు స్మార్ట్ హోమ్లను రూపొందించడానికి వీలు కల్పిస్తూ, శామ్హోహోసంగ్ యొక్క బెస్పోక్ ఏఐ- పవర్డ్ డిజిటల్ ఉపకరణాల శ్రేణిపై అద్భుతమైన ఆఫర్లు జూలై 5 నుండి జూలై 14, 2024 వరకు అందుబాటులో ఉంటాయి.

### డ్యూయల్ సోనీ సెన్సార్లతో రియల్ 13 ప్రో సిరీస్




న్యూ డిల్లీ ఃభారత యువతకు రియల్ మీ అనేది విశ్వసనీయమైన స్మార్ట్ఫోన్ బ్రాండ్. అది దాని లాంచ్ ని ఏ ఐ నైపునయవంతమైన కెమెరా తో రియల్ మీ 13 ప్రో సిరీస్ తో భారత దేశంలో జులై లో లాంచ్ చేసింది. 2024 లో రెండవ సిరీస్ ని లాంచ్ చేసిన తరువాత రియల్ మీ 13 ప్రో సిరీస్ మొదటి ఏ ఐ నైపుణ్యవంతమైన కెమెరా ఫోన్ ని ఒక నమ్మకాన్ని ఇచ్చింది. ఇది డి ఎస్ ఎల్ ఆర్ స్థాయి ఫీచర్స్ ను కలిగి ఉంది. ఈ చిత్రీకరణ యొక్క శక్తి కేంద్రంగా డ్యూయల్ సోనీ సెన్సార్లు మొబైల్ ఫోటోగ్రఫీ ని కొత్త ఎత్తుకు తీసుకొని వెళ్ళాయి. ఈ సంచలనాత్మక పరికరం సోనీ మరియు రియల్మీల మధ్య కొత్త సహకారం ఫలితంగా రియల్మీ 13 ప్రో సిరీస్కి అత్యాధునిక సెన్సార్ టెక్నాలజీని తీసుకువస్తోంది. ఈ ముఖ్యమైన కెమెరా సోనీ ఎల్ వి టి-701 ని ఫీచర్ చేస్తూ ఈ సెన్సార్ కి గ్లోబల్ డీబట్ గా నిలిచింది. ఇది ఒక 50మెగా పిక్సెల్స్ 1/1.56" సెన్సార్. ఇది 24ఎంఎం సమానమైన ఫోకల్ లెన్త్ తో వస్తుంది. దీనికి ఎఫ్ /1.88 కన్నం, మరియు ఓ ఐ ఎస్ ఉంటాయి. ఇది అధిక డైనమిక్ రేంజ్ డేలైట్ ఫోటోలు మరియు స్పష్టమైన, ప్రకాశవంతమైన రాత్రి సమయ షాట్లను క్యాప్చర్ చేయగల సామర్థ్యం.దీనితో పాటు సోనీ ఎల్ వి టి- 600 తో ఇంకొక 50 మెగా పిక్సెల్స్ సెన్సార్ 1/1.95" పరిమాణం తో మరియు 73 ఎంఎం సమానమైన ఫోకల్ లెంత్ తో వస్తుంది. ఇది టెలిఫోటో సమర్థ్యాలను మెరుగుపరచడానికి తయారు చేయబడినది. ఈ డ్యూయల్ కెమెరాలు 3 రెట్ల ఆప్టికల్ జూమ్ ను , 6 రెట్ల లోపల సెన్సార్ ఉన్న జూమ్ ని అందిస్తాయి మరియు అవి 120x డిజిటల్ సూపర్ జూమ్ ను కలిగి ఉంటాయి.

## బాదంపప్పు తో ప్రపంచ చర్మ ఆరోగ్య దినోత్సవం



చర్మ ఆరోగ్యాన్ని మంచిగా కాపాడుకోవడానికి బాహ్య సంరక్షణ కంటే ఎక్కువ కష్ట పడాల్సి ఉంటుందిబీ అది లోపల నుండి పోషణ కోరుకుంటుంది. మనం తీసుకునే ఆహారం మన చర్మం మరియు మొత్తం ఆరోగ్యంపై నేరుగా ప్రభావం చూపుతుంది. అందువల్ల, బాదం వంటి పోషకమైన ఆహారాలను చేర్చడం ద్వారా స్వచ్ఛమైన మరియు సమతుల్య ఆహారాన్ని నిర్వహించడం చాలా ముఖ్యం. 15 ముఖ్యమైన పోషకాలను సమృద్ధిగా కలిగిన బాదం మన చర్మానికి ఎంతో మేలు చేస్తుంది. మన దినచర్యలో కొన్ని బాదంపప్పులను చేర్చుకోవడం వల్ల గణనీయమైన ప్రయోజనాలను పొందవచ్చు. ప్రపంచ చర్మ ఆరోగ్య దినోత్సవం, ఏటా జూలై 8న జరుపుకుంటారు, బాహ్య చర్మ సంరక్షణకు ఆవల, చర్మ ఆరోగ్యాన్ని అంతర్గతంగా పెంపొందించడంపై దృష్టి సారిద్దాం.చర్మం ముడతలను తగ్గించడంలో బాదంపప్పు గణనీయంగా తోడ్పడుతుంది. ఆరోగ్యకరమైన కొవ్వులు మరియు విటమిన్ ఈ (ఆల్ఫా-టోకోఫెరోల్) సమృద్ధిగా ఉన్న బాదం, చర్మ ఆరోగ్యానికి మేలు చేసే యాంటీ ఏజింగ్ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. బాదంపప్పులను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల యువిబి కాంతి ని తట్టుకునే శక్తి పెరుగుతుంది. బాదంపప్పులు వాటి చర్మ ప్రయోజనాల కోసం ఆయుర్వేదం, సిద్ధ మరియు యునానితో సహా వివిధ సాంప్రదాయ ఔషధ గ్రంథాలలో గుర్తించబడ్డాయి. స్కిన్ ఎక్స్పర్ట్ మరియు కాస్మోటాలజిస్ట్ గీతికా మిట్టల్ గుప్తా మాట్లాడుతూ, "ప్రపంచ చర్మ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా, మన శరీరం యొక్క ప్రాథమిక రక్షణగా చర్మం యొక్క కీలక పాత్రను గుర్తిద్దాం. తగినంత నిద్ర, బాగా తినడం, సన్స్క్రీన్ ఉపయోగించడం మరియు చురుకుగా ఉండటం వంటి సాధారణ అలవాట్లు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఆరోగ్యకరమైన చర్మాన్ని నిర్వహించడానికి ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు మరియు విటమిన్లు సమృద్ధిగా ఉండే సమతుల్య ఆహారాన్ని ఎంచుకోవడం చాలా అవసరం. బాదంపప్పులను మీ రోజువారీ ఆహారంలో చేర్చుకోండి, వాటి రోజువారీ వినియోగం యువిబి కాంతికి చర్మం యొక్క ప్రతిఘటనకు మద్దతు ఇస్తుంది .బాలీవుడ్ నటి సోహా అలీ ఖాన్ మాట్లాడుతూ, "నటిగా, మంచి చర్మ ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడం నాకు చాలా ముఖ్యం. నేను ఎక్కడికి వెళ్లినా బాదం పప్పుల పెట్టెను తీసుకువెళ్తాను. బాదం , చర్మం మరియు మొత్తం ఆరోగ్యం రెండింటినీ నేరుగా ప్రభావితం చేస్తుంది" అని అన్నారు.

### 40,000 ఫోక్స్ వేగన్ వాహనాలను
## విక్రయించిన పిపిఎస్ మోటర్స్



హైదరాబాద్ : దేశంలోని అతిపెద్ద స్ప్రెడ్ ఆటోమొబైల్ సంస్థలలో ఒకటైన, అతి పెద్ద ఆటోమొబైల్ గ్రూప్లో భాగమైన పిపిఎస్ మోటర్స్, 40,000 ఫోక్స్వేగన్ వాహనాలను విక్రయించటం ద్వారా ఒక చారిత్రాత్మక మైలురాయిని చేరుకుందని, తద్వారా ఈ రికార్డ్ నమోదు చేసిన భారతదేశపు మొట్టమొదటి బహుళ-రాష్ట్ర డీలర్గా అవతరించినట్లు వెల్లడించింది. భారతదేశంలో ఫోక్స్వేగన్ కోసం అతిపెద్ద టచ్పాయింట్ల నెట్వర్క్ను పిపిఎస్ మోటర్స్ కలిగి ఉంది, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, పశ్చిమ బెంగాల్ & అస్సాం వంటి ఐదు రాష్ట్రాల్లో 33 టచ్పాయింట్లు విస్తరించి ఉన్నాయి. ఈ సందర్భంగా పిపిఎస్ మోటర్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ రాజీవ్ సంఘ్వి మాట్లాడుతూ, "ఒకటిన్నర దశాబ్దాలకు పైగా ఫోక్స్వేగన్తో మా భాగస్వామ్యం ప్రయాణం ఫలవంతమైన కావడం మాకు ఆనందంగా ఉంది. మా కస్టమర్లు చూపిన నమ్మకం మరియు అందించిన మద్దతు కారణంగానే పిపిఎస్ మోటర్స్ 40,000 కార్ల విక్రయాల మైలురాయిని చేరుకోగలిగింది. అందుకు మేము వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. భారతదేశంలో విక్రయించబడుతున్న ప్రతి 10వ ఫోక్స్వేగన్ పిపిఎస్ మోటర్స్ ద్వారా విక్రయించబడుతుండటంతో పాటుగా ఫోక్స్వేగన్ యొక్క అతిపెద్ద భాగస్వామి అయినందుకు మేము గర్విస్తున్నాము" అని అన్నారు.

## దేశపు రహదారుల కోసం క్రాస్ ఓవర్స్ వాహనాలు

భారతదేశపు రద్దీగా ఉండే పట్టణ దృశ్యాలు మరియు విభిన్నమైన రహదారి పరిస్థితులు రోజూవారీ రద్దీ నుండి తేలికగా ప్రయాణించే వాహనాలను డిమాండ్ చేస్తున్నాయి. ఎస్ యువీలు, సిడాన్స్ రెండిటి లక్షణాలు గల క్రాస్ ఓవర్స్, రెండు వాహనాల రకాల ఉత్తమమైన ఫీచర్స్ ను కలిగి ఉన్నాయి. వాటి స్టైలిష్ ఎక్స్ టీరియర్స్ కింద క్రాస్ ఓవర్స్ కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన సస్పెన్షన్ వ్యవస్థ ఉంది, ఇది వాహనాల నిర్వహణను మెరుగుపరుస్తుంది మరియు సాఫీ రైడ్ కేటాయిస్తుంది. ఇది వాటికి గల స్టైల్, స్థలం, సౌకర్యం, ఆచరణసాధ్యతల మిశ్రమం వలన క్రాస్ ఓవర్స్ ను భారతదేశపు రహదారుల కోసం ఉత్తమమైన ఎంపికగా చేసింది. భారతదేశపు రహదారుల కోసం క్రాస్ ఓవర్స్ అయిదు ప్రధానమైన కారణాలుగా ఎందుకు నిలిచాయి ఈ కింద ఇవ్వబడింది. 1. మెరుగుపరచబడిన రైడ్ మరియు నిర్వణ లక్షణాలు

క్రాస్ ఓవర్స్ సంప్రదాయబద్ధమైన ఎస్ యువీ వ్యవస్థలకు బదులు కార్ ప్లాట్ ఫాంస్ పై రూపొందించబడ్డాయి. ఇవి గణనీయంగా వాటి రైడ్ ను మరియు నిర్వహణ లక్షణాలను మెరుగుపరుస్తాయి. పెద్ద ఎస్ యువీల కంటే ప్రయాణికులు సాఫీ మరియు మరింత సౌకర్యవంతమైన రైడ్ ను ఆనందించవచ్చు. ఇంకా, వాటికి గల తక్కువ గురుత్వాకర్షణ శక్తి వాటిని మరింత స్థిరంగా, సులభంగా డ్రైవ్ చేయడానికి వీలు కల్పిస్తుంది, జాతీయ రహదారులు మరియు నగర వీధుల్లో కూడా ఆహ్లాదకరమైన ప్రయాణ అనుభవాన్ని నిర్ధారిస్తాయ. 2. సులభంగా నిర్వహించవచ్చు భారతదేశపు సన్నని మరియు రద్దీ వీధుల్లో ప్రయాణించడం ఎంతో సవాలుతో కూడింది, కానీ క్రాస్ ఓవర్స్ ఈ విషయంలో అద్భుతంగా పని చేస్తాయి. వాటి సరైన సైజ్ అవి చిన్న స్థలాల్లో కూడా సులభంగా నిర్వహించేలా అవకాశం ఇస్తుంది. లోతైన



మలుపులు మరియు ఇరుకు ప్రదేశాల్లో పార్కింగ్ చేయడం అవలీలగా చేయవచ్చు. ఈ సౌలభ్యం డ్రైవర్స్ కు తక్కువ ఒత్తిడ్ని మరియు మరింత సమర్థవంతమైన రోజూవారీ ప్రయాణాన్ని ఇస్తుంది. 3. మరింత ఇంటీరియర్ స్థలంలో ఆకర్షణీయమైన %ఽ% తాజా స్టైలింగ్ క్రాస్ ఓవర్స్ ఆధునికమైన మరియు స్టైలిష్ ఎక్స్ టీరియర్స్ ను కలిగి ఉండి విస్తృత శ్రేణి వినియోగదారులను ఆకట్టుకుంటున్నాయి. అవి ఇంటీరియర్ లో కావలసినంత స్థలం అందిస్తాయి, ప్రయాణికులకు కావలసినంత లెగ్ రూమ్ మరియు హెడ్ రూమ్ ఇస్తాయి. స్టైలిష్ డిజైన్ యొక్క ఈ కలయిక మరియు విశాలమైన ఇంటీరియర్స్ కుటుంబాలు మరియు వ్యక్తులకు క్రాస్ ఓవర్స్ ను ఆకర్షణీయమైన ఆప్షన్ గా చేసాయి. 4. మెరుగైన సామర్థ్యం మరియు శ్రేణి ఇంధన సామర్థ్యం ప్రయాణికులకు కీలకమైన ప్రాధాన్యత, మరియు క్రాస్ ఓవర్స్ ఈ విషయంలో సంప్రదాయబద్ధమైన ఎస్ యువీలను అధిగమించి పని చేస్తాయి.

### డిసి కార్గిల్కు ట్రక్ మౌంటెడ్ వాటర్ ట్యాంకర్ అందజేసిన పవర్ గ్రిడ్



కార్గిల్: పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (పవర్గ్రిడ్) పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (పవర్గ్రిడ్) 05 జూలై, 2024న సిఎస్ఆర్ కింద కార్గిల్లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోసం 9 కి.లీకెపాసిటీతో ట్రక్ మౌంటెడ్ వాటర్ ట్యాంకర్ను డిసీ కార్గిల్కు అందజేసింది. పవర్ గ్రిడ్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ చొరవ కింద, ట్యాంకర్ను పవర్ గ్రిడ్ తరపున ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (నార్తర్న్ రీజియన్ 2) శ్రీ రాజేష్ కుమార్ అప్పగించారు. శ్రీకాంత్ బాలాసాహెబ్ సూసే, ఐఏఎస్, డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ కమీషనర్, కార్-గిల్, ఎల్ఏహెచ్డిసి చీఫ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్, కార్గిల్, ఎస్హెచ్. హ్మద్ జాఫర్ ఆఖన్ సమక్షంలో. శ. అర్షద్ ఇక్బాల్ షా, సీ. జిఎం(లడఖ్), . ఈ కార్యక్రమంలో కార్గిల్లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులతో పాటు పవర్గ్రిడ్ మరియు కార్గిల్ జిల్లా అడ్మినిస్ట్రేషన్లోని జనరల్ మేనేజర్ (హెచ్ఆర్) వినోద్ ప్రకాష్ బక్నా మరియు పలువురు సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వంలో వివిధ అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీ కోర్సుల్లో 3000 మందికి పైగా విద్యార్థులు నమోదు చేసుకున్నారు. డిగ్రీ కళాశాల, కార్గిల్, లడఖ్ యుటి లో అతిపెద్ద కళాశాల. రోజువారీ ఉపయోగం కోసం శాశ్వత నీటి సరఫరా కళాశాలకు ప్రాథమిక ఆందోళనగా ఉంది. సమస్యను పరిష్కరించడానికి, కళాశాల అధికారులు ఈ విషయాన్ని కార్గిల్ జిల్లా మేజిస్ట్రేట్తో లేవనెత్తారు, వారు ప్రభుత్వానికి తాగునీరు పుష్కలంగా సరఫరా అయ్యేలా వాటర్ ట్యాంకర్ను అందించాలని పవర్గ్రిడ్ను అభ్యర్థించారు. డిగ్రీ కళాశాల, కార్గిల్ విద్యార్థులు మరియు సిబ్బంది. తదనంతరం, ఈ ట్యాంకర్ను అందించడానికి అవగాహన ఒప్పందంపై సంతకం చేయబడింది మరియు ఈ రోజు ఈ ట్యాంకర్ను కార్గిల్లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉపయోగం కోసం డిసి , కార్గిల్కు అధికారికంగా అందజేశారు.

### లిమిటెడ్ భారతీయ మగ్గాలపై
## వెల్స్పన్ లివింగ్ నేత

ముంబై : వెల్స్పన్ లివింగ్ లిమిటెడ్ తమ అనుబంధ బ్రాండ్ క్రిస్టీ ద్వారా వింబుల్డన్ ఛాంపియన్షిప్స్ కు అధికారక టవల్ తయారీదారులుగా తన నిరంతర భాగస్వామ్యాన్ని కొనసాగించటం పట్ల సంతోషంగా ఉంది. గుజరాత్లోని వాపిలో ఉన్న బ్రాండ్ టెర్రీ టవల్ సదుపాయం ఐకానిక్ వింబుల్డన్ ఛాంపియన్షిప్ టవల్స్ను తయారు చేయటం ప్రారంభించి ఈ సంవత్సరంకు 15 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. కార్లోస్ అల్కరాజ్ నుండి పీట్ సంప్రాస్ - విలియమ్స్ సోదరీమణుల వరకు టెన్నిస్ ఛాంపియన్ల భుజాలపై కప్పబడటం ద్వారా ప్రసిద్ధి చెందిన ఈ టవల్లు 2024లో కొత్త రూపాన్ని సంతరించుకున్నాయి. వెల్స్పన్ లివింగ్ యొక్క అనుబంధ సంస్థ క్రిస్టీ గత 37 సంవత్సరాలుగా వింబుల్డన్ ఛాంపియన్షిప్ కు అధికారిక టవల్ సరఫరాదారుగా ఉంది. యుకె మరియు ప్రపంచ వ్యాప్తంగా రాకెట్ క్రీడలకు పెరుగుతున్న ప్రజాదరణ ప్రతిబింబిస్తూ ఈ టవల్ ఇప్పుడు పునఃరూపకల్పన చేయబడింది.

BRANCH SHIFTING
మా విలువైన కస్టమర్ల కోసం, మా
GUNTUR - KORETIPADU MARKET CENTRE
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి 07.10.2024 నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;
Muthoot Finance Ltd.
D.No. 4-16-126, Elevated Ground Floor,
Jhansi Residency, Sathram Center,
Bharathpeta, Guntur, Guntur District,
Pin - 520 007, Andhrapradesh State.
Phone No - 0863-2266098.
Email id - mgkor1584@muthootgroup.com
మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.
Muthoot Finance
A Muthoot M George Enterprise

Repco Home Finance
REPCO హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
ఒంగోలు బ్రాంచ్ : డో. నెం. 37-1-167, 2వ అంతస్తు, ఎఆర్ఎన్ కాంప్లెక్స్, కర్నూలు రోడ్, ఒంగోలు - 523002
డిమాండ్ నోటీస్

రుణగ్రహీత: శ్రీ పొత్తూరి సింగయ్య, S/o. పి.చిన్నయ్య, డో.నెం.4-1-283/2, 15వ క్రాస్ రోడ్డు, గద్దలగుంట, ఒంగోలు-523001. ఇంకా వద్ద : మాధవి చికెన్ షాప్, M.M. రోడ్, అచల నందా ఆశ్రమం దగ్గర, ఒంగోలు - 523001. అలాగే వద్ద : డో.నం.3-1-12/9, ప్లాట్ నెం.18, యతిరాజు పేట, గద్దలగుంట, ఒంగోలు - 523001. సహ-రుణగ్రహీత : శ్రీమతి పొత్తూరి మాధవి, W/o పొత్తూరి సింగయ్య, డో.నెం.4-1-283/2, 15వ క్రాస్ రోడ్డు, గద్దల రోడ్డు, ఒంగోలు-523001. ఇంకా వద్ద :డో.నం..3-1-12/9, ప్లాట్ నెం.18, యతిరాజు పేట, గద్దలగుంట, ఒంగోలు - 523001. హామీదారు : శ్రీ. T వెంకటరావు, S/o తెలగతోటి శేషయ్య, 1-135, భీమవరం గ్రామం, ఇంకొల్లు (మం), ప్రకాశం జిల్లా-523167. ఇంకా వద్ద : ఆర్కిటెక్చర్, భీమవరం, ఇంకొల్లు (మం), ప్రకాశం జిల్లా - 523167.

డిమాండ్ నోటీసు తేదీ:20-05-2024, లోన్ A/C నం.1661870000429, మంజూరు తేదీ: 22-06-2016, లోన్ రకం: ఇంటి కొనుగోలు, మొత్తం: రూ.14,00,000/- NPA తేదీ: 30-04-2024, రుణ బకాయి మొత్తం 18-05-2024 నుండి తదుపరి వడ్డీతో రూ.11,84,891/-

ఆస్తి వివరణ : ఆస్తి షెడ్యూల్: ప్రకాశం జిల్లా-ఒంగోలు S.D.-ఒంగోలు టౌన్-గద్దలగుంట-యాతిరాజుపేట-ఒంగోలు మునిసిపల్ వార్డ్ నం.1-బ్లాక్ నం.10-లో ఉన్న మొత్తం భూమి మరియు భవనం. S.నెం.465 - ప్లాట్ నెం.18 ప్లాన్లోని -ఎక్కడ 13 గడీలలో 39 చ.అడుగులు ఉత్తరం వైపు-ఎక్కడ RCC భవనంలో D.No.3-1-12/9 సరిహద్దు:- తూర్పు: మున్సిపాలిటీ రోడ్ - ఇటువైపు 17.10 అడుగులు. దక్షిణం: ఈ ఆస్తికి మరియు సిహెచ్.శ్రీనివాసరావు ఆస్తికి మధ్య ఉమ్మడి గోడ-ఇటువైపు 63 అడుగులు., పశ్చిమం: జువ్విశెట్టి ఆంజనేయులు,కోనూరి కోటయ్య ఆస్తి-ఇటువైపు 10.10 అడుగులు. ఉత్తరం: విజయ గోపాల కృష్ణ మూర్తి ఆస్తి-ఇటువైపు 70 అడుగులు. పై సరిహద్దులలో 975 చ.అడుగులు లేదా 13 గడీలు 39. చ.అ. అడుగులు లేదా 108.3/9 చదరపు గజాలు లేదా 90.99 చ.మీ.ల స్థలం, ఇక్కడ 304 చ.అడుగుల RCC భవనంలో అన్ని సౌలభ్యం హక్కులు ఉన్నాయి.

రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్కి చెప్పబడిన రుణాన్ని తిరిగి చెల్లించడానికి భద్రతగా, మీరు లోన్ అగ్రిమెంట్ని అమలు చేసారు మరియు పైన పేర్కొన్న ఆస్తి యొక్క టైటిల్ డీడ్లను డిపాజిట్ చేయడం ద్వారా సమానమైన తనఖాని కూడా సృష్టించారు: మీరు రుణాన్ని తిరిగి చెల్లించడంలో డిఫాల్ట్ అయినందున, మీరు అదనపు వడ్డీని కూడా చెల్లించవలసి ఉంటుంది. పైన పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులను తదుపరి వడ్డీ మరియు ఖర్చులతో పాటు పై బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించాలని కంపెనీ పైన పేర్కొన్న తేదీలలో చట్టం కింద నోటీసు జారీ చేసింది. రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా అక్నాలెడ్జ్ డ్యూతో మీ అందరికి నోటీసు పంపబడింది. ఈ నోటీసు తేదీ నుండి 60 (అరవై) రోజులలోపు బకాయి ఉన్న పైన పేర్కొన్న మొత్తాన్ని చెల్లించవలసిందిగా మేము మిమ్మల్ని కోరుతున్నాము, దీని ప్రకారం సెక్యూరిటైజేషన్ & కింద మాకు అందించబడిన అధికారం కింద మాకు తనఖా పెట్టబడిన సురక్షిత ఆస్తులను కంపెనీ స్వాధీనం చేసుకుంటుంది. ఫైనాన్షియల్ ఆస్తుల పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 అమలు, ఇందులో రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, సురక్షిత ఆస్తులను స్వాధీనం చేసుకునే అధికారం, లీజు ద్వారా బదిలీ చేసే హక్కు, అమ్మకం అప్పగించడం, సెక్యూర్డ్ నిర్వహణను స్వాధీనం చేసుకోవడం. ఆస్తులు, మీ నుండి సురక్షితమైన ఆస్తులను నిర్వహించడానికి ఎవరినైనా నియమించండి మరియు పైన పేర్కొన్న అమ్మకపు ఆదాయాన్ని మీ నుండి రావాల్సిన రుణానికి సర్దుబాటు చేయండి. మేము మీ దృష్టిని సెకనుకు ఆకర్షిస్తాము. సెక్యూరిటైజేషన్ చట్టంలోని 13 (8) ప్రకారం, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బకాయిలు, సెక్యూర్డ్ క్రెడిటర్ చేసే అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు మీరు టెండర్ చేసినట్లయితే, సురక్షితమైన ఆస్తిని బదిలీ చేయడానికి లేదా విక్రయించడానికి తదుపరి చర్యలు తీసుకోబడవు. సురక్షిత ఆస్తిని విక్రయించడానికి లేదా బదిలీ చేయడానికి నిర్ణయించిన తేదీకి ముందు ఎప్పుడైనా టెండర్ చేయబడతాయి.

తేది : 20-05-2024
అధీకృత అధికారి రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్.,

Repco Home Finance
REPCO హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
గుంటూరు బ్రాంచ్: డో.నెం. 5-37-217, 1వ అంతస్తు, 4/2, 2వ లైన్ బ్రాడీపేట్, గుంటూరు - 522 002
డిమాండ్ నోటీస్

రుణగ్రహీత: శ్రీమతి గడ్డం ఎలిజబెత్, W/o. దివంగత జి ప్రేమ్కుమార్, డోర్ నెం. 1333 11/3 లైన్, సంగడిగుంట, ఇందిరా ప్రియదర్శిని కాలనీ, గుంటూరు 522003ఆంధ్ర ప్రదేశ్. ఇంకా వద్ద : డోర్ నెం.70-158, మెయిన్ రోడ్, IPD కాలనీ, వార్డ్-18, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ 522 003. అలాగే వద్ద : డో.నం.1128/B, రెవెన్యూ వార్డ్ నం.33 వార్డ్ నం.17, డోర్ దగ్గర డో.నం.19-12-261, 7వ లైన్, LR కాలనీ, సంగడిగుంట, గుంటూరు 522 003. సహ-రుణగ్రహీత: శ్రీ చావా సల్మాన్ రాజు, S/o శ్రీ డాన్ డోర్ నం. 1333 11/3 లైన్, సంగడిగుంట, ఇందిరా ప్రియదర్శిని కాలనీ, గుంటూరు - 522003 ఆంధ్రప్రదేశ్. ఇంకా వద్ద: డో.నం.1128/B, రెవెన్యూ వార్డ్ నం.33 వార్డ్ నం.17, డోర్ నెం.19-12261 దగ్గర, 7వ లైన్, LR కాలనీ, సంగడిగుంట, గుంటూరు- 522 003.

డిమాండ్ నోటీసు తేదీ: 27-05-2024, లోన్ A/C నం.1301870001823, మంజూరు తేదీ: 30.11-2022 లోన్ రకం: ఇల్లు / ఫ్లాట్ కొనుగోలు, మంజూరు మొత్తం: రూ.37,43,094/- NPA తేదీ: 30-04-2024, రుణం బకాయి మొత్తం రూ.38,53,021/- 20-05-2024 నుండి తదుపరి వడ్డీతో మరియు దానిపై ఇతర ఖర్చులు.

ఆస్తి వివరణ : గుంటూరు జిల్లా., గుంటూరు ఉప-జిల్లా., గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుంటూరు గ్రామం డో.నం.1128/Bలోని సంగడిగుంట వద్ద 506-6 చ.గజాల దక్షిణం వైపు 101-33 చదరపు గజాల విస్తీర్ణంలో. 21-11 చదరపు గజాల విస్తీర్ణంలో రోడ్డు విస్తరణ వైపు అక్కడ 80-22 చ.గ. స్థలం యొక్క మరియు R.C.C. దాబా ఇల్లు (నిర్మాణంలో ఉంది) అందులో ఉంది (సమీప డోర్ నం.19-12-261), సరిహద్దు: తూర్పు : ఆస్తి ఇతరులకు చెందుతుంది, -19-0 అడుగులు, దక్షిణం : టైటిల్ హోల్డర్ వదిలిపెట్టిన మున్సిపల్ రోడ్డు - 38-0 అడుగులు, పశ్చిమం: పాలూరి పెద్ద నాగయ్య ప్రాంతం - 19-0 అడుగులు, ఉత్తరం: కందుకూరి నెమిలమ్మ స్థలం -38-0 అడుగులు.

రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్కి చెప్పబడిన రుణాన్ని తిరిగి చెల్లించడానికి భద్రతగా, మీరు లోన్ అగ్రిమెంట్ని అమలు చేసారు మరియు పైన పేర్కొన్న ఆస్తి యొక్క టైటిల్ డీడ్లను డిపాజిట్ చేయడం ద్వారా సమానమైన తనఖాని కూడా సృష్టించారు: మీరు రుణాన్ని తిరిగి చెల్లించడంలో డిఫాల్ట్ అయినందున, మీరు అదనపు వడ్డీని కూడా చెల్లించవలసి ఉంటుంది. పైన పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులను తదుపరి వడ్డీ మరియు ఖర్చులతో పాటు పై బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించాలని కంపెనీ పైన పేర్కొన్న తేదీలలో చట్టం కింద నోటీసు జారీ చేసింది. రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా అక్నాలెడ్జ్ డ్యూతో మీ అందరికీ నోటీసు పంపబడింది. ఈ నోటీసు తేదీ నుండి 60 (అరవై) రోజులలోపు బకాయి ఉన్న పైన పేర్కొన్న మొత్తాన్ని చెల్లించవలసిందిగా మేము మిమ్మల్ని కోరుతున్నాము, దీని ప్రకారం సెక్యూరిటైజేషన్ & కింద మాకు అందించబడిన అధికారం కింద మాకు తనఖా పెట్టబడిన సురక్షిత ఆస్తులను కంపెనీ స్వాధీనం చేసుకుంటుంది. ఫైనాన్షియల్ ఆస్తుల పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 అమలు, ఇందులో రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, సురక్షిత ఆస్తులను స్వాధీనం చేసుకునే అధికారం, లీజు ద్వారా బదిలీ చేసే హక్కు, అమ్మకం అప్పగించడం, సెక్యూర్డ్ నిర్వహణను స్వాధీనం చేసుకోవడం. ఆస్తులు, మీ నుండి సురక్షితమైన ఆస్తులను నిర్వహించడానికి ఎవరినైనా నియమించండి మరియు పైన పేర్కొన్న అమ్మకపు ఆదాయాన్ని మీ నుండి రావాల్సిన రుణానికి సర్దుబాటు చేయండి. మేము మీ దృష్టిని సెకనుకు ఆకర్షిస్తాము. సెక్యూరిటైజేషన్ చట్టంలోని 13 (8) ప్రకారం, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బకాయిలు, సెక్యూర్డ్ క్రెడిటర్ చేసే అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు మీరు టెండర్ చేసినట్లయితే, సురక్షితమైన ఆస్తిని బదిలీ చేయడానికి లేదా విక్రయించడానికి తదుపరి చర్యలు తీసుకోబడవు. సురక్షిత ఆస్తిని విక్రయించడానికి లేదా బదిలీ చేయడానికి నిర్ణయించిన తేదీకి ముందు ఎప్పుడైనా టెండర్ చేయబడతాయి.

తేది : 27-05-2024
అధీకృత అధికారి రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్.,

# త్వరలో జమ్మూకశ్మీర్ ఎన్నికలు

● అమర్‌నాథ్ యాత్ర ముగిసిన వెంటనే రంగం సిద్ధం
● సిద్ధం కావాలంటూ కేంద్ర హెూంమంత్రి అమిత్ షా పిలుపు

డిల్లీ: అమర్నాథ్ యాత్ర ముగిసిన అనంతరం జమ్మూ కశ్మీర్ లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించనున్నారని అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఎన్నికలకు సిద్ధం కావాలని ఆ రాష్ట్ర భాజపా నేతలను కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదేశించినట్లుగా సమాచారం. అమర్నాథ్ యాత్ర ఆగస్టు 19న ముగియనుంది. జమ్మూకశ్మీర్ ఎన్నికల్లో భాజపా 90 స్థానాల్లో పోటీ చేయనుందని పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ప్రకటించినట్లుగా పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. 2018 నవంబర్లో రాష్ట్ర శాసనసభను రద్దు చేశారు. అనంతరం 2019 ఆగస్టులో జమ్మూ కశ్మీర్కు ప్రత్యేక ప్రతిపత్తిని రద్దు చేసి, రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించారు.

తాజాగా అధిష్ఠానంతో జరిగిన సమావేశానికి రాష్ట్ర భాజపా అధ్యక్షుడు రవీందర్ రైనా, పార్టీ ఎంపీలు జితేంద్ర సింగ్, జుగల్ కిషోర్ శర్మ ఇతర అగ్రనేతలు హాజరయ్యారు. ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేయాలని భాజపా అధిష్ఠానం అన్నట్లు పార్టీ రాష్ట్ర వర్గాలు తెలిపాయి. అయితే భాజపా తమ ముఖ్యమంత్రి అభ్యర్థిని ఇంకా ప్రకటించలేదు. త్వరలో పార్టీలోని ముఖ్యనేతలు రాష్ట్రంలో నిర్వహించే ప్రచార కార్యక్రమాల్లో పాల్గొననున్నారని సమాచారం.



### నీట్ పరీక్షను రద్దు చేయడం హేతుబద్ధం కాదు..

## సుప్రీంలో కేంద్రం అఫిడవిట్

● నిజాయితీగా పరీక్ష రాసిన లక్షల మంది నష్టపోతారని వివరణ
● నీట్-పీజీ పరీక్ష షెడ్యూల్ విడుదల.. రెండు షిఫ్టుల్లో నిర్వహణ



డిల్లీ: దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ – యూజీ పేపర్ లీకేజీ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. నీట్ పరీక్షను రద్దు చేయడం హేతుబద్ధం కాదని.. ఈ చర్య నిజాయతీ కలిగిన అభ్యర్థుల ప్రయోజనాలను దెబ్బతీస్తుందని స్పష్టం చేసింది. పారదర్శకంగానే పోటీ పరీక్షల నిర్వహణకు కట్టుబడి ఉన్నట్లు తెలిపింది. నీట్ ప్రశ్నపత్రం లీకేజీ కేసులో ఇప్పటికే పలువురు నిందితులను అరెస్టు చేసినట్లు పేర్కొంది. నీట్ అక్రమాలపై సీబీఐతో సమగ్ర దర్యాప్తునకు ఆదేశించామన్న కేంద్రం.. భారీ స్థాయిలో అక్రమాలు జరిగినట్లు ఆధారాల్లేవని తెలిపింది. అలాంటప్పుడు మొత్తం పరీక్షను, ఇప్పటికే ఫలితాలు విడుదలైన ఫలితాలను రద్దు చేయడం సహేతుకం కాదని అఫిడవిట్లో పేర్కొంది. నీట్ను రద్దు చేస్తే నిజాయతీగా పరీక్ష రాసిన లక్షల మంది నష్టపోతారని తెలిపింది.

దేశంలోని వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాలకు మే 5న నిర్వహించిన నీట్–యూజీ 2024 పరీక్షలో అవకతవకలు, లీకేజీ ఆరోపణల నేపథ్యంలో ఆ పరీక్షను రద్దు చేసి మళ్లీ కొత్తగా నిర్వహించాలనే డిమాండ్లు వస్తున్న విషయం తెలిసిందే. నీట్ అభ్యర్థుల్లో 1563 మందికి గ్రేస్ మార్కులు కలపడం, ఓఎంఆర్ షీట్లు అందకపోవడం, న్యాయస్థానం పర్యవేక్షణలో దర్యాప్తు సహా నీట్ను రద్దు చేయాలన్న డిమాండ్లతో సుప్రీం కోర్టులో దాదాపు 26 పిటిషన్లు దాఖలయ్యాయి. వీటన్నింటిని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలో జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం జులై 8న విచారించనుంది. పలు కోచింగ్ సెంటర్లు, నీట్ అభ్యర్థులు, వారి తల్లిదండ్రులు దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు సమాధానం కోరుతూ ఇటీవల ఇచ్చిన ఆదేశాల మేరకు శుక్రవారం కేంద్రం అఫిడవిట్ దాఖలు చేసింది. మరోవైపు, నీట్ పరీక్ష రద్దు చేయొద్దని కోరుతూ గురువారం 56 మంది నీట్ ర్యాంకర్లు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై జులై 8న సీజేఐ ధర్మాసనం విచారణ జరపనుంది.

### తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో)గా సుదర్శన్ రెడ్డి

హైదరాబాద్... తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ బదిలీ అయ్యారు. తెలంగాణ నూతన ఎన్నికల ప్రధానాధికారికిగా సుదర్శన్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం శుక్రవారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్గా ఐఏఎస్ అధికారి వికాస్ రాజ్ వ్యవహరిస్తున్నారని తెలిసిందే. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు, లోక్ సభ ఎన్నికలు సీఈవో వికాస్ రాజ్ నిర్వహించారు. తాజాగా తెలంగాణ సీఈవో వికాస్ రాజ్ను బదిలీ చేసిన ఈసీ ఆయన స్థానంలో సుదర్శన్ రెడ్డిని నియమించింది. సుదర్శన్ రెడ్డి ప్రస్తుతం జీఏడీ ముఖ్య కార్యదర్శిగా సేవలు అందిస్తున్నారు. అసెంబ్లీ, లోక్సభ ఎన్నికలు వికాస్ రాజ్ నిర్వహించగా, తెలంగాణలో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. ఈ క్రమంలో వికాస్ రాజ్ ను బదిలీ చేస్తూ, ఆయన స్థానంలో సుదర్శన్ రెడ్డిని తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారిగా నియమించారు.

## బ్రిటన్ ప్రధానిగా కైర్ స్టార్మర్

### లేబర్ పార్టీ తరుపున గెలిచిన 61 ఏళ్ల స్టార్మర్ త్వరలో బాధ్యతలు




యూకే బ్రిటన్ ప్రధానిగా కైర్ స్టార్మర్ ఎన్నికయ్యారు. లేబర్ పార్టీ తరువున గెలిచిన 61 ఏళ్ల స్టార్మర్ త్వరలో బాధ్యతలు చేపట్టనున్నారు. రిషి సునాక్ నాయకత్వంలోని కన్జర్వేటివ్ పార్టీ ఓటమిపాలైంది. మొత్తం 650 స్థానాలకుగాను 412 స్థానాలను లేబర్ పార్టీ దక్కించుకోగా.. కన్జర్వేటివ్ పార్టీకి 121 స్థానాలొచ్చాయి. మిగతా ఆరు పార్టీలు 117 స్థానాలు కైవసం చేసుకున్నాయి. మెజార్టీ స్థానాలు దక్కించుకున్న లేబర్ పార్టీ .. 14 ఏళ్ల తర్వాత మళ్లీ అధికార పగ్గాలు చేపట్టనుంది.

**స్టార్మర్ కుటుంబనేపథ్యం.. :** సర్రే అనే చిన్నపట్టణంలో జన్మించిన స్టార్మర్.. వృత్తిరీత్యా న్యాయవాది. తండ్రి రోడ్నీ టూల్ మేకర్.. తల్లి జోసెఫైన్ సాధారణ నర్సు. అరుదైన ఆర్థరైటిస్ సమస్యతో బాధపడుతూ కన్నుమూశారు. తండ్రి మూడేళ్ల క్రితం మరణించాడు. వృత్తిరీత్యా న్యాయవాది అయిన స్టార్మర్..లేబర్ పార్టీ ప్రభుత్వ హయాంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్గా పనిచేశారు. రాజకీయాల్లోకి వచ్చాక తొలిసారి 2015 ఎన్నికల్లో లండన్ స్థానం నుంచి గెలిచి పార్లమెంట్లో అడుగుపెట్టారు. భార్య పేరు విక్టోరియా. నేషనల్ హెల్త్ సర్వీస్ విభాగంలో ఉద్యోగి. వీరికి ఇద్దరు సంతానం.

**రాజకీయాల్లో అంచెలంచెలుగా.. :** ఒక సంవత్సరం పాటు బ్రిటన్ షాడో క్యాబినెట్లో ఇమ్మిగ్రేషన్ మంత్రిగా పనిచేశారు. 2016 నుంచి 2020 వరకు యూరోపియన్ యూనియన్ షాడో సెక్రటరీ ఆఫ్ స్టేట్గా కూడా ఉన్నారు. ఏప్రిల్ 2020లో లేబర్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికయిన తర్వాత బ్రిటిష్ పార్లమెంటులో ప్రతిపక్ష నేతగా ఉన్నారు.

## అమర్‌నాథ్ యాత్రకు పోటెత్తిన యాత్రికులు

● రికార్డు స్థాయిలో 7 రోజుల్లో 1.5 లక్షల మందికి దర్శనం ● పటిష్ఠ బందోబస్తు మధ్య సాగుతున్న అమర్‌నాథ్ యాత్ర



న్యూఢిల్లీ : అమర్నాథ్ యాత్రకు భక్తులు పోటెత్తుతున్నారు. జూన్ 29 వ తేదీన ప్రారంభమైన అమర్నాథ్ యాత్రకు రోజూ వేలాది మంది భక్తులు హిమాలయాల్లోని ఆ మంచు శివలింగం దర్శనం కోసం బారులు తీరుతున్నారు. దక్షిణ కాశ్మీర్లోని అనంత్నాగ్ జిల్లాలో ఉన్న ప్రఖ్యాత అమర్నాథ్ గుహలో కొలువైన మంచు శివ లింగాన్ని సందర్శించే వారి సంఖ్య ఏటా భారీగా పెరుగుతోంది. ఈ నేపథ్యంలోనే గత ఏడాదితో పోల్చితే ఈసారి యాత్రికుల సంఖ్య భారీగా పెరిగినట్లు అధికారులు వెల్లడించారు. యాత్ర ప్రారంభం అయిన వారం రోజుల్లోనే లక్షన్నర మంది యాత్రికుల కంటే ఎక్కువ మంది అమర్నాథ్ యాత్రలో పాల్గొన్నట్లు చెప్పారు. అమర్నాథ్ యాత్ర గత నెల 29 వ తేదీన ప్రారంభం కాగా.. ఈ నెల 4 వ తేదీ వరకు కేవలం 6 రోజుల్లోనే రికార్డు స్థాయిలో 1,30,260 మంది భక్తులు మంచు శివలింగాన్ని దర్శించుకున్నారు. ఇక ఇందులో గురువారం ఒక్క రోజే ఏకంగా 24 వేల మంది యాత్రికులు దర్శనం చేసుకున్నారని అధికార వర్గాలు పేర్కొన్నాయి. మరోవైపు.. బుధవారం 30 వేల మందికి పైగా భక్తులు అమర్నాథ్ యాత్రలో పాల్గొన్నారు.

ఇక శుక్రవారం ఉదయం అమర్నాథ్ యాత్రలో భాగంగా 8 వ బ్యాచ్ ప్రారంభమైంది. 6919 మంది యాత్రికులు.. జమ్మూలోని భగవతి నగర్ యాత్రి నివాస్ బేస్ క్యాంప్ నుంచి సెంట్రల్ కాశ్మీర్లోని గందర్బాల్ జిల్లాలోని బల్తాల్, అనంత్నాగ్ జిల్లాలోని నున్వాన్–పహల్గామ్ జంట బేస్ క్యాంపుల వైపు పటిష్ఠ భద్రత మధ్య బయల్దేరినట్లు అధికారులు వెల్లడించారు. గత కొన్ని రోజులుగా జమ్మూ కాశ్మీర్లో జరుగుతున్న ఉగ్రదాడుల నేపథ్యంలో ఈసారి అమర్నాథ్ యాత్ర కొనసాగే మార్గాల్లో అడుగడుగున భారీగా భద్రతా దళాలను మోహరించారు. ఈ ఏడాది జూన్ 29 వ తేదీన ప్రారంభమైన ఈ అమర్నాథ్ యాత్ర ఆగస్ట్ 19 వ తేదీన ముగియనుంది. అంటే మొత్తం 52 రోజుల పాటు అమర్నాథ్ గుహలో యాత్రికులకు మంచు శివలింగం దర్శనం ఇవ్వనుంది. గతేడాది అమర్నాథ్ యాత్రలో భాగంగా 4.5 లక్షల మందికి పైగా భక్తులు మంచు శివలింగాన్ని దర్శించుకున్నట్లు అధికారులు తెలిపారు. అయితే ఈసారి అంతకంటే ఎక్కువ మంది అమర్నాథ్ యాత్రకు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక ప్రస్తుతం జమ్మూ కాశ్మీర్లో భారీ వర్షాలు కురుస్తున్నా.. అమర్నాథ్ యాత్రకు వెళ్లేందుకు భక్తులు మాత్రం వెనక్కి తగ్గడం లేదు. కుండపోత వానల్లోనే బేస్ క్యాంపుల నుంచి బయల్దేరుతున్నారు.

### హైదరాబాద్ నుంచి విదేశాలకు

## పెద్దఎత్తున ఫార్మా ఎగుమతులు

### తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరోప్రతినిధి: నగరం నుంచి పెద్దఎత్తున విదేశాలకు ఫార్మా ఎగుమతులు జరుగుతున్నాయని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్లోని హైటెక్స్లో నిర్వహించిన ఇండియన్ ఫార్మాస్యూటికల్ కాన్ఫరెన్స్లో ఆయన మాట్లాడారు. ఫార్మా క్లస్టర్లను ఓఆర్ఆర్ వెలుపల ఏర్పాటు చేస్తామన్నారు. విద్యుత్ రంగంలో కొత్త విధానాలు తీసుకువస్తామని తెలిపారు. ఫార్మా రంగానికి హైదరాబాద్ కేంద్రంగా మారిందని మంత్రి శ్రీధర్బాబు అన్నారు. దేశ, విదేశాలకు ఇక్కడి నుంచి ఎగుమతులు జరుగుతున్నాయని తెలిపారు. పారిశ్రామికవేత్తలకు తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. పెట్టుబడిదారులకు అన్నిరకాల సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ప్రస్తుతం కృత్రిమ మేధ (ఏఐ) ఎంతో కీలక పాత్ర పోషిస్తోందని వివరించారు. ఏఐను అందిపుచ్చుకోవడానికి తగిన విధంగా ప్రణాళిక సిద్ధం చేసినట్లు శ్రీధర్బాబు తెలిపారు. వైఎస్ఆర్ హయాంలో ఓఆర్ఆర్ నిర్మించామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి తెలిపారు. దాంతో హైదరాబాద్కు ఎన్నో ఐటీ పరిశ్రమలు వచ్చాయన్నారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) నిర్మాణం కూడా చేపట్టాలని కేంద్రాన్ని కోరినట్లు తెలిపారు. పారిశ్రామిక వేత్తలకు తగిన ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పారిశ్రామికవేత్తలు సీఎస్ఆర్ (సామాజిక బాధ్యత)లో భాగంగా తోడ్పాటు అందించాలని కోమటిరెడ్డి వెంకట్రెడ్డి కోరారు.

## ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం : చిన్నారెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. చిన్నారెడ్డి పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజలు చిన్నారెడ్డిని, ప్రజాభవన్ అధికారులను కలిసి వినతి పత్రాలు అందచేశారు. శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 594 దరఖాస్తులు అందాయి. రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 141, పౌరసరఫరాల శాఖ కు సంబంధించి 86 , విద్యుత్ శాఖ కు సంబంధించి 58, హౌసింగ్ కు సంబంధించి 56 దరఖాస్తులు, పంచాయతి రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కు సంబంధించి 54, ఇతర శాఖలకు సంబంధించి 199 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ప్రజావాణి ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఇతర అధికారులు ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను స్వీకరించండంతో పాటు సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

### విభజన సమస్యలు

# పరిష్కారం అయ్యేనా?

## నేడు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి ప్రజాభవన్‌లో భేటీ



● తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీకి అధికారుల ఏర్పాట్లు ● పదేళ్లుగా తెగని పంచాయతీ ● ఈనాటి భేటీతో సమస్యలు పరిష్కారం కావాలని ఎన్నో ఆశలు

తెలంగాణ బ్యూరోప్రతినిధి : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి పదేళ్లయిపోయింది. అయినా విభజన చట్టం ప్రకారం జరగాల్సిన పంపకాలు మాత్రం పూర్తి కాలేదు. తాజాగా, ఇదే అంశంపై ఏపీ సీఎం చంద్రబాబు.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అవుతుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పుడు రాజకీయంగానూ ఇది హాట్ టాపిక్గా మారింది.

విభజన అంశాలపై చర్చించుకుందామంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంతడ్డికి ఏపీ సీఎం చంద్రబాబు లేఖ రాయడం.. అందుకు సీఎం రేవంత్ రెడ్డి సరే అంటూ ముహూర్తం ఖరారు కావడం ఆసక్తి రేవుతోంది. ఈ నేపథ్యంలోనే తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీకి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. జూలై7 శనివారం సాయంత్రం 6గంటలకు హైదరాబాద్లోని ప్రజాభవన్లో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంతడ్డి సమావేశం కానున్నారు. విభజనకు సంబంధించి అపరిష్కృతంగా ఉన్న అంశాలపై ముఖ్యమంత్రులు భేటీ కావడం ఇదే మొదటి సారి. ప్రధానంగా షెడ్యూల్ 9, షెడ్యూల్ 10లో విభజన పూర్తి కాని సంస్థలపై చర్చించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశంపై తెలంగాణ సీఎం రేవంత్ కసరత్తు చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి హైలెవెల్ మీటింగ్ నిర్వహించారు సీఎం రేవంత్. రాష్ట్ర విభజన తర్వాత పృటికీ అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై ఆరా తీశారు. తెలంగాణ హక్కులకు భంగం కలగకుండా.. రెండు రాష్ట్రాల మధ్య పెండింగ్ సమస్యలను పరిష్కరించుకోవాలని నిర్ణయించారు. రెండు రాష్ట్రాలు షేర్ చేసుకోవాల్సిన ఉమ్మడి ఆస్తులు.. తెలంగాణ స్వాధీనం చేసుకోవాల్సిన ఆస్తులపైనా ఇప్పటికే మంత్రులు ఆయా శాఖల అధికారులతో ఇప్పటికే చర్చించారు. ప్రధానంగా షెడ్యూలు 9, షెడ్యూలు 10లో ఉన్న సంస్థల విభజనపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. విద్యుత్తు సంస్థలకు సంబంధించి రెండు రాష్ట్రాల మధ్య బకాయిలపై చర్చించే అవకాశముంది. దాదాపు రూ.24 వేల కోట్లు ఏపీ ప్రభుత్వం తెలంగాణకు చెల్లించాల్సి ఉంది. కానీ.. రూ.7 వేల కోట్లు మాత్రమే తెలంగాణ తమకు చెల్లించాల్సి ఉందని ఏపీ పట్టుబడుతోంది. ఇక, కొత్త ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన తర్వాత విభజనకు సంబంధించి పెండింగ్లో ఉన్న అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. మార్చి నెలలో సీఎం చొరవతో ఢిల్లీలో ఏపీ భవన్ కు సంబంధించిన విభజన వివాదం పరిష్కారమైంది. ఇటీవలే మైనింగ్ కార్పొరేషన్కు సంబంధించిన నిధుల పంపిణీకి పడిన చిక్కుముడి కూడా వీడిపోయింది. ఇప్పటి వరకు విభజన వివాదాలపై రెండు రాష్ట్రాల అధికారుల మధ్య దాదావు 30 సమావేశాలు జరిగాయి. షెడ్యూలు 9లో ఉన్న మొత్తం 91 సంస్థలు ఆస్తులు, అప్పులు, నగదు నిల్వల పంపిణీపై కేంద్ర హోం శాఖ షీలాబీడే కమిటీని వేసింది. వీటిలో 68 సంస్థలకు సంబంధించిన పంపిణీకి అభ్యంత రాలేమీ లేవు. మిగతా 23 సంస్థల పంపిణీపై రెండు రాష్ట్రాల మధ్య ఏకాభి ప్రాయం కుదరలేదు. పదో షెడ్యూలులో ఉన్న 142 సంస్థల్లో తెలుగు అకాడమీ, తెలుగు యూనివర్సిటీ, అంబేద్కర్ యూనివర్సిటీ వంటి 30 సంస్థల పంపిణీపై ఇంకా వివాదాలున్నాయి.

వీటన్నింటికి ఇద్దరు ముఖ్యమంత్రి సమావేశంలో స్పష్టత రానుంది. కృష్ణా జలాల పంపిణీ, కోర్టుల్లో ఉన్న పిటిషన్లను వెనక్కి తీసుకోవడం, భద్రాచలం మండలంలోని ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణకు ఇవ్వడం, పలు ఉమ్మడి సంస్థల ఆస్తులు, అప్పుల పంపిణీలో నెలకొన్న ప్రతిష్టం భన, రెండు రాష్ట్రాల మధ్య ఉద్యోగుల విభజన.. ఇలాంటి అనేక విషయాలు ఈ చర్చల్లో ప్రధాన అంశాలుగా ఉండనున్నట్లు తెలుస్తోంది. వీలైనంత త్వరగా రెండు రాష్ట్రాల మధ్య వివాదాలను క్లియర్ చేసుకోవాలన్న ఉద్దేశంతో ఉన్న ఇద్దరు సీఎంలు ఈభేటీలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది.కాగా, ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీని పలు రాజకీయ పార్టీల నేతలు స్వాగతించారు. రెండు రాష్ట్రాల ప్రజల సమస్యలపై చర్చించడం మంచి పరిణామమన్నారు. సమస్యల పరిష్కారానికి తప్ప మరో మార్గం లేదన్నారు.

# ప్రజాసేవలో ఉంటాం

● కార్యకర్తలకు అండగా ఉంటాం ● కాంగ్రెస్ ప్రభుత్వంతో ప్రజలకు మేలు ● మల్కాజ్ గిరి పార్లమెంటు ఓటర్లకు కృతజ్ఞతలు ● ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేందుకు కృషి ● కాంగ్రెస్ నాయకురాలు పట్నం సునీత మహేందర్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పదవిలో ఉన్న లేకున్నా ప్రజల కోసం తమ కుటుంబం పనిచేస్తుందని సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు పట్నం సునీత మహేందర్ రెడ్డి అన్నారు. మల్కాజ్ గిరి ఓటర్లకు రుణపడి ఉంటామని రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ నాయకురాలు పట్నం సునీత మహేందర్ రెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ గా పదవీ విరమణ చేసిన సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో పట్నం సునీత మహేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పట్నం సునీత మహేందర్ రెడ్డి రాజకీయ పనితీరు, సేవా కార్యక్రమాలు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో కూడిన అంశాలతో రూపొందించిన రూపొందించిన సన్మాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పట్నం సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా తాను పోటీ చేసిన సందర్భంగా తనకు ఓటు వేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రజలకు సేవలు అందించేందుకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీల అమలులో భాగంగా ప్రజలు ఎంతగానో సంతోషంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. తాము ఎప్పుడు కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, దిండి అరవింద్ రెడ్డి ,సంజీవరావు, మేకల మైకల్ ,చిన్న పాషా, అబ్దుల్ బాకీ, నాగమల్లేశ్వరరావు, బి బ్లాక్ అధ్యక్షరాలు రేష్మ, కూకట్పల్లి నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ సంధ్యారాణి, పద్మ, సుందరి, రేణుక, యమునా, పొడుగు అప్పారావు ,ఫణీంద్ర కుమార్, రంగస్వామి, మధు ,లుంగీ రాజు, రాజు ముదిరాజ్, కొమ్ము బాబు, శేషగిరిరావు, రాము, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల

## ఆగ్రహానికి గురికాక తప్పదు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: న్యాయమైన నిరుద్యోగుల డిమాండ్లను వెంటనే అమలు చేయాలని బీసీ జనసభ అధ్యక్షులు, విద్యార్థి, నిరుద్యోగ సమాఖ్య గౌరవ అధ్యక్షులు డి. రాజారాం యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం నిరుద్యోగుల ముట్టడి పిలువు మేరకు కి వచ్చిన రాజారాం యాదవ్, ఇతర నేతలను అరెస్ట్ చేసి గోషామహల్ స్టేడియంకు తరలించారు. ఈ సందర్భంగా రాజారాం యాదవ్ మీడియాతో మాట్లాడుడారు. నిరుద్యోగులను రెచ్చగొట్టి, వారి ఓట్లతో గద్దెనెక్కిన సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక.. నిండా ముంచారని ఆరోపించారు. నిరుద్యోగుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అత్యంత హేయంగా ఉందని విమర్శించారు. పోలీసులను పెట్టి విద్యార్థులను భ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. గత కొంతకాలంగా నిరుద్యోగులు పోరాటం చేస్తున్నా.. ప్రభుత్వంలో చలనం రాలేదని ఆరోపించారు. ప్రభుత్వ పెద్దలు విద్యార్థులతో కనీసం మాట్లాడే ప్రయత్నం కూడా చేయకపోవడం దుర్మార్గమని అన్నారు. రాజ్యాంగ, ప్రజాస్వామ్య రక్షకుడినని చెప్పుకుంటున్న రాహుల్ గాంధీ తెలంగాణలో ఇంత పెద్ద ఎత్తున విద్యార్థులు నిరసన తెలువుతున్నా ఎందుకు మాట్లాడటం లేదని రాజారాం యాదవ్ ప్రశ్నించారు. ఇప్పటికైనా నిరుద్యోగ యువతీ యువకులతో చర్చలు జరిపి, ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకునే దాకా నిరుద్యోగుల పక్షాన బీసీ జన సభ పోరాటం చేస్తుందని అన్నారు. ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా..గ్రూప్–2లో 2వేల ఉద్యోగాలు, గ్రూప్–3లో 3 వేల ఉద్యోగాలను కలపాలని అన్నారు. అలాగే గ్రూప్–1లో 1: 100 నిష్పత్తిలో అభ్యర్థులను మెయిన్స్ కు ఎంపిక చేయడంతోపాటు మెగా డిఎస్సీ ద్వారా 25 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. ఈ ముట్టడి కార్యక్రమంలో విద్యార్థి, నిరుద్యోగ సమాఖ్య అధ్యక్షుడు కొంపెల్లి రాజు, హిందూ బీసీ మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్లు, యువజన దళిత సంఘాల ఐక్య వేదిక జాతీయ సభ్యుడు నరహరి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

● ప్రధాన సమస్యలు పార్లమెంట్ దృష్టికి తీసుకువెళుతా
● రహదారులు, ఫ్లైఓవర్ల అభివృద్ధికి కేంద్ర సహకారం ● ఎంపీ ఈటల రాజేందర్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. శుక్రవారం పోచారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వార్డుమెంబర్లు, సర్పంచ్లు.. మున్సిపాలిటీలలో కౌన్సిలర్లకు సమస్యల మీద ఎక్కువ అవగాహన ఉంటుంది. ప్రజలతో ఎక్కువ బంధం వీరికే ఉంటుంది. ప్రజాప్రతినిధులే సుప్రీం. సమస్యలు తీర్చే బాధ్యత వీరి మీదనే ఉంటుంది. ఆరు నెలల పాటు అందరూ పని చేయండి. నేను కూడా మీతో పాటుగా కలిసి క్షేత్రస్థాయిలో పనిచేస్తాను.

ఏ నాయకుడైతే ప్రజల మధ్య ఉంటారో, ఫీల్డ్ లో తిరుగుతారో వారికి సమస్యల మీద ఎక్కువ అవగాహన ఉంటుంది. నేను కూడా అన్ని సమావేశాలకు హాజరవుతానని తెలిపారు. పార్లమెంటు సమావేశాల సందర్భంగా ఢిల్లీలో మంత్రులందరూ అందుబాటులో ఉంటారు కాబట్టి మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలో ఉన్న సమస్యలన్నిటిని ఆయా మంత్రులు దృష్టికి తీసుకొని వెళ్లాను. ట్రాఫిక్ జాముల సమస్యను తీర్చమని నితిన్ గడ్కరి గారిని కోరాను. ఉప్పల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ఐదు సంవత్సరాలు అవుతుంది ఆ ప్రాంతంలో ఉన్నవారు నరకయాతన చూస్తున్నారు. అందుకే గడ్కరి గారికి ఒక సూచన చేశాను. ఇవన్నీ ప్రీ ఫాబ్రికేషన్ కాబట్టి అన్ని రెడీ అయిన తర్వాత మాత్రమే పనులు మొదలు పెట్టాలని లేదంటే ఇలా ఆలస్యమై ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపాను, పార్లమెంట్ పరిధిలో ఉన్న పరిశ్రమల గురించి చర్చ చేశాను. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మంత్రిని సాధ్యమైనంత ఎక్కువ నిధులు రాష్ట్రానికి ఇవ్వాలని కోరాను. ఎనిమిదిమంది మంత్రులను కలిశాను. పాలకమండలి సమావేశాలకు అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు తప్పకుండా హాజరై.. చర్చించిన అంశాల పనులు చేపట్టాలని సూచించారు. ప్రజలకు సేవ చేసే అదృష్టం అందరికి రాదు.. వచ్చిన వారు ప్రజల చేత మంచి పేరు తెచ్చుకోవడానికి తపన పడుతుంటారు. దానికి అధికారులు సహకరించాలి. డ్రైనేజీ, మంచినీరు, రోడ్లు, లైట్లు అన్నిచోట్ల ఉండేలా చూడాలి. నాట్ పాసిబుల్ అనేది మన డిక్షనరీలో ఉండకూడదు. జీవోలు దేవుడు ఇవ్వరు అవసరాన్ని బట్టి మనమే ఇచ్చుకోవాలి.

తెలంగాణ గడ్డమీద ఎవరు టెంట్ వేసి పిలిచిన వెళ్లి వారికి మద్దతు తెలిపాను. మున్సిపల్ కార్మికులను కెసిఆర్ తొలగించినప్పుడు ఆర్థిక మంత్రిగా ఉండి కూడా వారి సమ్మెకు వెళ్లి భరోసా ఇచ్చి వచ్చాను. కేసీఆర్ను ఒప్పించి అందరికీ ఉద్యోగాలు ఇప్పించాను. పదవులు అలంకరణ కోసం కాదు ప్రజలకు సేవ చేయడానికి. ఎన్నికలు అయిపోయాయి కాబట్టి రాజకీయాలతో సంబంధం లేకుండా పనిచేద్దాము. కొత్త ఒరవడి కొత్త సాంప్రదాయానికి తెరలేపుదాం. అన్నీ సమావేశాలకు హాజరవుతామని తెలిపారు. పార్టీలకతీతంగా నాకు మద్దతు తెలిపి గెలిపించిన వారందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

### కాంగ్రెస్‌పై యుద్ధం ప్రకటిస్తాం : బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సేవెళ్ల మహేందర్ మాట్లాడారు. ఉద్యోగాల సాధన కోసం టీజీపీఎస్సీ ముట్టడికి పిలువునిచ్చిన నేపథ్యంలో నిరుద్యోగుల విషయంలో కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్న వైఖరిని, అసమర్థ ధోరణిని, అవకాశవాదాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. గ్రూప్–1 మెయిన్స్ ఎలిజిబిలిటీ 1:100కు పెంపు, గ్రూప్–2లో 2000, గ్రూప్–3లో 3000 ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, 25వేల పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించడం వంటి డిమాండ్లతో నిరుద్యోగులు నిరసన దీక్షకు దిగితే అక్రమ అరెస్టులు చేయిస్తోంది. శాంతియుతంగా నిరసనకు దిగిన భారతీయ జనతా యువమోర్చా కార్యకర్తలపై లాఠీచార్జ్ కు పాల్పడి జైలుకు తరలించడాన్ని ఖండిస్తున్నాం. అరెస్ట్ చేసిన నిరుద్యోగులను, బీజేవైఎం కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలి. తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి హైదరాబాద్ కు తరలివస్తున్న నిరుద్యోగులను, యువతను భయభ్రాంతులకు గురిచేస్తూ, అక్రమ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. బీజేవైఎం కార్యకర్తలను, నిరుద్యోగులను అడ్డుకుంటూ క్రిమినల్ కేసులు పెడతామని బెదిరిస్తున్నారు. నిరుద్యోగుల పట్ల దురుసుగా, అసభ్యంగా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకునేలా హెచ్ఆర్సీని ఆశ్రయిస్తామన్నారు. ప్రభుత్వాన్ని నడిపించే వ్యక్తులు శాశ్వతం కాదని హెచ్చరిస్తున్నాం. శాంతియుతంగా జరుగుతున్న నిరుద్యోగుల ఉద్యమాన్ని అణచివేసే ప్రయత్నం మానుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హెచ్చరిస్తున్నాం. నాడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్.. గ్రూప్–1 ప్రిలిమ్స్ నిష్పత్తి 1:100 ప్రకారం ఇవ్వాలని కోరి, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక ఆ నిష్పత్తిని అమలు చేయకపోవడం దుర్మార్గం. గ్రూప్–2లో 2000, గ్రూప్–3లో 3000 ఉద్యోగాలు కల్పిస్తామని, జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, 25వేల పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఎందుకు అమలు చేయడం లేదు..? గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిరుద్యోగ యువతను అడ్డుకున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేడు ఫాంహౌస్ కే పరిమితయ్యారు. నేడు అదేదారిలో సీఎం రేవంత్ రెడ్డి వెళ్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 26 జిల్లాల్లో కలెక్టరేట్ల వద్ద బీజేవైఎం ఆధ్వర్యంలో నిరుద్యోగుల నిరసన దీక్ష జరిగింది. నిరుద్యోగుల సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై గవర్నర్ గారికి ఫిర్యాదు చేస్తాం అన్నారు.



## ప్రజాపాలనలో నిరుద్యోగులకు నిరసన తెలిపే హక్కులేదా : హరీశ్ రావు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః నిరుద్యోగులు మార్చ్ భాగంగా టీజీపీఎస్సు ముట్టడించిన నిరుద్యోగులు, విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేయడాన్ని మాజీ మంత్రి హరీశ్ రావు ఖండిచారు. హామీలు ఇచ్చి, మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా డిమాండ్ల సాధనే లక్ష్యంగా.. టీజీపీఎస్సీ వద్ద శాంతియుత నిరసన తెలియజేసేందుకు వెళ్తున్న విద్యార్థులు, నిరుద్యోగులు, విద్యార్థి సంఘాల నాయకులను ఎక్కడికక్కడ అరెస్టులు చేసి నిర్బంధించడం హేయమైన చర్య అన్నారు. ప్రజాపాలనలో శాంతియుతంగా నిరసన తెలియజేసే హక్కు కూడా నిరుద్యోగులకు లేదా అని ప్రశ్నించారు. తమ గోసను రిప్రజెంటేషన్ ద్వారా చెప్పుకునే అవకాశం కూడా లేదా అని నిలదీశారు. ఒక వైపు ప్రజా పాలన అని ప్రచారం చేసుకుంటూ నిరుద్యోగుల గొంతులను, హక్కులను రేవంత్ రెడ్డి సర్కార్ అణగదొక్కుతున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇది ముమ్మాటికీ ప్రజాపాలన కాదని, అప్రజాస్వామ్యపాలన అని దుయ్యబట్టారు. ఉద్యోగాల కోసం పుస్తకాలు పట్టుకొని చదవాల్సిన విద్యార్థులను నడిరోడ్డుకు ఈడ్చి ధర్నాలు, ఆందోళనలు చేసే దుస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిందని విమర్శించారు. ఎన్నికల ముందు హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖం తిప్పుకుంటే విద్యార్థులకు నిరుద్యోగులకు తోడు ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదన్నారు. సమస్యలు పరిష్కరించే దాక, డిమాండ్లు సాధించే దాకా వదిలిపెట్టేది లేదని చెప్పారు. విద్యార్థులు, నిరుద్యోగుల తరువున గొంతెత్తుతామని స్పష్టం చేశారు. నిర్విరామ పోరాటం చేస్తామన్నారు. విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు, నిరుద్యోగుల అరెస్టులను తక్షణం నిలిపివేయాలని డిమాండ్ చేశారు. నిర్బంధించిన వారిని, అరెస్టులు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలన్నారు

## అమాత్య పదవులకు

# ఆషాఢ గండం

## గవర్నర్ రాధాకృష్ణన్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ



- మంత్రివర్గ విస్తరణపై ఊపందుకున్న ఊహాగానాలు
- ఆశావహుల్లో మొదలైన దడ

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడునెలలు దాటిపోయింది. లోక్ సభ ఎన్నికల తర్వాత పెండింగ్ లో ఉన్న ఆరు మంత్రి పదవులు భర్తీ చేస్తారని ఆశావాహులు ఎదురు చూస్తూ వస్తున్నారు. సీఎం రేవంత్ ఐదు రోజులు ఢిల్లీలో ఉండి మంతనాలు జరిపినా మంత్రి పదవుల భర్తీ కొలిక్కి రాలేదు. ఇక తాజాగా ఆషాడం వస్తున్న నేపథ్యంలో ఆ భర్తీ మళ్లీ వాయిదా పడింది. ఆషాఢ మాసానికి ముందే అమాత్య యోగం వస్తుందని ఆశించిన నేతల ఆశలపై కాంగ్రెస్ అధిష్టానం నీళ్లు చల్లింది. ఇన్చార్జి గవర్నర్ రాధాకృష్ణన్తో సీఎం రేవంత్డి భేటీ తర్వాత మంత్రివర్గ విస్తరణపై ఊహాగానాలు ఊపందుకున్నాయి. రేవంత్ ఢిల్లీ పర్యటన నేపథ్యంలో ఢిల్లీ పర్యటన ముగిసిన వెంటనే విస్తరణ ఉంటుందని ప్రచారం జరిగింది. అయితే సీనియర్ నేతలు తమ అనుచరులకు, బంధువులకు మంత్రిపదవులు ఇవ్వాలని పట్టుబట్టారు. దీంతో అధిష్టానం విస్తరణ వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో విస్తరణ మళ్లీ ఎప్పుడు ఉంటుందో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. మంత్రివర్గంలో ఆరు మంత్రి పదవులతోపాటు డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్, పీసీసీ అధ్యక్షుల నియామకం పూర్తి చేసి పాలనపై దృష్టి పెడతారని భావించారు. రేవంత్ రెడ్డి ఒక లిస్టు తయారు చేసి హైకమాండ్ అనుమతి కోసం ఢిల్లీ వెళ్లారు. ఐతే తమ వారికి మంత్రి పదవులు ఇవ్వాలంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు సీనియర్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఓ జాబితా ఇవ్వడంతో ఏకాభిప్రాయం కుదరలేదు. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డితో సహా క్యాబినెట్ లో 12మంది మంత్రులు ఉన్నారు. ఐతే కొన్ని ఉమ్మడి జిల్లాలకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం దక్కలేదు. దీంతో ఆయా జిల్లాలకు చెందిన నేతలు మంత్రివర్గంలో చోటు ఆశిస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్‌తో పాటు గ్రేటర్ హైదరబాద్ లో ఒక్కరు కూడా మంత్రిగా లేరు. అదే విధంగా మైనార్టీలకు ప్రాతినిధ్యం దక్కలేదు. ఆరు మంత్రి పదవుల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి ప్రేమ్ సాగర్ రావు, నిజామాబాద్ జిల్లా నుంచి సుదర్శన్ రెడ్డి, నల్గొండ జిల్లా నుంచి రాజగోపాల్ రెడ్డి శ్రీహరి ముదిరాజ్ మరో ఇద్దరి పేర్లను రేవంత్ ప్రతిపాదించినట్లు సమాచారం. ఇక ప్రేమ్ సాగర్ రావుకు ఇవ్వాలని భట్టి, గడ్డం వివేక్ కు ఇవ్వాలని రేవంత్ ప్రతిపాదించినట్లు తెలుస్తుంది. రాజగోపాల్ రెడ్డికి ఇస్తే తన భార్యకు ఇవ్వాలని ఉత్తమ్, సీనియారిటీ నేపథ్యంలో నిజామాబాద్ సుదర్శన్ రెడ్డికి ఇవ్వాలని ప్రతిపాదన రాగా రాహుల్ కోటా కింద అదే జిల్లా నుండి మన్మోహన్, ఎస్టీ కోటా కింద నల్లగొండ నుండి బాలూ నాయక్ పేర్లు పరిగణనలోకి వచ్చాయి. ఈ వ్యవహారం అంతా గందరగోళంగా ఉండడంతో అధిష్టానం ప్రస్తుతానికి విస్తరణ పక్కన పడేసిందని తెలుస్తుంది

## కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్



తెలంగాణ బ్యూరోప్రతినిధి : నిరుద్యోగుల విషయంలో కాంగ్రెస్ పార్టీ డొల్ల వైఖరిని, అవకాశవాదాన్ని ఎండగడుతూ ఉద్యోగాల సాధన కోసం డిమాండ్ చేస్తున్న నిరుద్యోగులు, విద్యార్థి సంఘాల నాయకులు, వందల మంది విద్యార్థులపై పోలీసుల ద్వారా అణిచివేత కార్యక్రమాలని చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. శాంతియుతంగా నిరసన తెలిపేందుకు ప్రయత్నం చేసిన యువకులు నిరుద్యోగులను అరెస్టు చేయడాన్ని కేటీఆర్ తప్పుపట్టారు. ఉద్యోగాల భర్తీ, గ్రూప్స్ నోటిఫికేషన్లలోని సమస్యలు, జాబ్ క్యాలెండర్ వంటి అంశాల పైన టీజీపీఎస్సీ వద్ద శాంతియుతంగా నిరసన తెలిపి, ప్రభుత్వానికి తమ డిమాండ్లను తెలియజేయాలనుకున్న విద్యార్థి నాయకులను అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. ఎన్నికల ముందు ఇదే నిరుద్యోగులతో స్వయంగా తమ పార్టీ నాయకులు రాహుల్ గాంధీతో మూలాఖాత్లు ఏర్పాటు చేయించి, అనేక నిరసన కార్యక్రమాలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వంలోకి రాగానే వారిని అణచివేసే ప్రయత్నం చేస్తుందని కేటీఆర్ విమర్శించారు. కేవలం ఎన్నికలకు ముందు భావోద్వేగాలు రెచ్చగొట్టేందుకు నిరుద్యోగులను వాడుకొని ఈరోజు వారు డిమాండ్ చేస్తున్న న్యాయమైన అంశాలపైన కూడా నోరు మెదపడం లేదన్నారు. ప్రజా పాలన పేరును పదేపదే వల్లే వేసే కాంగ్రెస్ సర్కార్ జమానాలో యువకులకు, విద్యార్థులకు నిరసన తెలిపే అవకాశం కూడా ఇవ్వకుండా నియంతృత్వంతో వ్యవహరిస్తుందన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ చెప్పిన జాబ్ క్యాలెండర్ తేదీల గడువు అయిపోయిందని, వెంటనే ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. నిరుద్యోగులు చేస్తున్న అన్ని నిరసన కార్యక్రమాలకు భారత రాష్ట్ర సమితి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈరోజు అరెస్టు చేసిన విద్యార్థి నాయకులు నిరుద్యోగులు విద్యార్థులను బేషరతుగా విడుదల చేయాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## కాంగ్రెస్ ప్రభుత్వానికి నిరుద్యోగుల ఉసురు



**మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తమ సమస్యల పరిష్కారం కోసం టీజీపీఎస్సీ వద్ద నిరసన తెలువుతున్న నిరుద్యోగులను అరెస్టు చేయడం అమానుషమని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తున్నదని విమర్శించారు. ప్రగతి భవన్ కంచెలు బద్దలుకొట్టామని ప్రగల్భాలు పలికారని, ఇప్పుడు హైదరాబాద్ నగరమంతా కంచెలు పాతుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. నిరుద్యోగులు శాంతియుతంగా నిరసన తెలువుతాం అని చెప్పినా కాంగ్రెస్ ప్రభుత్వం అభద్రతా భావానికి లోనవుతున్నదని చెప్పారు. ఎన్నికల ముందు నిరుద్యోగులను రెచ్చగొట్టి వాడుకున్నారని విమర్శించారు. అధికారం చేతికి చిక్కాక ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీల గురించి ప్రశ్నిస్తే అణగదొక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రకటించిన పోస్టులకు అదనంగా ఒక్క పోస్టూ పెంచలేదన్నారు. గతంలో ఇదే నోటిఫికేషన్ను కుట్రపూరితంగా అడ్డుకున్నారని ఆరోపించారు.

## బీఆర్ఎస్‌కు మరో ఎమ్మెల్యే షాక్!



- వికెట్ నెంబర్ 7
- తెలంగాణ రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి
- కాంగ్రెస్ పార్టీ ఆపరేషన్ ఆకర్ష్ సక్సెస్ ఫుల్‌గా నడుస్తుందనే కామెంట్లు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఆపరేషన్ ఆకర్ష సక్సెస్ ఫుల్ గా నడుస్తుందనే కామెంట్లు వినిపిస్తున్నాయి. ఫలితంగా బీఆరెస్స్ వరుసగా వికెట్లు కోల్పోతోంది. ఇప్పటికే ఆరుగురు ఎమ్మెల్యేలు కారు దిగి హస్తం అందుకున్న నేపథ్యంలో.. మరో ఎమ్మెల్యే కూడా తాను రెడీగా ఉన్నట్లు ప్రకటించడం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. అవును... ఇప్పటికే ఆరుగురు ఎమ్మెల్యేలు కారు దిగిపోయిన సంగతి తెలిసిందే. మరోపక్క రాత్రికి రాత్రి ఆరుగురు ఎమ్మెల్సీలు హస్తాన్ని అందుకున్న పరిస్థితి. ఈ నేపథ్యంలో తాను కూడా కారు దిగి కాంగ్రెస్ లో చేరడానికి సిద్ధంగా ఉన్నట్లు మరో బీఆరెస్స్ ఎమ్మెల్యే ప్రకటించడం ఇప్పుడు వైరల్ గా మారింది. మరోపక్క ఈయన పార్టీ మారితే దూకేస్తానంటూ ఓ కార్యకర్త సెల్ టవర్ ఎక్కాడు!

తాజాగా గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నారట. ఈ మేరకు ఆయనకు అటు నుంచి లైన్ క్లియర్ అయ్యిందని చెబుతున్నారు. దీంతో... తాను పార్టీ మారబోతున్నట్లు అనుచరుల భేటీలో వెల్లడించారు బీఆరెస్స్ ఎమ్మెల్యే. మరోపక్క ఆయన కాంగ్రెస్ లో చేరిక విషయంలో తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయని తెలుస్తుంది. ఇందులో భాగంగా... ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరిన గద్వాల్ జడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య... కాంగ్రెస్ లోకి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి రాకను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇదే సమయంలో పలువురు స్థానిక నేతలూ సరితకు వంతపాడుతున్నారని అంటున్నారు. మరోపక్క సరిత అనుచరులు సెల్ టవర్ ఎక్కి దూకేస్తామంటూ హెచ్చరికలు జారీ చేశిన పరిస్థితి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఎంటరయ్యారు.

ఇందులో భాగంగా సరిత తిరుపతయ్యతో భేటీ అయ్యి... కృష్ణమోహన్ రెడ్డి పార్టీలో చేరినప్పటికీ... మీకు సముచిత స్థానం ఇస్తామని భరోసా ఇచ్చినట్లు చెబుతున్నారు. ఇలా రేవంత్ నచ్చ చెప్పడంతో కాంగ్రెస్ లోకి కృష్ణమోహన్ ఎంట్రీకి లైన్ క్లియర్ అయ్యిందని.. ఇక కండువా కప్పుకోవడమే తరువాయని అంటున్నారు. సెల్ టవర్ ఎక్కిన అభిమాని!: గద్వాల్ ఎమ్మెల్యే, బీఆరెస్స్ నేత కృష్ణమోహన్ రెడ్డి కాంగ్రెస్ లో చేరడాన్ని జడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య అభిమాని ప్రసాద్ (25) ఏకంగా సెల్ టవర్ ఎక్కి వినూత్న రీతిలో నిరసన తెలిపాడు. కృష్ణమోహన్ ని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటే.. తాను టవర్ పై నుంచి దూకేస్తానని బెదిరించాడు. అనంతరం అతడిని పోలీసులు వచ్చి నచ్చచెప్పి దింపారు!

## తెలంగాణ శాసన మండలి మనుగడకు ప్రమాదం

**బీఆర్ఎస్ సీనియర్ నేత బోయినపల్లి వినోద్ కుమార్**



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ శాసన మండలి మనుగడకు ప్రమాదం ఏర్పడిందని మాజీ ఎంపీ, బీఆర్ఎస్ సీనియర్ నేత బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. శాసన మండలి పూర్తిగా రద్దు అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఆర్టికల్ 169 ప్రకారం శాసన మండలిలో సీట్లు 40కంటే తక్కువ ఉండకూడదని చెప్పారు. ఆర్టికల్ 171 ప్రకారం శాసనసభ సీట్లలో 1/3 వంతు కౌన్సిల్ సభ్యులు ఉండాలి.. కానీ ప్రస్తుతం శాసన మండలి ఉనికి ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆంగ్లో ఇండియన్ ఎమ్మెల్యేను తొలగించడం వల్ల అసెంబ్లీలో సభ్యుల సంఖ్య 119కి తగ్గిందని అన్నారు. ఇప్పుడు రాజ్యాంగ నిబంధనల ప్రకారం 1/3 అంటే కౌన్సిల్ సంఖ్య 39కి పడిపోయిందని దీంతో తెలంగాణ కౌన్సిల్ మనుగడ ప్రమాదంలో పడిందని అన్నారు. తెలంగాణ శాసన మండలి కొనసాగాలంటే అసెంబ్లీ స్థానాల సంఖ్య పెరగాలని చెప్పుకొచ్చారు. ఏపీ సీఎం చంద్రబాబు ప్రస్తుతం కేంద్రంలో కీలకంగా ఉన్నారని గుర్తుచేశారు. తెలుగు రాష్ట్రాల సీఎంలు అసెంబ్లీ సీట్ల సంఖ్య పెంచడానికి కృషి చేయాలని కోరారు. తెలంగాణ ఆస్తుల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి కాంప్రమైజ్ కావొద్దని కోరారు. శాసన సభ సీట్లను పెంచాలని ఏపీ పునర్విభజన చట్టం సెక్షన్ 26లో స్పష్టంగా ఉందన్నారు. ఈ అంశం కోసం తాము ప్రధానమంత్రి నరేంద్రమోదీని, లా మినిస్టర్ను కలిసి చాలాసార్లు కోరామని కానీ మోదీ ఈ అంశాన్ని దాట వేశారని గుర్తుచేశారు. కానీ అదే మోదీ కాశ్మీర్లో సీట్లను పెంచుకోలేదా అని బోయినపల్లి వినోద్ కుమార్ ప్రశ్నించారు.

### తెలంగాణలో తప్ప కేసీఆర్‌ను

## ఎక్కడ గుర్తు పడుతారు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణలో తప్ప ఎక్కడా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను గుర్తు పట్టరని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఆయన సీఎల్పీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. బీఆర్ఎస్ లో ఉండలేక రేవంత్ రెడ్డి పై నమ్మకంతో ఆరుగురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్లో చేరారన్నారు. కేటీఆర్ రాజ్యాంగం గురించి ఇప్పుడు మాట్లాడుతున్నారని.. ఫిరాయింపులకు పాల్పడింది ముందు మీరు కాదా? అని ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు. దేశం కోసం త్యాగాలు చేసిన కుటుంబం రాహుల్ గాంధీదని పేర్కొన్నారు. ఆనాడు ప్రగతి భవన్లో చేర్చుకున్నప్పుడు ఎటు పోయిందీ నిజాయతి అని ప్రశ్నించారు. ఫామ్ హౌస్లో కూర్చొని కేసీఆర్ కాహానీలు చెప్తున్నాడని ఆది శ్రీనివాస్ విమర్శించారు. కొద్ది రోజుల తర్వాత ఫామ్ హౌస్కు ముఖ్యమంత్రిని అంటాడని ఎద్దేవా చేశారు. అధికారం మీద కేసీఆర్కు యావ తగ్గలేదన్నారు. ఇంకా ఊహల్లో భ్రమల మధ్య ఉన్నాడన్నారు. బీఆర్ఎస్ ఓడితే మహారాష్ట్ర రైతులు బాధపడుతున్నారని అంటాడని.. అసలు అక్కడ బీఆర్ఎస్ శాఖ కూడా లేదని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. రైతు బంధు పేరిట 20 వేల కోట్లు కొండలు, గుట్టలకు ఇచ్చాడన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్ష పాతి అని పేర్కొన్నారు. ఏకకాలంలో కెణమాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదన్నారు. రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్కు లేదన్నారు. ఆగస్ట్ 15 లోవు రుణమాఫీ చేసి చూపిస్తామని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.

## బీజేపీతో చేతులు కలిపితే కవిత ఎందుకు జైల్లో ఉంటది..?



తెలంగాణ బ్యూరోప్రతినిధి: బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ భారతీయ జనతా పార్టీతో కాంప్రమైజ్ అయితే ఎమ్మెల్సీ కవిత ఎందుకు జైల్లో ఉంటది..? అని బీఆర్ఎస్ పార్టీ నాయకులు పటోళ్ల కార్తీక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించారు. బీజేపీతో కేసీఆర్ కుమ్మక్కు అయ్యాడని కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యాఖ్యానించడం సరికాదని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ భవన్లో పటోళ్ల కార్తీక్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో కవితను తప్పించేందుకు బీజేపీతో లాలూచిపడ్డారు. ఈ కేసు నుంచి బిడ్డను తప్పించడానికి పార్లమెంట్ ఎన్నికలలో కేసీఆర్ బీజేపీతో కాంప్రమైజ్ అయిండు అని కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేస్తుంది. కవిత జైల్లో ఉండి 120 రోజులు దాటుతుంది. బీజేపీతో కాంప్రమైజ్ అయి ఉంటే కవిత జైల్లో ఎందుకు ఉంటది. పనికట్టుకుని కేసీఆర్పై బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అక్కసు వెళ్లగక్కుతున్నాయి. ఈ రెండు జాతీయ పార్టీల వ్యవహారశైలిని ప్రజలు గమనిస్తున్నారని కార్తీక్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రజల శ్రేయస్సు కోరే కవచం బీఆర్ఎస్ పార్టీ. బీజేపీతో పని చేసేందుకు బీఆర్ఎస్ సిద్ధంగా లేదు. టీడీపీని వాడుకుంటూ తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీని ఇబ్బంది పెడుతుంది కాంగ్రెస్ పార్టీ. తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టుపెడుతున్నారు. తెలంగాణ ప్రజలను వంచిచొద్దు. తెలంగాణకు గొప్ప చరిత్ర ఉంది. తెలంగాణ ఆత్మగౌరవం కోసం ఎన్నో పోరాటాలు చేశారు. ఈ రెండు జాతీయ పార్టీలకు భవిష్యత్లో తప్పకుండా రాజకీయ శిక్ష పడుతుందన్నారు కార్తీక్ రెడ్డి. రాజకీయాల్లో చాలా విచిత్రాలు చూస్తాం. అన్నింటి కంటే పెద్ద విచిత్రం రాష్ట్రంలో జరుగుతుంది. అదేంటంటే సిద్ధాంతపరంగా వైరుధ్యాలు కలిగిన రెండు జాతీయ పార్టీలు రాష్ట్రంలో ఎలా పొత్తులో ఉన్నాయనేది. తెలంగాణలో బీజేపీ కాంగ్రెస్ పొత్తు నడుస్తోంది. తెలంగాణ ప్రయోజనాలను తాకట్టుపెట్టి స్వార్థ రాజకీయాలకు పాల్పడుతున్నారు. బీజేపీ పరోక్షంగా ప్రత్యక్షంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలుకుతోంది. పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు వెలువడి నిన్నటికి నెల అవుతుంది. ఈ నెల రోజుల్లోనే రాష్ట్ర ప్రయోజనాలను తుంగలో తొక్కాయి. ఫలితాలు వచ్చిన వారం పది రోజుల్లోనే కేబినెట్ మినిస్టర్ అయిండు కిషన్ రెడ్డి. మంచి చేయకుండా తెలంగాణ ఆస్తి అయిన సింగరేణి బొగ్గు గనులను వేలం వేశారు. నిజానికి కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజల పట్ల అనుకూలత ఉంటే బొగ్గు గనుల వేలాన్ని ఆపేది ఉండే. కేసీఆర్ ఆపినట్లే కాంగ్రెస్కు శక్తి ఉండే. కానీ కాంగ్రెస్ పార్టీ ఆ పని చేయలేకపోయిందని పటోళ్ల కార్తీక్ రెడ్డి పేర్కొన్నారు.

## శ్యాం ప్రసాద్ ముఖర్జీ స్ఫూర్తి దాత



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: శ్యాం ప్రసాద్ ముఖర్జీ స్ఫూర్తిదాత అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్ రావు అన్నారు. డా.శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతిపాదించిన ఏక్ పేడ్ మా కే నామ్, హెల్త్ ఇండియా, క్లీన్ ఇండియా కార్యక్రమాలలో భాగంగా శంషుగూడ ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటి, ఎల్లమ్మ చెరువును సందర్శించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ,అసెంబ్లీ ఇంచార్జ్ రవి కుమార్ యాదవ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కంటెస్టెడ్ కార్పొరేటర్ సురభి రవీందర్ రావు. భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు, డా.శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలలో భాగంగా ఏక్ పేడ్ మా కే నామ్ పేరుతో శంశిగూడ ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటడం క్లీన్ ఇండియా, హెల్త్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ఎల్లమ్మ చెరువును సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చుట్టుపక్కల కాలనీల డ్రైనేజీ చెరువులో కలవడం వల్ల విపరీతమైన దుర్గంధపు వాసన, చెరువు శుభ్రం చేయకపోవడం వలన గుర్రపు డెక్క చేరి సాయంత్రం దోమల వలన చుట్టుపక్కల కాలనీల ప్రజలు ,చిన్న పిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అని, అలాగే ఆగిపోయిన పైప్ లైన్ పనులు పూర్తి చేయాలని, మరియు మహంకాళి నగర్‌లో కాలనీ రోడ్డుకు నిధులు మంజూరైన ఇంతవరకు పూర్తి చేయలేదని ఇలా పలు సమస్యలు స్థానిక కాలనీ వాసులు మా దృష్టికి తీసుకువచ్చారని, ప్రజల కోసం, ప్రజా సమస్యలపై పోరాడడానికి భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలువుతూ వీలైనంత త్వరలో సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేలా చూస్తామని హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ మణిభూషణ్, బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా సెక్రటరీ చెన్నమనేని స్రవంతి, రామరాజు, నరేందర్ రెడ్డి ,కమలాకర్ రెడ్డి, నర్సింగ్ యాదవ్, నరసింహ చారి, అరుణ్ కుమార్, కేశవులు, నర్సింగ్ రావు, భూపాల్ రెడ్డి రఘు, గోపాల్ రావు, బాలు యాదవ్, సాయి ,నరేష్, సురేష్, సుధాకర్, నరసింహ చారి , భాస్కర్ రెడ్డి,,విష్ణువర్ధన్ రెడ్డి, మధుసూదన్, శ్రీనివాసులు ,చాంద్, రాజు, నరసింహ మొదలగు వారు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల సమస్యలు పరిష్కరించుకోవాలి




తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాష్ట్ర ప్రయోజనాల కోసం రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూర్చోని సానుకూలంగా చర్చించుకోవాలన్నారు సీపీఐ నేత నారాయణ. ఎవరో రెచ్చగొడితే రెచ్చిపోవాల్సిన పనిలేదన్నారు. జూలై 6న హైదరాబాద్ ప్రజాభవన్ వేదికగా రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు భేటీ కానున్నారు. ఇది ఒక శుభదినం అని అభివర్ణించారు. ఈ కీలక సమావేశం నేపథ్యంలో సీపీఐ నేత నారాయణ కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. తెలుగు మాట్లాడే ప్రజల క్షేమం కోరాలన్నారు. విభజన చట్టంలో పేర్కొన్న విధంగా ఏ రాష్ట్రానికి రావల్సిన ప్రయోజనాలను సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఏ రాష్ట్రం హక్కులను వారు కాపాడుకుంటూనే సామరస్యంగా సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. పోలవరం, నీటి తగాదాలపై కూడా స్పందించారు. భద్రాచలంలో ముంపు ప్రాంతాలకు సంబంధించిన అంశాలను కూడా సున్నితంగా చర్చించి పరిష్కరించుకోవాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ నీటి సమస్యలు ఉండేవని, అయితే అవి అంతర్గతంగా ఉండేవని గుర్తు చేశారు. అయితే మారిన రాజకీయ, ప్రాంతీయ పరిస్థితుల దృష్ట్యా బహిర్గతం అయిందన్నారు. తెలంగాణ, ఆంధ్రా భౌగోళికంగానే విడిపోయిందన్నారు. అయితే తెలుగు మాట్లాడే వారు కలిసే ఉన్నట్లు చెప్పారు. ఒకప్పుడు సెంటిమెంట్ పనిచేసిందని, కానీ సెంటిమెంట్ ఎల్లవేళలా పనిచేయదు, ఉండాల్సిన అవసరం కూడా లేదన్నారు. ఇది తాత్కాలికమే తప్ప శాశ్వత రాజకీయ పరిష్కారం కాదని చెప్పారు. పరిష్కారం అవ్వని విభజన హామీలపై కేంద్ర ప్రభుత్వంపై ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఒత్తిడి తీసుకురావాలన్నారు. అప్పుడే సమస్య పరిష్కారం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ భేటీ గురించి ఒక్కొక్కరు ఒక్కోరకంగా మాట్లాడుకుంటారని వాటిని పట్టించుకోనవసరం లేదని అన్నారు.

# కేసీఆర్ చెప్పింది రేవంత్ రెడ్డి చేస్తున్నారా?



- కాంగ్రెస్ గెలిస్తే.. తెలంగాణ సీఎం ఢిల్లీలోనే
- పాలన వదిలేసి..పెద్దల చుట్టూ చక్కర్లు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః గతంలో కేసీఆర్ అన్నదే ఇవుడు నిజం అవుతోందా. రేవంత్ రెడ్డి కేసీఆర్ మాటలనే వాస్తవం చేస్తున్నారా. రేవంత్ రెడ్డి తెలంగాణా సీఎం. ఆయన పార్టీ కాంగ్రెస్. దాని అధినాయకత్వం ఢిల్లీలో ఉంది. ఆ విధంగా చూస్తే అధినాయకత్వం తో చర్చలు జరపడానికి సీఎం వెళ్లడాన్ని ఎవరూ తప్పుపట్టరు. కానీ అది శృతి మించిపోయింది రేవంత్ రెడ్డి విషయంలో అని అంటున్నారు. ఆయన అధికారం చేపట్టి జూలై మొదటి వారానికి అచ్చంగా ఏడు నెలలు అవుతోంది. ఈ ఏడు నెలలలో రేవంత్ రెడ్డి ఎన్ని సార్లు ఢిల్లీ వెళ్లారో విపక్షం లెక్కతో సహా వివరించి చెబుతోంది. ఒక విధంగా ఆయనను ఢిల్లీ సీఎం అని ఎన్నికల ప్రచారంలో కేసీఆర్ ఎందుకు అన్నారో కూడా గుర్తు చేస్తోంది బీఆర్ఎస్ గెలిస్తే తెలంగాణాలోనే సీఎం ఉంటారని అదే కాంగ్రెస్ గెలిస్తే సీఎం ఢిల్లీలో ఉంటారని ఢిల్లీ వారే రిమోట్ కంట్రోల్ ద్వారా ప్రభుత్వాన్ని నడువుతారు అని కేసీఆర్ పదే పదే ఎన్నికల ప్రచారంలో చెప్పారు. ఒక విధంగా తెలంగాణా ప్రజల ఆత్మగౌరవాన్ని తట్టిలేపడానికే కేసీఅర్ ఈ పదజాలాన్ని అప్పట్లో ఉపయోగించారు. అయితే ఇవుడు సరిగ్గా రేవంత్ రెడ్డి అదే చేస్తున్నారు అని అంటున్నారు. అదెలా అంటే ఆయన సీఎం అయిన ఏడు నెలల కాలంలో ఏకంగా పదుల సంఖ్యలోనే వెళ్లారని అంటున్నారు. ఈ విషయంలో ఆయన రికార్డుని బద్దలు కొట్టారు అని అంటున్నారు. తెలంగాణాలో మూడు కోట్ల మంది ప్రజలు ఎన్నుకున్న సీఎం రేవంత్ రెడ్డి అన్ని సార్లు ఢిల్లీకి వెళ్ళడం అవసరమా అని చర్చ సాగుతోంది. ఎంత హై కమాండ్ ఢిల్లీలో ఉన్న ప్రతీ చిన్న విషయానికి ఢిల్లీ వెళ్లాల్సిన అవసరం ఉందా అని ప్రశ్నిస్తున్న వారూ ఉన్నారు. రేవంత్ రెడ్డి తో పాటుగానే కర్ణాటకలో కూడా కాంగ్రెస్ సీఎం గా సిద్ధరామయ్య ఉన్నారు. ఆయన అవసరం అయినప్పుడే ఢిల్లీకి వెళ్తున్నారు. మిగిలిన సమయం అంతా తన పని తాను చేసుకుంటున్నారు. ఇక రేవంత్ రెడ్డి అధినాయకత్వం మెప్పు కోసమే ఢిల్లీ పదే పదే వెళ్తున్నారా అన్న చర్చ నడుస్తోంది. అదే టైంలో ఢిల్లీ పెద్దలను మంచి చేసుకుంటే తన సీఎం పదవి పది కాలల పాటు పదిలంగా ఉంటుందని భావిస్తున్నారా అన్న చర్చ కూడా సాగుతోంది. అయితే ప్రతీ విషయాన్ని స్థానికంగా ఉన్న ప్రజలు గమనిస్తున్నారు అన్నది రేవంత్ రెడ్డి మరచిపోతున్నారు అని అంటున్నారు. పార్టీల వరకూ చూస్తే హై కమాండ్ ఢిల్లీలో ఉంటే ఉండొచ్చు కానీ ప్రజాస్వామ్యంలో అసలైన హై కమాండ్ ప్రజలు అన్న సంగతిని గుర్తించాలని అంటున్నారు.అలా కాకుండా కేవలం తమ సొంత రాజకీయ ప్రయోజనాల కోసం అధినాయకత్వంతో భేటీల మీద భేటీలు వేస్తే రేవంత్ రెడ్డి ఇమేజ్ కూడా ఇబ్బందుల్లో పడుతుంది అని అంటున్నారు. మరో వైపు చూస్తే తెలంగాణాను పాలించేది రేవంత్ రెడ్డి కాదు ఢిల్లీ పెద్దలే అన్నది జనంలో బలపడితే అది కాంగ్రెస్ కి కూడా డ్యామేజ్ చేసేదిగా మారుతుంది అని అంటున్నారు. పీసీసీ కొత్త చీఫ్ ని నియమించడం కోసం చర్చలు అని అంటున్నారు. అలాగే ఆరుగురు కొత్త మంత్రులను తీసుకోవాలన్న దాని మీద ఎన్ని సార్లు చర్చిస్తారు అన్నది కూడా రాజకీయ వర్గాలలో డిస్కషన్ గా ఉంది. పాలన చేయాల్సిన సీఎం ఉండాల్సింది సచివాలయంలో కదా అని అంటున్నారు. అలా సీఎం సెక్రటేరియట్ కి వెళ్లడం లేదు, మంత్రులు ప్రజలలోకి వెళ్లడం లేదు అన్న విమర్శలు వస్తున్నాయి. ఈ విధంగా కనుక ఢిల్లీ టూర్ పెట్టుకుంటూ ఉంటే కేరాఫ్ ఢిల్లీగానే రేవంత్ రెడ్డి మారిపోతారని అది బీఆర్ ఎస్ భారీ అడ్వాంటేజ్ గా తీసుకుంటుందని అంటున్నారు. ఆ మీదట ఏమి చేసినా ఇబ్బందిని కోరి తెచ్చుకోవడమే అవుతుంది అని అంటున్నారు. కాంగ్రెస్ ఏలుబడిలో ప్రజలకు రిమోట్ కంట్రోల్ వ్యవస్థ ఉంది అన్నది కనుక జనంలోకి వెళ్తే డేంజర్ సిగ్నల్ గానే ఉంటుంది అని అంటున్నారు. అంతే కాదు కేసీఆర్ ఇలాంటి వాటిని తీసుకుని జనంలోకి భావోద్వేగం కలిగించే ప్రయత్నం తప్పకుండా చేసి తీరుతారు అని అంటున్నారు. సో రేవంత్ ఢిల్లీ టూర్లకు కాస్తా గ్యాప్ ఇస్తూంటే మంచిదన్న సూచనలు వస్తున్నాయి.

## రాజ్యాంగాన్ని ప్రజలే రక్షించుకోవాలి : పబ్బతి శ్రీకృష్ణ



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్న బీజేపీకి తగిన గుణపాఠం తప్పదని మాల మహానాడుజాతీయ అధ్యక్షుడు పబ్బతి శ్రీకృష్ణ హెచ్చరించారు. 2024 పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బిజెపి. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే రాజ్యాంగాన్ని మారుస్తామన్నారు అన్నట్లుగానే మొదటి పార్లమెంట్ సమావేశాల్లో నే దేశంలోని క్రిమినల్ చట్టాల్లో సాధారణ ప్రజల కు విరుద్ధమైన మూడురకాల చట్టాలు మూజువాణి ఓటుద్వార తమకు తామే ఒప్పుకొన్న తర్వాత రాష్ట్ర పతికి పంపించడం వెంటనే అమల్లోకి రావడం కచ్చితంగా ప్రజల ప్రజాస్వామిక హక్కులను రాజ్యాంగాన్ని నాశనం చేస్తున్నరు. కొత్త రకమైన భయంకరమైన చట్టాలన్నీ పాలకులకు పోలీసుల కు అనుకూలమైనవి.ముఖ్యంగా నెల రోజులు ఒక ఆరోపణ ఎదుర్కొంటున్న వ్యక్తిని నెల రోజులు పోలీసుల కష్టడిలో ఉండాలని చెప్పడమంటే వ్యక్తి స్వేచ్ఛ ను మానవ హక్కులను ఉల్లంఘించడమే నిరుపేదలను ప్రజాస్వామిక వాధులను పూర్తిగా అణిచివేయడమే అందుకే ప్రజాస్వామికంగా ఓట్ల ద్వార వివిధ రకాల నిరసన ద్వార కోల్పోయిన హక్కులను రక్షించుకోవాలని పబ్బతి శ్రీకృష్ణ విజ్ఞప్తి చేశారు.భారతీయ జనతా పార్టీ కూటమి తెచ్చిన అప్రకటిత నిర్బంధాన్ని ప్రజలే ప్రతిఘటించాలని లేదంటే ప్రజలు చివరకు తమ ఉనికి కోల్పోతారని శ్రీకృష్ణ అభిప్రాయపడ్డారు.

# కదలనున్న జగన్నాథ రథచక్రాలు

## ప్రపంచంలోనే అతి ప్రాచీనమైన రథయాత్ర

## అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ఈ ఆలయం ప్రతీక



ఆషాఢ శుద్ధ విదియ నాడు మోక్ష క్షేత్రమైన "పూరీ" లో జగన్నాధ బలభద్ర సుభద్ర రధయాత్ర అత్యంత వైభవం గా జరుగుతుంది. జగత్ప్రసిద్ధమైన ఈ రధయాత్ర పరమ పావనం. "రధస్థం వామనం ద్రుష్ట్వా పునర్జన్మ న విద్యతే " రధాన్న ఉన్న వామనుని చుసిన వారికి పునర్జన్మ ఉందదు .
ఈ రోజునే శ్రీ రాముని రథోత్సవం అని ధర్మశాస్త్ర వచనం ! విష్ణువునకు అత్యంత ప్రీతికరమైన రోజు ఇది .
హరె రామ హరె రామ రామ రామ హరె హరె హరె కృష్ణ హరె కృష్ణ కృష్ణ కృష్ణ హరె హరె !
శ్రీ జగన్నాధ స్వామి రధయాత్ర – 3 ఆషాఢ శుద్ధ విదియ నాడు మోక్ష క్షేత్రమైన "పూరీ" లో జగన్నాధ బలభద్ర సుభద్ర రధయాత్ర అత్యంత వైభవం గా జరుగుతుంది. జగత్ప్రసిద్ధమైన ఈ రధయాత్ర పరమ పావనం. "రధస్థం వామనం ద్రుష్ట్వా పునర్జన్మ న విద్యతే " ు రధాన్న ఉన్న వామనుని చుసిన వారికి పునర్జన్మ ఉందద ు . ఈ రోజునే శ్రీ రాముని రథోత్సవం అని ధర్మశాస్త్ర వచనం ! విష్ణువునకు అత్యంత ప్రీతికరమైన రోజు ఇది .
హరె రామ హరె రామ రామ రామ హరె హరె హరె కృష్ణ హరె కృష్ణ కృష్ణ కృష్ణ హరె హరె !

**ఆషాఢ మాసం వచ్చిందంటే చాలు... ప్రపంచంలోనే అతి ప్రాచీనమైన రథయాత్ర గురించిన కబుర్లు మొదలైపోతాయి. ఆ జగన్నాథుని ప్రత్యక్షంగా దర్శించుకునేందుకు, ఆయన రథం మీద ఒక చేయి వేసేందుకు లక్షలాది ప్రజలు పూరీక్షేత్రానికి చేరుకుంటారు. ఆషాఢశుద్ధ విదియ నుంచి తొమ్మిదిరోజుల పాటు జరిగే ఈ పర్వదినాలలో వైష్ణవభక్తుల సంబరాలకు అంతు ఉండదు. హైందవ క్షేత్రాలలో పూరీకి ఉన్న ప్రాముఖ్యత అంతాఇంతా కాదు. చార్‌ధామ్ యాత్ర పేరుతో బదరీనాథ్, ద్వారక, రామేశ్వరాలతో పాటుగా పూరీకి కూడా చోటు ఉంది. అందుకే పూరీ క్షేత్రాన్ని త్రిమతాచార్యులైన శంకర, రామానుజ, మధ్వాచార్యులతో పాటుగా గురునానక్, తులసీదాసు, చైతన్యమహాప్రభు వంటి మహామహులెందరో దర్శించినట్లు చరిత్ర పేర్కొంటోంది. సహజంగానే ఇంతటి ప్రాచుర్యం ఉన్న పూరీక్షేత్రం రథయాత్ర సమయంలో మరింత శోభని సంతరించుకుంటుంది.**


వేల సంవత్సరాల చరిత్ర: పూరీ జగన్నాథుని క్షేత్ర మహిమ ఈనాటిది కాదు. పురాణాలలో సైతం ఈ జగన్నాథుని మహిమను వర్ణించి తరించారు. ఈ పురాణ గాథల ప్రకారం ఇంద్రద్యుమ్నుడనే రాజుకి ఒకనాడు కలలో విష్ణుమూర్తి కనిపించి నీలాచల పర్వతం మీద తనకి ఒక దేవాలయాన్ని నిర్మించమనీ, ఆ ఆలయ నిర్మాణం పూర్తయిన తరువాత తాను 'దారు' (దుంగ) రూపంలో పూరీ తీరానికి చేరుకుంటాననీ చెప్పాడట. ఆ ఆజ్ఞ ప్రకారమే ఇంద్రద్యుమ్నుడు బ్రహ్మాండమైన ఆలయాన్ని నిర్మించాడు. విష్ణుమూర్తి ఆనతి ఇచ్చిన మేరకు నిజంగానే శంఖుచక్రాల వంటి గుర్తులతో ఒక దారుబ్రహ్మ పూరీనగర తీరానికి చేరుకుంది.

### విగ్రహ తయారీ

ఆ దారుకి విగ్రహ రూపాన్ని ఇచ్చేందుకు సాక్షాత్తూ దేవతల శిల్పి అయిన విశ్వకర్మే ఒక మానవునిగా ముందుకు వచ్చాడు. అయితే ఆ విశ్వకర్మ ఒక షరతుని ఉంచాడట. తను ఏకాంతంగా ఆ శిల్పాలను చెక్కే పనిలో ఉంటాననీ, ఆ పని పూర్తయి తనంతట తానుగా బయటకు వచ్చేంతవరకూ ఎవ్వరూ లోపలకి రాకూడదన్నదే ఆ షరతు. అయితే రెండు వారాలు గడిచిన తరువాత ఉత్సుకతను నిలువరించుకోలేని ఇంద్రద్యుమ్నుడు ఆ తలుపులు తెరిచి చూశాడట. ఇంకేముంది! సగం మాత్రమే పూర్తయిన శ్రీకృష్ణ, సుభద్ర, బలరాముల విగ్రహాలు కనిపించాయి. రాజుగారు తన మాట తప్పినందుకుగాను విశ్వకర్మ అదృశ్యమైపోయాడు. అప్పటి నుంచి గర్భాలయంలో అదే రీతిలో విగ్రహాలను ఆరాధిస్తూ వస్తున్నారు.

### ఎలా చూసినా ప్రత్యేకమే!:

పూరీ జగన్నాథుని ప్రత్యేకతలు ఒకటీ రెండూ కాదు. అసలు ఆ విగ్రహాలే తొలి ప్రత్యేకత. ఈ విగ్రహాలు చిత్రమైన రూపంలో ఉండటం వెనుక ఒక ఐతిహ్యాన్ని చెప్పుకున్నప్పటికీ, స్థానిక తెగలు ఆరాధించే రూపంలో ఈ మూర్తులు ఉండటం ఒక విశేషం. దానికి అనుగుణంగా జగన్నాథుని చరిత్రలో ఆయనను ఆదిమజాతివారు ఆరాధించుకున్న ప్రస్తావనలు కూడా కనిపిస్తాయి. అంటే ఈ దైవం అందరివాడన్న మాట! ఇక ప్రతి 12 లేక 19 సంవత్సరాలకు ఓసారి 'నవకళేబర' పేరుతో ఈ దారు విగ్రహాల స్థానంలో కొత్త విగ్రహాలను ఉంచడం మరో విశేషం.సాధారణంగా ఎక్కడన్నా రథయాత్ర జరిగినప్పుడు ఉత్సవ విగ్రహాలను ఊరేగించడం ఆనవాయితీ. కానీ అందుకు విరుద్ధంగా సాక్షాత్తూ మూలవిరాట్టులే రథయాత్రకు కదిలిరావడం ఒక అద్భుతం. ఇక స్వామివారు సతీసమేతంగా కాకుండా అన్నాచెల్లెల్లతో గర్భాలయంలో కొలువై ఉండటం విచిత్రం. అరుదైన ఈ విషయాన్ని జీర్ణించుకోవడం కష్టం కాబట్టి చాలామంది భక్తులు సుభద్ర అంటే శ్రీకృష్ణుని అష్టభార్యలలో ఒకరని అపోహపడుతూ ఉంటారు.



### రథయాత్ర!:

రథయాత్రలో భాగంగా ఉన్నతమైన రథాల మీద జగన్నాథుడు, బలరాముడు, సుభద్రలు... సమీపంలోని గుండిచా అనే మరో ఆలయానికి బయల్దేరి వెళతారు. గుండిచా మందిరం వారి పిన్నిగారి స్వస్థలమనీ, జగన్నాథుని ఉద్యానవనమనీ ప్రతీతి. ఆషాఢశుద్ధ దశమి వరకూ ఆ ఆలయంలో విశ్రమించిన జగన్నాథుడు తన గర్భాలయానికి తిరుగు ప్రయాణం కట్టడంతో రథయాత్ర పండుగ ముగుస్తుంది. ఈ కాలంలో వీలైనంతమంది భక్తులు పూరీని చేరుకుని, వివిధ అవతారాలలో కొలువై ఉండే శ్రీకృష్ణుని దర్శించుకుంటారు. ఇక సాధ్యంకానివారు తమ తమ ప్రాంతాలలోనే జగన్నాథ రథయాత్రను పోలి ఉండే రథయాత్రలను సాగించి, ముచ్చటను తీర్చుకుంటారు.

**మన దేశము లో నాలుగు దిక్కుల పవిత్ర పుణ్యక్షేతాలను ' చార్ ధామ్' గా పిలుస్తారు . ఉత్తరాన – బదరీ, దక్షినాన – రామేశ్వరము , పడమరన – ద్వారక ,తూర్పున – పూరీ క్షేత్రాలు ఉన్నాయి .**

ఆలయ ఆధ్వర్యంలో జరిగే ఉత్సవాలన్నింటికల్లా ముఖ్యమైనది, భారతదేశంలో అత్యంత ప్రసిద్ధి గాంచినది పూరీ జగన్నాథ రథయాత్ర. ఈ ఉత్సవం ప్రతీ సంవత్సరం జూన్ లేదా జులై నెలల్లో ఆషాడ శుద్ధ విదియ నుండి ) నిర్వహిస్తారు. ఈ రథయాత్రలో శ్రీకృష్ణుడు, బలరాముడు, సుభద్ర విగ్రహాలను పూరీ వీధుల్లో ఊరేగిస్తారు. రథం సుమారు 45 అడుగుల ఎత్తు, 35 చదరపు అడుగుల వైశాల్యం కలిగి ఉంటుంది. దీనికి ఏడు అడుగుల వ్యాసం కలిగిన 16 చక్రాలు ఉంటాయి.దాదాపు నాలుగు వేల మంది భక్తులు కలిసి ఈ రథాన్ని లాగుతారు. ఈ ఉత్సవాన్ని తిలకించడానికి భారతదేశం నలుమూలల నుంచి భక్తులు విశేషంగా తరలి వస్తారు. ప్రతి యేటా కొత్త రథాన్ని తయారు చేయడం ఇక్కడి ప్రత్యేకత.

గర్భగుడిలో త్రిమూర్తులుగా పిలిచే జగన్నాథ్, బలభద్ర మరియు సుభద్రల మూల విరాట్టులు రాత్నవేది అనే ఆభరణాలతో అలంకరించిన దిమ్మెపై కొలువు తీరి ఉంటారు. వీటితో పాటే సుదర్శన చక్ర, మదనమోహన, శ్రీదేవి మరియు విశ్వధాత్రిల విగ్రహాలు కూడా రాత్నవేదిపై ఉంటాయి. జగన్నాథ్, బలభద్ర, సుభద్ర మరియు సుదర్శన చక్రాల విగ్రహాలు దారు బ్రహ్మగా పిలిచే పవిత్రమైన వేప కాండాల నుంచి తయారయ్యాయి.కాలాలను బట్టి ప్రతిమల నగలు, దుస్తులను మార్పు చేస్తుంటారు. వీటిని కొలవటం ఆలయ నిర్మాణం ముందు నుంచే అంటే ప్రాచీన ఆదివాసుల కాలం నుంచే ఉండేది.

జగన్నాథ ఆలయ వంటశాల భారత దేశంలోనే అతి పెద్ద వంటశాల. సంప్రదాయాల ప్రకారం ఇక్కడ వండిన వాటిని శ్రీమందిర రాణి అయిన మహాలక్ష్మి దేవి పర్యవేక్షిస్తుందని అంటారు. ఒకవేళ అక్కడ తయారైన వంటలలో ఏదైనా లోపం వుంటే వంటశాల దగ్గర కుక్క నీడ కనిపిస్తుందని చెబుతుంటారు. మహాసురులుగా పిలిచే వంటవాళ్ళు దీన్ని మహాలక్ష్మిదేవి కలతకు ప్రతీకగా భావించి ఆ వంటను సమాధి చేసి మళ్ళీ కొత్తగా వంట మొదలు పెడతారు. ఇక్కడ మొత్తం వంటంతా హిందూ ఆచారాల ప్రకారం జరుగుతుంది. వంటకు మట్టి కుండలను మాత్రమే ఉపయోగిస్తారు. వంట కోసం వంటశాల దగ్గర వున్నా గంగ, యమునా అనే రెండు పవిత్ర బావుల నుంచి తోడిన నీటిని మాత్రమే ఉపయోగిస్తారు.ఇక్కడ ఐదు ప్రత్యేక ముహుర్తా లలో రత్నవేది మరియు భోగ మండపాల లో ఉన్న ప్రతిమలకు పెట్టడానికి 56 రకాల నైవేద్యాలు ఉన్నాయి.ఆలయ వైదిక కర్మల ప్రకారం మధ్యాహ్నం 1 గంటలకు పెట్టె కోతోభోగ లేదా అబద అనే ప్రసాదం కోసం అందరూ ఎదురు చూస్తుంటారు. జగన్నాథునికి సమర్పించిన తర్వాత ఈ భోజనాన్ని తగినంత మొత్తంలో మహా ప్రసాదంగా ఆలయంలోని సింహద్వారానికి ఈశాన్యంలో ఉన్న ఆనంద బజారులో పంచుతారు. అక్కడి భక్తులు దీన్ని ఎంతో పవిత్రంగా భావిస్తారు.



## ప్రసాదం కూడా ప్రత్యేకమే!

పూరీ జగన్నాథుని ఆలయం అనగానే ఆషాఢమాసంలో జరిగే రథయాత్రే గుర్తుకువస్తుంది. ప్రపంచంలోనే అతి పురాతనమైన రథయాత్రగా ఈ ఉత్సవాన్ని పేర్కొంటారు. ఈ రథయాత్రలో పాల్గొంటే జన్మధన్యమైపోతుందని భక్తులు నమ్ముతారు. రథయాత్రతో పాటు పూరీ ఆలయానికి చాలా ప్రత్యేకతలే ఉన్నాయి. వాటలో ఒకటే %–% మహాప్రసాదం!

పూరీ జగన్నాథునికి ఆరుదఫాలుగా నైవేద్యాన్ని అందిస్తారు. ఇందుకోసం 56 రకాల పదార్థాలని తయారుచేస్తారు. హిందీలో 56ని ఛప్పన్ అంటాం కాబట్టి ఈ మహాప్రసాదాన్ని ఛప్పన్ భోగ్గా పేర్కొంటారు. ఈ 56 సంఖ్య వెనుక రెండు కారణాలు కనిపిస్తాయి. ఒకప్పుడు అఖండ భారతదేశంలో 56 స్వతంత్ర రాజ్యాలు ఉండేవి. ఆ రాజ్యాలన్నీ క్షేమంగా ఉండాలనే ఆలోచనతో రాజ్యానికి ఒక ప్రసాదం చొప్పున 56 ప్రసాదాలను నివేదించి ఉండవచ్చు. మరో ఊహ ప్రకారం శ్రీకృష్ణుడు గోవర్ధనగిరిని ఏడురోజుల పాటు తన చిటికెనవేలు మీద నిలిపి ఉంచాడట. ఆ ఏడురోజుల పాటు ఆయన అన్నపానీయాలనూ ముట్టలేదు. అందుకని ఎనిమిదవ రోజున భక్తుల వారానికి సరిపడా ఆహార పదార్థాలను ఒకేసారి నివేదించారట. ఆనాడు కృష్ణునికి 56 పదార్థాలను అందించారు కాబట్టి... పూరీ జగన్నాథునికి అదే రీతిలో ఉపచారం జరుగుతోందని ఓ నమ్మకం.

జగన్నాథునికి నిత్యం 56 ప్రసాదాలను అందించాలంటే, అక్కడి వంటశాల కూడా ప్రత్యేకంగా ఉండాల్సిందే కదా! అందుకే 30కి పైగా గదులతో, 600 మందికి పైగా వంటవారితో... ప్రపంచంలోనే



అతిపెద్ద వంటశాలగా పూరీ పేరుగాంచింది. వందలు, వేలు కాదు– రోజుకి లక్షమంది భక్తులకు సరిపడా ఆహారాన్ని ఇక్కడ సిద్ధం చేయగలరు. ప్రసాదాన్ని వండేందుకు మట్టికుండలనే పాత్రలుగా వినియోగించడం, వాటిని కట్టెల మీదే వండటం మరో ప్రత్యేకత. అలా వండిన పదార్థాలని ముందుగా జగన్నాథునికి నివేదిస్తారు. ఆ తర్వాత క్షేత్రపాలకురాలైన విమలాదేవికి నివేదిస్తారు. అటు తర్వాత వాటిని భక్తులకు అందుబాటులో ఉంచుతారు. ఆలయానికి ఈశాన్యంలో ఉండే 'ఆనంద బజార్' అనే ప్రదేశంలో భక్తులకు ఈ ప్రసాదాలను అందిస్తారు.

పూరీలో ఇలా 56 ప్రసాదాలను నివేదించే ఆచారం ఎప్పటినుంచి మొదలైందో తెలియదు కానీ... దానికి విశేష ప్రచారాన్ని తీసుకువచ్చింది మాత్రం ఆదిశంకరులని చెబుతారు. ఆలయంలో నివేదించిన పదార్థాలతో భక్తుల కడుపు కూడా నిండాలనే తలపుతో ఆయన మధ్యాహ్నం వేళ 'ఛత్ర భోగ్' అనే ఆచారాన్ని ఆరంభించారట. అప్పటి నుంచి ఈ ప్రసాదాలు కేవలం ఆలయానికి వచ్చే భక్తులకే కాదు, పూరీ చుట్టుపక్కల పేదలకి కూడా ఆకలి తీరుస్తున్నాయి. స్వామివారి ప్రసాదాన్ని తింటున్నామనే తృప్తినీ అందిస్తున్నాయి. అంతదాకా ఎందుకు? పూరీ నగరంలో ఎవరన్నా పేదవాడి ఇంట్లో ఏదన్నా వేడుక జరిగిందనుకోండి... అతిథులకి విందుభోజనాన్ని అందించేందుకు నేరుగా పూరీ ఆలయానికి చేరుకుంటారట.మహాప్రసాదం గురించి ఇంత విన్నాక, ఇందులో ఏఏ పదార్థాలు ఉంటాయో తెలుసుకోవాలని అనిపించక మానదు. పాయసం, పరమాన్నం, కిచిడీ, పాలకూర, కొబ్బరి లడ్డూ, కోవా లాంటి రకరకాల పదార్థాలు ఎలాగూ ఉంటాయి. వీటితో పాటుగా ఒడిషాసంప్రదాయ వంటకాలూ కనిపిస్తాయి. మరో విశేషం ఏమిటంటే... ఈ పదార్థాలను భగవంతునికి నివేదించేంతవరకూ ఎలాంటి వాసనా రాదట. కానీ ఆ జగన్నాథునికి నివేదించిన వెంటనే... అన్ని పదార్థాల నుంచి ఘుమఘుమలాడే సువాసనలు వెదజల్లుతాయట.

ఇవీ జగన్నాథుని మహాప్రసాదానికి సంబంధించిన విశేషాలు. అయితే ఏడాదిపొడవునా ఇవి భక్తులకు అందుబాటులో ఉంటాయనుకోవడానికి లేదు! రథయాత్రకి ముందు ఓ 21 రోజుల పాటు మహాప్రసాదాలు చేయరు. ఆ సమయంలో జగన్నాథునికి జ్వరంగా ఉంటుందని భక్తుల నమ్మకం. మిగిలిన సమయంలో ఆలయానికి చేరుకునే భక్తులు అటు జగన్నాథుని దర్శించి, ఇటు ఆయన ప్రసాదాన్ని ఆరగించి తృప్తిగా ఇళ్లకు చేరుకుంటారు.



## నాపై నాకే నమ్మకం కుదరలేదు : కోహ్లీ

టీ20 ప్రపంచకప్ సొంతం చేసుకొని స్వదేశానికి చేరుకున్న టీమ్ఇండియా గురువారం ప్రధాని మోదీతో మర్యాదపూర్వకంగా సమావేశమైంది. ఆ విశేషాలతో కూడిన వీడియోను పీఎంవో తాజాగా విడుదల చేసింది. టీ20 ప్రపంచకప్లో (20 ) భారత్ విజయఢంకా మోగించింది. ఫైనల్ మ్యాచ్లో ప్రత్యర్థి దక్షిణాఫ్రికాను కోలుకోలేని దెబ్బకొట్టి కప్పు సొంతం చేసుకుంది. గురువారం స్వదేశంలో అడుగుపెట్టిన టీమ్ ఇండియాకు అభిమానులు ఘనస్వాగతం పలికారు. దిల్లీలో దిగిన తర్వాత రోహిత్ సేన.. ప్రధాని మోదీ నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా భేటీ అయింది. ప్రతి ఒక్కరినీ పేరుపేరునా పలకరించిన ప్రధాని.. టోర్నీ విశేషాలను తెలుసుకున్నారు. వారితోనే అల్పాహారం చేసి.. సరదాగా వారిని ప్రశ్నిస్తూ ఉత్సాహం నింపారు. ఆ విశేషాలతో కూడిన వీడియోను పీఎంవో తాజాగా విడుదల చేసింది. టోర్నీ ప్రారంభం నుంచి కోహ్లీ ఎదుర్కొన్న ఒడుదొడుకులతోపాటు, ఫైనల్ మ్యాచ్లో కీలక ఇన్నింగ్స్ గురించి మోదీ ఆరా తీశారు. టీ20 ప్రపంచకప్ టోర్నీలో జట్టుకు, తన నైపుణ్యానికి న్యాయం చేయలేనేమో అనిపించిందని చెప్పిన కోహ్లీ... కోచ్ రాహుల్ ద్రవిడ్, కెప్టెన్ రోహిత్ శర్మ వల్లే చివరి వరకు స్వేచ్ఛగా ఆడగలిగానని అన్నాడు. ప్రారంభం నుంచి తక్కువ పరుగులకే ఔటవుతున్నా.. తనపై నమ్మకం ఉంచి.. చివరి మ్యాచ్ వరకు కొనసాగించారని చెప్పాడు.విరాట్.. ఈ టోర్నీలో తీవ్ర ఒడుదొడుకులకు గురయ్యారు కదా.. మీరేమంటారు? అని ప్రశ్నించగా.. కోహ్లీ బదులిస్తూ.. ఫైనల్ మ్యాచ్ జరిగిన రోజు జీవితంలో మర్చిపోలేను. ఆ రోజు నాకెంతో ప్రత్యేకం. టోర్నీలో నేను జట్టుకు ఎంత చేయాలనుకున్నానో.. అంత చేయలేకపోయాను. ఇదే విషయాన్ని ఒకానొక దశలో కోచ్ ద్రవిడ్కు చెప్పేశాను. జట్టు క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు నువ్వే అండగా నిలుస్తావన్న నమ్మకం నాకుంది అని ఆయన ధైర్యం చెప్పారు.

# 2007 కంటే.. 2024 విక్టరీ నాకెంతో స్పెషల్



టీ20 ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత ఆటగాళ్లకు స్వదేశంలో అపూర్వ ఘన స్వాగతం లభించింది. ముంబయి వీధులు నినాదాలతో హోరెత్తిపోయాయి. రెండోసారి టీ20 ప్రపంచ కప్ (20 2024)ను అందుకొన్న ఏకైక భారత క్రికెటర్ కెప్టెన్ రోహిత్ శర్మ. మొదట 2007లో ఎంఎస్ ధోనీ నాయకత్వంలో విజేతగా నిలిచిన జట్టులో రోహిత్ సభ్యుడిగా ఉన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు అతడి కెప్టెన్సీలోనే టీమ్ఇండియా విశ్వవిజేతగా నిలిచింది. కప్తో స్వదేశానికి వచ్చిన ప్లేయర్లు ముంబయిలో రోడ్షో నిర్వహించారు. అనంతరం వారికి వాంఖడే వేదికగా సన్మానం జరిగింది. ఈ సందర్భంగా రోహిత్ తన ఆనందాన్ని వ్యక్తం చేశాడు. 2007లో భారత్ తొలిసారి ఛాంపియన్గా నిలిచింది. అప్పుడు కూడా ఇలాంటి విజయోత్సవం జరిగింది. ఇప్పుడు కూడా అభిమానులు భారీగా హాజరై మమ్మల్ని అభినందించడం ఆనందంగా ఉంది. ధోనీ నాయకత్వంలో విజేతగా నిలవడం ఎప్పటికీ మరిచిపోలేను. అయితే, ఈసారి కప్పు సాధించడం మాత్రం మరింతో స్పెషల్. జట్టుకు నాయకత్వం వహించా. దేశం గర్వపడేలా చేశామని భావిస్తున్నా అని తెలిపాడు.

**చిన్ననాటి స్నేహితుల నుంచి గ్రాండ్ సెల్యూట్ ...**

ముంబయికి వచ్చిన కెప్టెన్ రోహిత్ శర్మకు అతడి చిన్ననాటి స్నేహితుల నుంచి అనూహ్య అనుభవం ఎదురైంది. వారందరూ కలిసి రోహిత్ సెల్యూట్ చేసిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్గా మారాయి. రోహిత్ స్నేహితులతోపాటు భారత యువ క్రికెటర్ తిలక్ వర్మ కూడా సెల్యూట్ చేసి ఆశ్చర్యపరిచాడు. టైటిల్ను అందుకొనే సమయంలో రోహిత్ రిక్ స్టైల్లో చేసిన వాక్ గుర్తుంది కదా.. ఇప్పుడు తమ స్నేహితుడిని కలిసేందుకు ఇలాంటి స్టైల్లోనే వారంతా వెళ్లడం గమనార్హం.

**నా మనస్సు నిండిపోయింది: అశ్విన్ ..**

భారత క్రికెటర్ల విజయోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఆ వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్గా మారాయి. వీటిపై సీనియర్ ఆటగాడు రవిచంద్రన్ అశ్విన్ స్పందించాడు. అభిమానులు సందడి, క్రికెటర్ల జోష్ వీడియోలు, ఫొటోలను చూస్తే నా మనస్సు నిండిపోయింది. క్రీడల పట్ల దేశం చూపే అభిమానం ఉన్నతంగా ఉంటుందని మరోసారి నిరూపితమైంది. ఛాంపియన్స్ మిమ్మల్ని చూస్తుంటే గర్వంగా ఉంది అని అశ్విన్ పోస్టు పెట్టాడు.

**ముంబయి పోలీసులకు కోహ్లీ థాంక్స్ ...**

ముంబయిలో రోడ్షోను విజయవంతం కావడంలో పోలీసుల కృషి మరువలేనిదని స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ తెలిపాడు. ఈ మేరకు వారి కోసం ప్రత్యేకంగా పోస్టు పెట్టాడు.

టీమ్ఇండియా విక్టరీ పరేడ్ను సక్సెస్ చేయడంలో కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు. మీ నిబద్ధత, సేవలకు హృదయపూర్వక అభినందనలు. జైహింద్ అని విరాట్ ఎక్స్లో పోస్టు చేశాడు.

## 2036 ఒలింపిక్స్ బిడ్డింగ్ సక్సెస్‌కు మీ సూచనలు సాయపడతాయి

### అథ్లెట్లతో మోదీ కీలక వ్యాఖ్యలు



పారిస్ ఒలింపిక్స్లో భారత అథ్లెట్లు గర్వించే ప్రదర్శన చేసి వస్తారని ప్రధాని మోదీ నమ్మకం వ్యక్తం చేశారు. అథ్లెట్లతో సంభాషించిన వీడియోను ఆయన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేశారు. ఒలింపిక్స్ 2036 పోటీలకు ఆతిథ్య ఇచ్చేందుకు భారత్ బిడ్డింగ్ సక్సెస్ అవుతుందనే నమ్మకం ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. మరికొద్ది రోజుల్లో పారిస్ వేదికగా జరగబోయే ఒలింపిక్స్ 2024 కోసం ఎంపికైన అథ్లెట్లతో ప్రధాని గురువారం భేటీ అయిన సంగతి తెలిసిందే. అక్కడ ఏర్పాట్లకు సంబంధించి సూచనలు ఇస్తే తమ ప్రభుత్వం సహకరిస్తుందని భరోసా ఇచ్చారు. అలాగే భారత్ వేదికగా ప్రపంచ ప్రఖ్యాత క్రీడల పండుగను నిర్వహించేందుకు విలువైన సలహాలు ఇవ్వాలని కోరారు. అథ్లెట్లతో మోదీ భేటీకి సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు.

మనం ఒలింపిక్స్ను సమర్థవంతంగా నిర్వహించగలమనే నమ్మకం ఉంది. దీని వల్ల దేశ క్రీడా రంగం మరింత విస్తరించేందుకు అవకాశం కలుగుతుంది. అందుకోసం మౌలికవసతుల కల్పన కొనసాగుతోంది. మీరు (అథ్లెట్లను) ఈవెంట్లతో బిజీగా ఉన్నప్పుడు కాకుండా.. విరామం సమయంలో క్రీడా రంగం కోసం ఏదైనా చేయమని కోరుతున్నా. సదుపాయాలకు సంబంధించి మీ పరిశీలనకు వచ్చిన విషయాలను పంచుకోండి. మీరిచ్చే సూచనలు, సలహాలు 2036 బిడ్డింగ్కు ఉపయోగపడతాయి. మరింత ఉత్తమంగా ఎలా సిద్ధం కావచ్చనే దానిపై మాకూ అవగాహన వస్తుంది అని ప్రధాని మోదీ తెలిపారు.

చుర్మా రుచి చూపిస్తా: ప్రధానికి నీరజ్ హామీ

ప్రధానితో వీడియో కాన్ఫరెన్స్లో నీరజ్ చోప్రా మాట్లాడాడు. ఈ సందర్భంగా ప్రధానికి చుర్మా (మిఠాయి) తినిపిస్తానని ప్రామిస్ చేశాడు. ట్రైనింగ్ బాగా సాగుతోంది. గాయాల బారిన పడకుండా ఉండాలని మరీ ఎక్కువగా ప్రాక్టీస్ చేయడం లేదు. ఇటీవల ఫిన్లాండ్లో జరిగిన పోటీల్లో బంగారు పతకం సాధించా. అథ్లెట్లు నిర్భయంగా ఆడేయండి. నేను బంగారం పతకం సాధించిన గేమ్స్లో అలానే ఆడా. ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగితే ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదు. ఈసారి ఒలింపిక్స్లోనూ అత్యుత్తమ ప్రదర్శన చేసేందుకు ప్రయత్నిస్తా. మెరుగైన ఫలితం సాధించి మళ్లీ మిమ్మల్ని (ప్రధానిని) కలుస్తాం. అప్పుడు మీకు చుర్మా రుచి చూపిస్తాను అని నీరజ్ చోప్రా తెలిపాడు. ఈ సందర్భంగా ప్రధాని స్పందిస్తూ.. మీ అమ్మగారి చేతితో తయారు చేసే చుర్మా అంటే నాకు ఇష్టం అని అన్నారు.

ఇది నాకు మూడో ఒలింపిక్స్: సింధు

కొత్తగా బరిలోకి దిగుతున్న క్రీడాకారులకు ఆల్ది బెస్ట్. దేశం తరఫున ఆడటం ఎప్పుడూ ఒత్తిడితో కూడుకున్నదే. అయితే, దీనిని ఒక టోర్నీలా భావించి వంద శాతం కష్టపడితే సత్ఫలితాలు సాధించేందుకు ఎక్కువ అవకాశం ఉంటుంది. ఇప్పుడు నేను మూడో ఒలింపిక్స్ ఆడబోతున్నా. అయితే, ఈ గేమ్స్లో ఆడటం అంత సులువేం కాదు అని తెలుగు తేజం పీవీ సింధు తెలిపింది. ఇది డెబ్యూ ఒలింపిక్స్. ఎంతో ఉత్సాహంగా ఉన్నా. అదే సమయంలో నా దృష్టంతా గేమ్పైనే ఉంది. అభిమానుల అంచనాలను అందుకొనేందుకు శతవిధాలా ప్రయత్నిస్తా అని తెలంగాణ బాక్సర్ నిఖత్ జరీన్ ఆశాభావం వ్యక్తం చేసింది.

# జింబాబ్వేకు యువ భారత్.. ఈ కుర్రాళ్లపై ఓ లుక్కేద్దాం!



జింబాబ్వే పర్యటనకు టీమ్ఇండియా వెళ్లింది. కుర్రాళ్లతో కూడిన జట్టును సెలక్టర్లు ఎంపిక చేశారు. శుభ్మన్ గిల్ ఈ జట్టుకు నాయకత్వం వహిస్తాడు.

జింబాబ్వే పర్యటనకు యువ భారత్ వెళ్లింది. ఇప్పటికే ప్రాక్టీస్ను షురూ చేసింది. ఇప్పుడీ జట్టులోని ప్రతిఒక్కరూ ఐపీఎల్లో అద్భుత ప్రదర్శనతో భారత జట్టు తలుపులు తట్టిన వారే. శుభమన్ గిల్ నాయకత్వంలో టీమ్ఇండియాకు ఈసారి ఐదుగురు కొత్త కుర్రాళ్లు ఎంపిక కావడం గమనార్హం. భారత జట్టుకు భవిష్యత్తులో మరింతకాలం ప్రాతినిధ్యం వహించే సత్తా ఉన్నా వారూ ఇందులో ఉన్నారు. అలాంటి యువ క్రికెటర్లపై ఓ లుక్కేద్దాం.

టీ20ల్లో ఇప్పుడు భారత జట్టుకు ముగ్గురి అవసరం ఉంది. టాప్ ప్లేయర్లు రోహిత్, విరాట్, జడేజా ఈ పొట్టి ఫార్మాట్కు గుడ్బై చెప్పేసిన సంగతి తెలిసిందే. వారి స్థానాలను ఇప్పటికప్పుడే భర్తీ చేయడం సవాలే. కానీ, యువ క్రికెటర్లలో ఎవరు ఈ ప్లేస్లకు వస్తారనేది ఆసక్తికరంగా మారింది.

అభిషేక్ శర్మ

ఐపీఎల్లో ఓపెనర్గా హైదరాబాద్ విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. దూకుడుగా ఆడటంలో ముందుంటాడు. ఎడమ చేతివాటం కలిగిన అభిషేక్ శర్మ 16 మ్యాచుల్లో 484 పరుగులు చేసి అదరగొట్టాడు. ట్రావిస్ హెడ్తో కలిసి రికార్డులను బ్రేక్ చేశాడు. జింబాబ్వేపై కెప్టెన్ గిల్తో కలిసి ఓపెనర్గా వచ్చే అవకాశాలు మెండుగానే ఉన్నాయి. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే మాత్రం భారత జట్టులో స్థానానికి ఢోకా ఉండదు. మరో ఆటగాడు యశస్వి జైస్వాల్తో పోటీ ఉన్నప్పటికీ.. బ్యాకప్గానైనా జట్టులోకి రావడం ఖాయం. ఐపీఎల్లో 200+ స్ట్రైక్రేట్తో పరుగులు చేయడం కూడా అభిషేక్కు కలిసొచ్చే అంశం.

రియాన్ పరాగ్

జింబాబ్వే పర్యటనకు ఎంపికైన జట్టులో రియాన్ పరాగ్పై ఎక్కువ ఫోకస్ ఉంటుంది. గత కొన్నేళ్లుగా ఫామ్తో ఇబ్బంది పడిన రియాన్.. ఈసారి ఐపీఎల్లో చెలరేగిపోయాడు. రాజస్థాన్కు ప్రాతినిధ్యం వహించిన ఈ అసోం కుర్రాడు 15 మ్యాచుల్లోనే 573 పరుగులు చేశాడు. సెకండ్ డౌన్లో వస్తూ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. టాప్ ఆర్డర్లో విరాట్ కోహ్లీ లేని లోటును తీర్చగల సత్తా ఉందని క్రికెట్ విశ్లేషకుల అభిప్రాయం.

రోహిత్ ప్లేస్.. గిల్దా? గైక్వాడ్దా?

ఓపెనర్గా దూకుడుగా ఆడే రోహిత్ శర్మ టీ20లకు వీడ్కోలు పలికేశాడు. దీంతో యశస్వి జైస్వాల్కు జోడీగా ఇద్దరు ప్లేయర్లు ముందు వరుసలో ఉన్నారు. ఇప్పుడీ సిరీస్కు సారథిగా వ్యవహరిస్తున్న శుభ్మన్ గిల్తోపాటు రుతురాజ్ గైక్వాడ్ ఓపెనర్ ప్లేస్ కోసం చూస్తున్నాడు. జింబాబ్వే సిరీస్లో వీరిద్దరిలో ఎవరు రాణిస్తే వారికి ఎక్కువ అవకాశం ఉంటుంది. ఐపీఎల్లో రుతురాజ్ 14 మ్యాచుల్లో 583 పరుగులు చేయగా.. శుభ్మన్ గిల్ మాత్రం 12 మ్యాచుల్లో 426 పరుగులు మాత్రమే చేశాడు. వీరిద్దరూ వారి జట్లకు ఓపెనర్లుగా వచ్చినవారే. చెన్నైకి గైక్వాడ్, గుజరాత్కు గిల్ కెప్టెన్లుగా వ్యవహరించారు.


ఆల్రౌండర్.. పోటీలో వీరు

రవీంద్ర జడేజా రిటైర్మెంట్ తీసుకోవడంతో ఈ స్థానం ఇప్పుడు ఖాళీ. కానీ, అక్షర్ పటేల్ టీ20 ప్రపంచ కప్లో అదరగొట్టేసి స్పిన్ ఆల్రౌండర్ పాత్రను సమర్థవంతంగా పోషించాడు. అయితే, అతడికి బ్యాకప్గా వాషింగ్టన్ సుందర్కు మంచి అవకాశం ఉంది. ఇప్పటికే టీమ్ఇండియా తరఫున ఆడిన అనుభవం అతడి సొంతం. బ్యాటింగ్లోనూ అప్పుడప్పుడు మెరుపులు మెరిపించగల సత్తా ఉంది. కానీ, బౌలింగ్లో నిలకడలేని కారణంగా సక్సెస్ కాలేకపోయాడు. ఈసారి జింబాబ్వేపై మెరుగైన ప్రదర్శన చేస్తే భారత జట్టులో స్థానం సుస్థిరం చేసుకోవచ్చు. అభిషేక్, రియాన్ కూడా స్పిన్ను వేయగల సమర్థులే. నిలకడగా బౌలింగ్లోనూ రాణించగలిగితే భారత్ జట్టుకు అంతకుమించిన సానుకూలాంశం మరొకటి ఉండదు.

చివరిగా..: టీ20 ప్రపంచ కప్ 2024 (20 2024) విజేతగా భారత్ నిలిచింది. ఇక 2026 టోర్నీపై ఇక్కడి నుంచి బీసీసీఐ దృష్టిసారించింది. అందుకోసం యువకులను సిద్ధం చేసేలా వారికే అవకాశాలను ఇచ్చేందుకు సిద్ధపడింది. కొత్త కోచ్ గంభీర్ వస్తాడనే చర్చ నడుస్తోన్న సంగతి తెలిసిందే. అతడు యువకులకు ఛాన్స్ ఇచ్చేందుకు ఎల్లవేళలా ముందుంటాడు. ఇలాంటి సిరీసుల్లో సత్తా చాటి రాణిస్తే భవిష్యతుల్లో కుర్రాళ్లు స్థానం కోసం ఇబ్బంది పడకుండా ఉండొచ్చని క్రికెట్ విశ్లేషకుల అభిప్రాయం.


## ఇకపై ఇది అభిమానుల కౌగిలి.. ఆనంద్ మహీంద్రా ట్వీట్ వైరల్

ముంబయిలో జరిగిన భారత క్రికెట్ జట్టు ర్యాలీ గురించి ప్రముఖ వ్యాపారవేత్త ఆనంద్ మహీంద్రా చేసిన పోస్టు సోషల్ మీడియాలో వైరల్గా మారింది. మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా తనను ఆకర్షించిన విషయాలను తరచుగా సోషల్ మీడియాలో నెటిజన్లతో పంచుకుంటుంటారు. వాటికి విభిన్నమైన కామెంట్లు పెడుతుంటారు. ఆయన తాజాగా భారత క్రికెట్ జట్టు, అభిమానులను ఉద్దేశిస్తూ అభిమానుల కౌగిలి అంటూ ఓ పోస్ట్ చేశారు. టీ20 ప్రపంచ కప్ 20 గెలుచుకున్న అనంతరం స్వదేశానికి చేరుకున్న భారత జట్టు కు అడుగడుగునా ప్రజలు ఘన స్వాగతం పలికారు. ముంబయి మెరైన్డ్రైవ్లో ఓపెన్ బస్సులో భారత జట్టు విజయయాత్ర నిర్వహించారు. వేలాది మంది క్రికెట్ అభిమానులు, ప్రజలు వెంటరాగా విజయోత్సవ ర్యాలీ సందడిగా సాగింది. ఈ యాత్ర సాగిన రోడ్డు జన సంద్రాన్ని తలపించింది.ఈ దృశ్యాలను మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా సోషల్ మీడియాలో పంచుకున్నారు. ముంబయిలోని ఈ ప్రాంతాన్ని ఇప్పటివరకు క్వీన్ నెక్లెస్ రోడ్గా పిలిచేవారు. ఇకపై ఇది ముంబయి అభిమానుల కౌగిలిగా మారిపోయింది అని రాసుకొచ్చారు. మహీంద్రా పోస్టుపై నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఈ పోస్టుకు భారత స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ స్పందిస్తూ ఏం చెప్పారు సర్..సూపర్ అంటూ ట్వీట్ చేశారు. ప్రపంచకప్ ఫైనల్లో దక్షిణాఫ్రికాను ఓడించి విజేతగా నిలిచిన భారత జట్టు.. బార్బడోస్లో తుపాను కారణంగా అయిదు రోజులు అక్కడే నిలిచిపోయింది. బుధవారం ప్రత్యేక విమానంలో బయల్దేరి స్వదేశానికి వచ్చింది. గురువారం ఉదయం 6 గంటలకు దిల్లీలోని రాజీవ్ గాంధీ విమానాశ్రయానికి చేరుకున్న జట్టు.. బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ,



కార్యదర్శి జై షాతో కలసి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసింది. షెడ్యూల్ ప్రకారం సాయంత్రం 5 గంటలకు విజయోత్సవ ర్యాలీ ఆరంభం కావాల్సి ఉండగా రా. 7.30కు షురూ అయింది.

## ఇప్పుడు 140+ కోట్ల మంది ఛాంపియన్లే



టీమ్ఇండియా రెండోసారి టీ20 ప్రపంచ కప్పు సగర్వంగా అందుకొంది. ఫైనల్ మ్యాచ్లో దక్షిణాఫ్రికాను 7 పరుగుల తేడాతో చిత్తు చేసిన విషయం తెలిసిందే.

టీ20 ప్రపంచ కప్పు (20 2024) భారత్ అందుకోవడంలో హార్దిక్ పాండ్య చివరి ఓవర్ అత్యంత కీలకం. దీంతో మొన్నటి వరకు విమర్శలు గుప్పించిన వారే.. ఇప్పుడు పాండ్యను ఆకాశానికెత్తేశారు. ముంబయి వేదికగా జరిగిన పరేడ్లో పాండ్య నామస్మరణతో హోరెత్తిపోయింది. తిట్టిన నోళ్లే పొగిడాయి. దీంతో హార్దిక్ కూడా మైదానంలోనే కన్నీళ్లు పెట్టుకుంటూ భావోద్వేగానికి గురైన సంగతి తెలిసిందే. భారత ఆటగాళ్లకు అపూర్వ స్వాగతం దక్కడంపై కూడా హార్దిక్ తన స్పందనను తెలియజేశాడు. దేశంలోని 140 కోట్లకుపైగా ఉన్న మనమంతా ఇప్పుడు ఛాంపియన్లం. భారతే నాకు ప్రపంచం. మా మీద ఇంత ప్రేమ చూపించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ మధుర క్షణాలను ఎప్పటికీ మరిచిపోలేం. వర్షం వస్తున్నా లెక్కచేయకుండా సంబరాల్లో పాల్గొనందుకు థాంక్స్ అని పాండ్య పోస్టు చేశాడు.

యువీతో కలిసి సంబరాలు: అభిషేక్

టీ20 ప్రపంచ కప్పు భారత్ రెండోసారి సొంతం చేసుకోవడంతో యువరాజ్ సింగ్ చాలా ఉద్వేగానికి గురైనట్లు యువ క్రికెటర్ అభిషేక్ శర్మ తెలిపాడు. ప్రస్తుతం అభిషేక్ జింబాబ్వేతో టీ20 సిరీస్ కోసం అక్కడికి వెళ్లాడు. అంతకుముందు పొట్టి కప్ ఫైనల్ను యువరాజ్తో కలిసి చూసినట్లు అభిషేక్ తెలిపాడు. యువీతో కలిసి చూసే అవకాశం దక్కింది. ఫైనల్ మ్యాచ్ చివరి ఓవర్లో కాస్త భావోద్వేగానికి గురయ్యాడు. ఐసీసీ ట్రోఫీని గెలవడం ప్రతి ఒక్కరి కల. ఇప్పటికే అతడు చాలా సాధించాడు. కానీ, ఇప్పుడు టీమ్ఇండియా మరొక టైటిల్ను ఖాతాలో వేసుకోవడంతో ఆనందపడ్డాడు. ఆ క్షణాలను నేను అస్సలు మరిచిపోలేను. వెంటనే మేం కూడా బయటకొచ్చేసి సంబరాలు చేసుకున్నాం. ఇది చూశాక.. నేను కూడా భారత వరల్డ్ కప్ జట్టులో ఉండాలని కోరుకున్నా అని అభిషేక్ వ్యాఖ్యానించాడు.

ముగ్గురు దిగ్గజాలకు అద్భుత ముగింపు: రుతురాజ్

మ్యాచ్ చివరి ఓవర్ ఆఖరి బంతి వరకూ వెళ్లి మరీ టీమ్ఇండియా విజయం సాధించడం అద్భుతం. ఓటమి అంచుల నుంచి కోలుకుని కప్పు సొంతం చేసుకోవడం మాటల్లో వర్ణించలేనిది. టీ20 క్రికెట్లో అద్భుతాలు సృష్టించిన ముగ్గురు క్రికెటర్లు రోహిత్, విరాట్, జడేజాకు ఇంతకంటే ఘనమైన ముగింపు ఉండదు అని రుతురాజ్ గైక్వాడ్ వ్యాఖ్యానించాడు.

# సూర్య ప్రెస్టీజియస్ మూవీ 'కంగువ'



స్టార్ హీరో సూర్య నటిస్తున్న ప్రెస్టీజియస్ మూవీ 'కంగువ' అక్టోబర్ 10న దసరా పండుగ సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఈ సినిమాను నైజాం ఏరియాలో ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్ చేయబోతున్నారు. ఇటీవల పలు సూపర్ హిట్ చిత్రాలను మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చింది. ప్రెస్టీజియస్ మూవీ 'కంగువ'ను నైజాం ఏరియాలో మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ పంపిణీ చేస్తుండటంతో మరింత ఎగ్జైట్ మెంట్ ఏర్పడుతోంది. 'కంగువ' చిత్రాన్ని భారీ పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్ గా దర్శకుడు శివ రూపొందిస్తున్నారు. దిశా పటానీ, బాబీ డియోల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 'కంగువ' సినిమాను హ్యూజ్ బడ్జెట్‌తో ప్రముఖ నిర్మాణ సంస్థలు స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ బ్యానర్స్ పై కేఈ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. 'కంగువ' నుంచి ఇప్పటిదాకా రిలీజ్ చేసిన సిజిల్ టీజర్, పోస్టర్స్ సినిమా మీద క్యూరియాసిటీ క్రియేట్ చేస్తున్నాయి. పీరియాడిక్ యాక్షన్ జానర్ లో ఇప్పటిదాకా తెరపైకి రాని ఒక కొత్త కాన్సెప్ట్ తో ప్రేక్షకుల్ని ఆకట్టుకోబోతోంది సినిమా. పది భాషల్లో తెరకెక్కుతున్న 'కంగువ' త్రీడిలోనూ ప్రేక్షకుల ముందుకు రానుంది. పలు అంతర్జాతీయ భాషల్లోనూ ఈ సినిమాను రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీ నుంచి వస్తున్న మరో బిగ్గెస్ట్ మూవీగా 'కంగువ' సినిమాపై అటు ట్రేడ్ వర్గాల్లో, ఇటు ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఏర్పడుతున్నాయి.

# జూలై 12న 'సారంగదరియా' ట్రైలర్



రాజా రవీంద్ర ప్రధాన పాత్రలో సాయిజా క్రియేషన్స్ పతాకంపై చల్లపల్లి చలపతిరావుగారి దివ్య ఆశీస్సులతో ఉమాదేవి, శరత్ చంద్ర నిర్మాతలుగా పద్మారావు అబ్బిశెట్టి (అలియాస్ పండు) దర్శకుడిగా పరిచయం అవుతున్న చిత్రం 'సారంగదరియా'. ఈ సినిమాను జూలై 12న గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్, లెజెండ్రీ సింగర్ కె.ఎస్.చిత్ర పాడిన 'అందుకోవా', 'నా కన్నులే..', 'ఈ జీవితమంటే..' అనే పాటలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇక తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను హీరో నిఖిల్ చేతుల మీదుగా విడుదల చేయించారు. 'కులం అంటే రక్తం కాదు.. పుట్టుకతో రావడానికి.. మనం చేసే పనే కులం'.., 'మందు, సిగరెట్, పేకాట, బెట్టింగ్‌లకంటే పెద్ద వ్యసనం ఫెయిల్యూర్.. అది మనకు తెలియకుండానే మనం రాజీ పడి బతికేలా చేస్తుంది.. నువ్వింతే.. ఇంతకు మించి ఏం చేయలేవని చెప్పి బాస్ అయి కూర్చుంటుంది'.. 'ఇక్కడ చెప్పిన పాఠాలకే పరీక్షలు పెడ తాం.. కానీ జీవితం పరీక్షలు పెట్టి గుణపాఠాలు చెబుతుంది' అనే డైలాగ్స్ సినిమాలోని కథ, పాత్రల లోతుని చూపిస్తున్నాయి. ఇక ఈ ట్రైలర్ చూస్తుంటే ఫ్యామిలీ ఎమోషన్స్, మిడిల్ క్లాస్ కష్టాలను చూపించినట్టుగా అనిపిస్తోంది.

# ఇజ్జత్ టైటిల్



సన్నిహిత్ ఆర్ట్స్ ప్రొడక్షన్ మరియు స్రైబెయిన్ వాష్ సినిమా పతాకంపై నటి లావణ్య ప్రధాన పాత్రలో ఉపేంద్ర ఎస్ పి దర్శకత్వంలో శ్రీను కందుల నిర్మిస్తున్న క్రైమ్ థ్రిల్లర్ చిత్రం "ఇజ్జత్". షూటింగ్ అంత పూర్తి చేసుకుని నిర్మాణాంతర కార్యక్రమాలలో బిజీగా ఉంది. అయితే ఈ రోజు ఈ చిత్రం యొక్క టైటిల్ పోస్టర్ ను దర్శకుడు సునీల్ కుమార్ రెడ్డి గారు విడుదల చేశారు. అనంతరం దర్శకుడు ఉపేంద్ర ఎస్ పి మాట్లాడుతూ "మా ఇజ్జత్ చిత్రం ఒక మధ్యతరగతి అమ్మాయి కథ. ప్రేమ పెళ్లి ని వ్యతిరేకించి, పరువు పేరుతో ఓ కుటుంబం తమ కూతురి ప్రాణాలు తీయడానికి సిద్ధం అయితే, ఆ ఆడపిల్ల తిరగబడితే ఎలా ఉంటుందో తెలియపరిచే చిత్రమే ఇజ్జత్. పరువు హత్య ల మీద వచ్చిన చిత్రాలకంటే మా చిత్రం భిన్నంగా ఉంటుంది. కొత్త కథనం తో మంచి క్వాలిటీ విజువల్స్ తో మా చిత్రాన్ని నిర్మిస్తున్నాము. ఫస్ట్ కాపీ రెడీ అవుతుంది. త్వరలో విడుదల చేస్తాం" అని తెలిపారు.

# పౌరుషం - ది మ్యాన్ హుడ్ ట్రైలర్



షెరాజ్ మెహ్దీ దర్శకత్వంలో రూపొందిన కొత్త సినిమా "పౌరుషం - ది మ్యాన్‌హుడ్". యువిటి హాలీవుడ్ స్టూడియోస్ (యూఎస్ఏ), శ్రేయ ప్రొడక్షన్స్ బ్యానర్‌లపై అశోక్ ఖుల్లార్, దేవేంద్ర నేగి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రం కోసం ప్రతిభావంతులైన, ప్రఖ్యాత నటీనటులు పని చేస్తున్నారు. ఈ సినిమా సౌండ్‌ట్రాక్ ను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఓ వైపు షూటింగ్ చేస్తూనే మరోవైపు జోరుగా ప్రమోషన్స్ చేస్తున్నారు మేకర్స్. ఇందులో భాగంగా తాజాగా చిత్ర ట్రైలర్ రిలీజ్ చేశారు. లాస్ ఏంజిల్స్‌లో జరిగిన ఈ ట్రైలర్ రిలీజ్ కార్యక్రమంలో డాక్టర్ ఒలంపియా ఏ.జెలినీ, హాలీవుడ్ హీరోయిన్, సింగర్ ల్యూబా పామ్, అంబర్ మార్టినేజ్, సాగే, హాలీవుడ్ లక్స్ ఏంజెల్స్ స్టూడియోస్ కో-ప్రొడ్యూసర్ లెన్నీ విటుల్లి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సినిమాలో సుమన్ తల్వార్, మేకా రామకృష్ణ, షెరాజ్, అశోక్ ఖుల్లార్, ఆమని, గీత రెడ్డి, జ్యోతి రెడ్డి, శైలజ తివారీ, అనంత్, కనిక, జబర్దస్త్ కెవ్వు కార్తీక్, , జబర్దస్త్ హీనా, జబర్దస్త్ కట్టప్ప, బాల గంగాధర్, వైజాగ్ షరీఫ్, లక్ష్మి, రవి వర్మ వంటి వారు నటిస్తున్నారు. చిత్రానికి కథ, స్క్రీన్ ప్లే, సంగీతం షెరాజ్ మెహ్దీ అందించారు.

# టుక్ టుక్ నుంచి లిరికల్ సాంగ్



హర్షరోహన్, కార్తికేయ దేవ్, స్టీవెన్ మధు, సాన్వీ మేఘన, నిహాల్ కోధాటి ముఖ్యతా రలుగా నటిస్తున్న ఫన్‌ఫుల్ ఎంటర్‌టైనర్ టుక్ టుక్. చిత్రవాహిని మరియు ఆర్ వై జి బ్యానర్‌ల పతాకంపై రాహుల్ రెడ్డి, లోక్కు శ్రీవరుణ్, శ్రీరాముల రెడ్డి, సుప్రీత్.సి. కృష్ణ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సి.సుప్రీత్ కృష్ణ దర్శకుడు. ఇటీవల విడుదలైన ఈ చిత్రం ప్రచార చిత్రాలు అందర్ని ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి తొలి లిరిలక్‌సాం గ్‌గా వరల్డ్‌టూర్ నజభజ జజర కథలోన్నో వినరా... మనకథ విననిది రా.. అనే సాంగ్‌ను విడుదల చేశారు. సంతు ఓంకార్ సంగీతాన్ని అందించిన ఆలపించిన ఈ పాటకు దర్శ కుడు సుప్రీత్ సాహిత్యం అందించారు. యూత్‌ఫుల్ ట్రెండీగా సాంగ్‌గా ఈ చిత్రం గీతం అందర్ని ఆకట్టుకునే విధంగా వుంది. ట్యూన్ అండ్ లిరిక్స్ క్యాచీగా వున్నాయి. దర్శకుడు మాట్లాడుతూ.."టుక్ టుక్ష ఇదొక ఒక ఆహ్లాదకరమైన సినిమాటిక్ అనుభూతిని అందించేలా చిత్రం వుంటుంది. సినిమాలో వుండే ఓ సరికొత్త ఫాంటసీ ఎలిమెంట్స్ ఆడియన్స్‌ను సర్‌ప్రైజ్ చేసే విధంగా వుంటుంది. ఆ ఫాంటసీ ఎలిమెంట్స్‌తో పాటు చిత్రంలోని ప్రతి సన్నివేశం ఆడియన్స్‌ను ఎంటర్‌టైన్ చేసే విధంగా వుంటుంది. కొత్తదనం ఆశించే ప్రేక్షకులకు పూర్తిగా సంతృప్తి పరిచే చిత్రం ఇది. ముఖ్యంగా యూత్‌కు నచ్చే అన్నిఅం శాలు ఈచిత్రంలో వున్నాయి అన్నారు."టుక్ టుక్" ఒక ఉత్తేజకరమైన సినిమాటిక్ రైడ్‌గా ఎక్స్పీరియన్‌గా అన్ని వర్గాల ఆడియన్స్‌ను మెప్పిస్తుందనే నమ్మకం వుంది అన్నారు.

# నందమూరి కళ్యాణ్ రామ్ బర్త్ డే స్పెషల్ పోస్టర్

నందమూరి కళ్యాణ్ రామ్ మేకర్స్ ఆయన పుట్టినరోజు సందర్భంగా బ్రాండ్ న్యూ పోస్టర్‌ను లాంచ్ చేయడంతో స్పెషల్ ట్రీట్‌ను అందించారు. ఈ పోస్టర్‌లో కళ్యాణ్ రామ్ ఫెరోషియస్ అవతార్‌లో కనిపించారు. తన పిడికిలికి ఫైర్‌తో, కుర్చీపై కూర్చున్న కళ్యాణ్ రామ్ తన చుట్టూ గూండాలని ఇంటెన్స్‌గా చూస్తున్నట్లు పోస్టర్ పవర్ ఫుల్‌గా ప్రెజెంట్ చేస్తోంది. స్టైలిష్ మేకోవర్ అయిన కళ్యాణ్ రామ్ వెరీ వైలెంట్‌గా కనిపిస్తున్నారు.



ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహిస్తున్న చిత్రంలో నందమూరి కళ్యాణ్ రామ్ కొన్ని డేర్ డెవిల్ స్టంట్స్ చేయనున్నారు. నందమూరి హీరో పవర్ ఫుల్ పాత్రలో కనిపించనున్న ఈ సినిమాలో ఫైర్ యాక్షన్ ఎపిసోడ్ ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ముప్పా వెంకయ్య చౌదరి సమర్పణలో అశోక్ క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్స్ పై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు ఈ సినిమాని నిర్మిస్తున్నారు. విజయశాంతి ఐపీఎస్ ఆఫీసర్‌గా డైనమిక్ క్యారెక్టర్‌ని పోషిస్తోన్నారు. ఈ చిత్రంలో సోహైల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్ ప్రముఖ పాత్రల్లో కనిపించ నున్నారు. సినిమా షూటింగ్ శరవేగంగాజరుగుతోంది. టాప్ టెక్నిషియన్స్ ఈ సినిమాకి పని చేస్తున్నారు. రామ్ ప్రసాద్ డీవోపీ గా పని చేస్తుండగా, అజనీష్ లోక్‌నాథ్ మ్యూజిక్ అందిస్తున్నారు. శ్రీకాంత్ విస్సా స్క్రీన్ ప్లే అందిస్తున్న ఈ చిత్రానికి తమ్మిరాజు ఎడిటర్.

### బింబిసార2... ఎగ్జయిటింగ్ ప్రీక్వెల్ అనౌన్స్ మెంట్



డైనమిక్ హీరో నిర్మాత నందమూరి కల్యాణ్‌రామ్ ఇప్పుడు కెరీర్‌లో అద్భు తమైన ఫేజ్‌లో ఉన్నారు. అత్యంత వైవిధ్యమైన స్క్రిప్టులు సెలక్ట్ చేసుకుంటూ, తనదైన శైలిలో విలక్షణంగా దూసుకుపోతున్నారు. కల్యాణ్ రామ్ కెరీర్‌లో అత్యంత భారీ విజయాన్ని సొంతం చేసుకున్న సినిమా బింబిసార. బింబిసార పార్ట్ 2 ఉంటుందని మేకర్స్, యూనిట్ ఎప్పుడో ప్రకటించింది. మరి అప్పుడు ప్రకటించిన ఆ సినిమా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన ప్రేక్షకు లకు ఆనందాన్ని పంచే వార్త వచ్చేసింది. బింబిసార ప్రీక్వెల్‌ని అఫిషియల్‌గా అనౌన్స్ చేశారు మేకర్స్. కల్యాణ్‌రామ్ పుట్టినరోజును పురస్కరించుకుని ఈ అనౌన్స్ మెంట్ వచ్చేసింది. క్రియేటివ్ కాన్సెప్ట్ పోస్టర్‌తో ఈ విషయాన్ని వెల్లడించారు. 'బింబిసార కన్నా యుగాల ముందు త్రిగర్తలను ఏలిన లెజెండ్‌ని చూడడానికి సిద్ధంగా ఉండండి' అంటూ ప్రీక్వెల్‌ని అనౌన్స్ చేశారు మేకర్స్.

# 'పైలం పిలగా' సాంగ్

టైటిల్‌తోనే అందరినీ ఆకర్షిస్తోన్న సెటెరికల్ ఫన్నీ ఎంటర్టైనర్ 'పైలం పిలగా'. వ్యవసాయం చేస్తే కడుపు నిండుతుంది కానీ కోట్లు కూడబెట్ట లేమని బలంగా నమ్మిన ఓ యువకుడికి అనుకోకుండా సొంతూళ్లోనే కోట్ల రూపాయల బిజినెస్ చేసుకునే అవకాశం దొరుకుతుంది. కానీ పద్మవ్యూహంలాంటి మన బ్యూరోక్రసీ వలలో చిక్కుకొని ఎలాంటి అవస్థలు పడ్డాడు? చివరకు ఏం చేసాడు? తెలంగాణ నేపథ్యంలో సాగే ఈ హాస్యభరిత వ్యంగ చిత్రం 'పైలం పిలగా. "పిల్లా పిలగాడు" వెబ్ సిరీస్ ఫేమ్ సాయి తేజ కల్వకోట, పుష్ప సినిమా ఫేమ్ పావని కరణం జంటగా నటించారు. నందమూరి బాలకృష్ణ, విక్టరీ వెంకటేష్, వంటి టాలీవుడ్, బాలీవుడ్ అగ్రనటులతో సహా వందకి పైగా యాడ్ ఫిలిమ్స్‌కి దర్శ కత్వం వహించిన ఆనంద్ గుర్రం దర్శకత్వంలో వస్తోన్న మొదటి చిత్రం 'పైలం పిలగా' విడుదలకు సిద్ధమవు తోంది. ఈ సినిమాలోని 'సోడు సోడు నొక్కమే నీ సోకు' అనే పాటను డైరెక్టర్ శేఖర్ కమ్ములగారు రిలీజ్ చేశారు.



# ఇది హోల్ ఇండస్ట్రీ సక్సెస్



విజనరీ ఫిల్మ్ మేకర్ నాగ్ అశ్విన్ డైరెక్ట్ చేసిన సైన్స్ ఫిక్షన్ ఎపిక్ మాగ్నం ఓపస్ 'కల్కి 2898 ఎడి'. ఈ విజువల్ వండర్ లో ఇండియన్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్స్ అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, ప్రభాస్, దీపికా పదుకొణె లీడ్ రోల్స్ లో నటించారు. వైజయంతీ మూవీస్ బ్యానర్ పై ప్రముఖ నిర్మాత సి. అశ్వినీదత్ ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. మైథలాజీ -ఇన్స్పైర్డ్ సైన్స్ ఫిక్షన్ విజువల్ వండర్ "కల్కి 2898 ఎడి" జూన్ 27న గ్రాండ్ గా విడుదలై ప్రపంచ వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రేక్షకులని మహా అద్భుతంగా అలరించి, ఎపిక్ బ్లాక్ బస్టర్ సక్సెస్ ని అందుకొని, రికార్డ్ బ్రేకింగ్ కలెక్షన్స్ తో హౌస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ నేపధ్యంలో డైరెక్టర్ నాగ్ అశ్విన్ శంకరపల్లిలోని కల్కి సెట్స్ లో గ్రాండ్ గా జరిగిన మీడియా ఇంటరాక్షన్ లో 'కల్కి 2898 ఎడి' విశేషాలని పంచుకున్నారు.

నాగ్ అశ్విన్ గారు.. ఎపిక్ బ్లాక్ బస్టర్ సక్సెస్ ఇండియన్ సినిమాకి ఇచ్చినందుకు ముందుగా కంగ్రాట్స్

థాంక్ యూ సో మచ్

**భారతం, భాగవతంలోని ఇన్సిడెంట్స్ లో కల్కి లో అడాప్ట్ చేయాలనే ఆలోచన ఎలా వచ్చింది?**

తెలుగు సినిమా అంటే మనకి గుర్తుకొచ్చేది మాయాబజార్. మాయాబజార్ మహాభారతంకి ఒక అడాప్షేషన్. ఆ పర్టిక్యులర్ ఇన్సిడెంట్ మహాభారతంలో ఎక్కడా లేదు. అదొక క్రియేటివ్ ఫిక్షన్. అక్కడి నుంచే ఇన్స్పిరేషన్ వచ్చింది ?

**ఇందులో శంభల ప్రబల టార్గెట్ ఏమిటి ?**

కాంప్లెక్స్, వరల్డ్ లో ఒక బ్యాలెన్స్ తీసేసింది, శంభల టార్గెట్ మళ్ళీ వరల్డ్ లో ఒక బ్యాలెన్స్ తీసుకురావడం.

**రెండు పార్ట్స్ గా చేయాలనే ఆలోచన ఎప్పుడు వచ్చింది ? పార్ట్ 2 కోసం ఎంత టైం వెయిట్ చేయాలి ?**

-ముందుగా ఒక్క సినిమాగానే ఈ కథను తెరకెక్కించాలనుకున్నా. కొన్ని షెడ్యూల్స్ షూటింగ్ పూర్తయిన తర్వాత ఇంత పెద్ద స్టోరీని ఒక్క భాగంలో చెప్పడం ఛాలెంజ్ అనిపించింది. అప్పుడే పార్ట్‌లుగా చూపించాలని నిర్ణయించుకున్నా. పార్ట్ 2కి సంబంధించిన 20 రోజులు షూట్ చేశాం. ఇంకా చాలా చేయాలి, చాలా యాక్షన్, బ్యాక్ స్టోరీస్, న్యూ వరల్డ్స్ ఇలా చూడాల నికి చాలా వున్నాయి. అవన్నీ ఇప్పుడు క్రియేట్ చేయాలి.

**మూడో సినిమాకే ఇంత పెద్ద హెవీ సబ్జెక్ట్ తీసుకోవడం రిస్క్ అనిపించలేదా? అమితాబ్, కమల్, ప్రభాస్ లాంటి బిగ్గెస్ట్ స్టార్ తీసుకోవడం గురించి ?**

మా ప్రొడ్యుసర్స్ రిస్క్ తీసుకున్నారు. నేను ఇంత ఖర్చు చేయాలంటే.. దానికంటే ఎక్కువ ఖర్చు పెడతారు. కథ, పాత్రలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతోనే అమితాబ్, కమల్, ప్రభాస్, దీపిక లాంటి పెద్ద యాక్టర్స్ ని తీసుకోవడం జరిగింది.

**పార్ట్ 1 లో ప్రభాస్ గారి స్క్రీన్ టైం తక్కువుందనే అభిప్రాయాలు వచ్చాయి.. పార్ట్ 2 లో ఎలా వుండబోతుంది ?**

కల్కి మ్యాసివ్ సబ్జెక్ట్. వరల్డ్ బిల్డింగ్, చాలా క్యారెక్టర్స్ వుంటాయి. ఇవన్నీ సెటప్ చేయాలి. ఇప్పుడు వరల్డ్ బిల్డింగ్ అయిపోయింది. ఆడియన్స్ కి ఆ వరల్డ్ పరిచయమైయింది. ఎవరి పాత్రలు, పవర్స్, మోటివ్స్ ఏమిటో తెలిసింది. ఇకపై ఇంకా ఫన్ గా వుంటుంది.


**ప్రభాస్ గారిని ని క్లైమాక్స్ లో కర్ణుడిగా రివిల్ చేశారు. పార్ట్ 2 నెగిటివ్ గా చూపిస్తారా లేదా పాజిటివ్ గానా ?**

కర్ణుడి పాత్ర పాజిటివ్ గానే వుంటుంది. ఇండియాలో ఎక్కడ చూసిన ఆ క్యారెక్టర్ ని లవ్ చేస్తారు. ఆయన కథకి క్యారెక్టర్ కి జస్టిస్ చేయాలనే వుంటుంది. కల్కిని రెండో సారి చూస్తున్నప్పుడు కర్ణుడికి సంబంధించిన చాలా విషయాలు కొత్తగా కనిపిస్తాయి. సెకండ్ టైం చూసినప్పుడు డిఫరెంట్ ఫిల్మ్ అనిపిస్తుంది. సెకండ్ టైం వర్త్ వాచ్ మూవీ ఇది.

**కల్కి పిల్లల్ని ఎక్కువగా ఆకట్టుకునేలా రూపొందించారనే భావన కలుగుతుంది ?**

పిల్లలు మహాభారతం, మన ఒరిజినల్ హీరోస్ కి సంబంధించిన విషయాలు తెలుసుకుంటారనే ఒక ఉద్దేశం అయితే వుంది. మనకి అద్భుతమైన స్టోరీలు వున్నాయి. అందుకే సినిమాని మరీ డార్క్ కాకుండా లైట్ హార్టెడ్‌గా తీయడం జరిగింది.

# 'డబుల్ ఇస్మార్ట్' షూటింగ్ పూర్తి



ఉస్తాద్ రామ్ పోతినేని, డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ బ్లాక్ బస్టర్ కాంబినేషన్‌లో వస్తున్న 'డబుల్ ఇస్మార్ట్' ఆగస్ట్ 15న ఇండిపెండెన్స్ డే కానుకగా విడుదలకు సిద్ధమవుతోంది. తాజాగా సినిమా షూటింగ్ మొత్తం పూర్తయింది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. మేకర్స్ మాస్ సాంగ్ అఫ్ ది ఇయర్ స్టెప్పా మార్ తో మ్యూజిక్ ప్రమోషన్లను ప్రారంభించారు. ఇది ఆడియో ప్రమోషన్‌లకు చార్ట్‌బస్టర్ స్టార్ట్, మేకర్స్ ఎప్పటికప్పుడు అప్‌డేట్‌లను అందజేయడం ద్వారా పబ్లిసిటీ దూకుడు పెంచారు. 'డబుల్ ఇస్మార్ట్' హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియన్ ప్రాజెక్ట్, మచ్ ఎవైటెడ్ ఇస్మార్ట్ శంకర్ కి సీక్వెల్. పూరి కనెక్ట్స్ బ్యానర్‌లో పూరి జగన్నాథ్, ఛార్మీ కౌర్ నిర్మించిన ఈ సినిమాలో సంజయ్ దత్ పవర్ ఫుల్ పాత్రలో నటించగా, రామ్ సరసన కావ్య థాపర్ హీరోయిన్ గా నటిస్తోంది. సామ్ కె నాయుడు, జియాని గియాన్నెలి సినిమాటోగ్రఫర్స్ కాగా, మణి శర్మ మ్యూజిక్ అందించారు.

# 'కుబేర' నుంచి రష్మిక మందన్న



సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిలిం మేకర్ శేఖర్ కమ్ముల మోస్ట్ ఎవైటెడ్ మైథలాజికల్ పాన్-ఇండియన్ మూవీ 'కుబేర' ప్రేక్షకులను ఆకర్షించడానికి సిద్ధంగా వుంది. మేకర్స్ ఇప్పటికే ఈ ఇద్దరి సూపర్‌స్టార్‌ల క్యారెక్టర్స్ ని పరిచయం చేస్తూ రిలీజ్ చేసిన గ్లింప్స్ లకు ట్రెమండెస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో నేషనల్ క్రష్ రష్మిక మందన్న కీలక పాత్ర పోషిస్తోంది. మేకర్స్ రష్మిక ఫస్ట్ లుక్, క్యారెక్టర్ ఇంట్రడక్షన్ గ్లింప్స్‌ని రివీల్ చేసారు. ఆమె ఎక్స్ ట్రార్డినరీ, డిఫరెంట్ అవతార్‌లో కనిపించి ప్రేక్షకులలో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఫస్ట్ లుక్ థ్రిల్లింగ్‌గా, ఇంట్రెస్టింగ్‌గా ఉంది. ఆకట్టుకునే విజువల్స్‌తో, శేఖర్ కమ్ముల ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సోషల్ డ్రామాలో డిఫరెంట్ క్యారెక్టర్ ని డిజైన్ చేశారు. గ్లింప్స్ వీడియోలో డబ్బుని తవ్వి తీసున్న రష్మిక క్యారెక్టర్ ని ప్రజెంట్ చేసి క్యురియాసిటీని పెంచారు. దేవి శ్రీ ప్రసాద్ రాకింగ్ మ్యూజిక్ కట్టిపడేసింది. శేఖర్ కమ్ముల కుబేర నేషనల్ అవార్డ్ విన్నింగ్ స్టార్ కాస్ట్ తో రూపొందుతున్నమోస్ట్ ఎవైటెడ్ పాన్-ఇండియన్ చిత్రాలలో ఒకటి. జిమ్ సర్భ్ మరో ప్రముఖ పాత్రలో కనిపించనున్న ఈ హై-బడ్జెట్ మూవీ పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా ఏకకాలంలో జరుగుతున్నాయి.

# 'ప్రణయగోదారి' చిత్రంలోని సాయికుమార్ ఫెరోషియస్ లుక్



ఎటువంటి పాత్రనైనా అవలీలగా పోషించి, ఆ పాత్రలోకి పరకాయ ప్రవేశం చేసి, వాటికి జీవం పోసి ప్రేక్షకులను మెప్పించే నటుడు డైలాగ్ కింగ్ సాయికు మార్... త్వరలో ఆయన మరో ఫెరోషియస్ పాత్రతో ఆడియన్స్‌ను సర్‌ప్రైజ్ చెయ్యబోతున్నారు. ఆయన నటిస్తున్న తాజా చిత్రం ప్రణయ గోదారిలో సాయికుమార్ పెదకాపు అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించబో తున్నారు. పిఎల్ విఘ్నేష్ దర్శక త్వంలో రూపొందుతున్న ఈ సినిమాలో ప్రముఖ హాస్యనటుడు అలీ కుటుంబానికి చెందిన నటుడు సదన్ హీరోగా నటిస్తున్నాడు. ప్రియాంక ప్రసాద్ హీరోయిన్‌గా నటిస్తోంది. సునీల్ రావినూతల ముఖ్య పాత్రలో నటిసున్నారు. పిఎల్‌వి క్రియేషన్స్‌పై ఎంతో ప్రతిష్టాత్మకంగా పారమళ్ళ లింగయ్య ఈ 'ప్రణయగోదారి' చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కాగా సాయికుమార్ లుక్‌కు సంబంధం చిన పోస్టర్‌ను శుక్రవారం తెలంగాణ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూలి 'మా మునుగోడు ప్రాంతానికి చెందిన పారుమళ్ళ లింగయ్య 'ప్రణయగోదారి'అనే ఓ మంచి సినిమాను నిర్మించినందుకు అభినందనలు. సినిమా రంగంలో ఆయనకు మంచి భవిష్యత్ వుండాలని కోరుకుంటున్నాను. పారుమళ్ళ లింగయ్యకు నా సహకారం ఎప్పుడూ వుంటుంది. తప్పకుండా "ప్రణయగోదారి" సినిమా ప్రేక్షకుల ఆదరణతో మంచి విజయం సాధించాలని ఆశిస్తున్నాను. భవిష్యత్‌లో లింగయ్య ఇలాంటి సినిమాలు మరిన్ని నిర్మించాలని కోరుకుంటున్నాను' అన్నారు.

# యష్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్



యష్‌రాజ్‌ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో ఫస్ట్ ఫీమేల్ లీడ్‌గా బాలీవుడ్ సూపర్‌స్టార్ ఆలియాభట్ అరుదైన ఘనత దక్కించుకున్నారు. ఆదిత్య చోప్రా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. సినీ ఇండస్ట్రీలో రెయిజింగ్ స్టార్, యష్‌రాజ్ ఫిల్మ్స్ హోమ్ గ్రోన్ టాలెంట్ శార్వరి ఈ చిత్రంలో మరో కీలక పాత్రలో నటిస్తున్నారు. వారిద్దరూ స్పై యూనివర్స్‌లో సూపర్ ఏజెంట్స్ గా కనిపించనున్నారు. ఈ స్పెషల్ ప్రాజెక్టులో వాళ్లిద్దరినీ ఆల్ఫాగర్ల్స్‌గా పరిచయం చేయనున్నారు ఆదిత్య చోప్రా. యష్‌రాజ్‌ఫిల్మ్స్ సంస్థలో ఆలియా, శార్వరి నటిస్తున్న సినిమాకు 'ఆల్ఫా' అనే టైటిల్‌ని ఖరారు చేశారు. ఆల్ఫా అనే టైటిల్‌కి మగవారు మాత్రమే కాదు, మహిళలూ అర్హులే అని సమాజానికి గట్టిగా చాటి చెప్పాలనే ధ్యేయంతో ఈ టైటిల్‌ని ఖరారు చేశారు ఆదిత్య చోప్రా.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044